యాదవులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలి..

విశాలాంధ్ర -మదనపల్లి : రాజకీయపరంగా యాదవులకు సముచిత స్థానం కల్పించి, ఎంపీ ఎమ్మెల్యే టికెట్లు ఏ పార్టీ ఇస్తుందో వారికే తమ మద్దతు ఉంటుందని యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొర్ల ఆనంద యాదవ్ స్పష్టం చేశారు. కృష్ణాష్టమి సందర్భంగా మదనపల్లి మల్లికార్జున సర్కిల్ లోని పార్టీ కార్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు తుర్ల ఆనంద యాదవను ఆ సంఘం మండల, జిల్లా, స్థాయి నాయకులు దుశ్శాలులతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా యాదవులు లక్షల జనాభా కలిగిన యాదవులను బీజేపీ, టిడిపి, కాంగ్రెస్, జనసేన తదితర పార్టీలు గుర్తించడం లేదన్నారు. యాదవుల ఓట్లతో పదవులు అలంకరిస్తున్న నాయకులు. వారికి సముచిత స్థానం కల్పించడంలో విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులకు ఎంపీ ఎమ్మెల్యే సీట్లు ఏ పార్టీ అయితే ఇచ్చి ఆదరిస్తుందో వారికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యాదవులు సంపూర్ణ మద్దతు తెలియజేసి ఓట్లు వేస్తారని గుర్తు చేశారు. రానున్న 2024 ఎన్నికల్లో యాదవుల సత్త చాటనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయి యాదవ సంఘం నేతలు మజ్జిగ గోపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్సీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కృష్ణాష్టమిని పురస్కరించుకొని పట్టణంలో వెలసిన శ్రీకృష్ణాలయాన్ని వైజాగ్ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌లు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి, తీర్ధ ప్రసాదాలు అందించి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేసిన అనంతరం శాలువాతో సన్మానించారు. అనంతరం గోశాలను సందర్శించి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీలు మాట్లాడుతూ శ్రీకృష్ణ ఆలయ, గోశాల అభివృద్ధికి ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందిస్తామని, ఈ విశయంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితో చర్చిస్తామని అన్నారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ త్వరలో చర్చించి గోశాల మరింత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో సమర్ధవంతమైె నటువంటి పాలనను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు బీసీలకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, వైకాపా నాయకులు దుగ్గిరెడ్డి, రఘునాధరెడ్డి, చిలకల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: తొండూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నేత్రదానంపై అవగా హనా కార్యక్రమం నిర్వహించారు. నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని స్నేహిత అమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ నేత్రదానంపై అపోహలు వీడాలన్నారు. నేత్రదానం చేయడం మనిషి దేవుడిచ్చిన గొప్పవరమన్నారు. మనిషి శరీరం నుంచి చేసే దానాలు (రక్తం, అవయవదానం, , నేత్రాలు) దానాలుమాత్రమే వెలకట్టలేనివన్నారు. మనిషి బతికుండగా రక్తదానం, బ్రెయిన్‌డెడ్ సమయంలో అవయవాలు దానం, మరణానంతరం నేత్రదానం, శరీర దానాలపైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ బతికి ఉండగా చేసే సేవా దానాల కంటే అంధుల జీవితాలల్లో వెలుగునిచ్చే మరణానంతరం చేసే నేత్రదానం ఎంతో పుణ్యకార్యక్రమం అన్నారు. నేత్రదానంతో అంధత్వ నివారణకు ప్రతి కుటుంబం సహకరించాలని ఆయన కోరారు. సేవా సమితి రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం ఏ ఒక్కరి నేత్రాలు మట్టిలో కలవనివ్వక దానం చేసేలా నేత్రదానాన్ని ప్రతి కుటుంబం సంప్రదాయంగా స్వీకరించాలన్నారు. ఏ ఒక్కరు మరణించానా వయసు పరిమితం లేకుండా నేత్రదానం చేసేలా అవగాహన కల్పించాలని, నేత్రదానం చేయాలనుకునే వారు 9966509364. అలాగూ 7093204537 నంబర్లను సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

వేల్పుల సచివాలయ భవన సముదాయం అద్భుతం

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం వేల్పుల గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనసముదాయం కడు అద్భుతంగా ఉందని యుసిఐఎల్ ఇండిపెండెంట్ డైరెక్టరు కనల్‌పీకే పాండ కొనియాడారు. గ్రామ సచివాలయ భవనసముదాయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఆర్మీ, నావి, ఎయిర్‌ఫోర్స్‌లకు ఇచ్చే ప్రాధాన్యత ఎంపీ అవినాష్‌రెడ్డి ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి జగన్ నవ్వుతూనే రాష్ట్ర ప్రజలకు ఇలంటి అద్భుతాలు ఇస్తున్నారన్నారు. ఒడిశా రాష్ట్రంలో ప్రభుత్వం కూడా ఇలాంటి సచివాలయ సముదాయాలు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఎవరు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఒకే చోట ఇంత ఎద్ద సముదాయాన్ని దగ్గరుండి నిర్మించిన వేల్పుల గ్రామ నివాసి, వైసీపీ సీనియర్ నేత రామును అభినందించారు. కార్యక్రమంలో యుసిఐఎల్ మేనేజరుతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంట వివరాలను తప్పని సరిగా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - రాజంపేట: రైతులు సాగు చేసిన పంట వివరాలను ఈ పంట నందు తప్పని సరిగా నమోదు చేసుకోవాలని రాజంపేట ఉద్యాన శాఖ అధికారి జి సురేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆకేపాడు, హస్తవరం సచివాలయల పరిధి లో ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన అరటి, బొప్పాయి, మామిడి, కూరగాయలు, పూలు,ఇతర ఉద్యాన పంటల సాగు వివరాలను 'ఈ - క్రాప్ ' ద్వారా నమోదు ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా సాగు వివరాలను కచ్చితంగా రైతు భరోసా కేంద్రాల సిబ్బంది వి.హెచ్.ఏ/వి.ఏ.ఏ/వి.యస్.ఏ/యం.పి.ఈ.ఓ అండ్ వి.ఆర్.ఓ చే 'ఈ- పంట' లో నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ పంట నమోదు ద్వారా మాత్రమే పంట మద్దతు ధర, పంట నష్టం, పంటల భీమా ,సున్నా వడ్డీ పంట రుణలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమములో వి.హెచ్.ఏ శివ ప్రసాద్,రామ్మోహన్ రాజు,రైతులు పాల్గొన్నారు.

చురుగ్గా 3వ దశ రీసర్వే పనులు : కలెక్టర్

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే పనులను జిల్లాలో 3వ దశలో కూడా చురుగ్గా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుండి రాష్ట్ర భూ పరిపాలనా శాఖ కమీషనర్ సాయిప్రసాద్ సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి జగనన్న శాశ్విత భూ హక్కు - భూ రక్ష" పథకం అమలు, రీ సర్వేలో భాగంగా స్టోన్స్ ప్లాంటేషన్, గ్రౌండ్ టూథింగ్ మొదలైన అంశాల పై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు జేసీ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా సీసీఎల్ఏ కమిషనర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 30వ తేదీ నాటికి పెండింగ్లో ఉన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. కొన్ని జిల్లాలో ఆన్లైన్ నందు పెండింగ్ లో ఉన్న కరెక్షన్ ఆఫ్ మాడ్యూల్స్ అంటే భూ హక్కు పత్రాలలో వచ్చే వ్యక్తి పేరు, ఊరి పేరు, ఖాతా నెంబరు తదితర వాటిని వెరిఫై చేసే వాటిలో ఎటువంటి తప్పిదాలు లేకుండా ఈ శనివారం నాటికి పూర్తి చేయాలని తదనంతరం భూ హక్కు పత్రాలను జెనరేట్ చేసి ప్రింటింగ్ కి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలన్నారు. రీసర్వే కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పన కోసమే ఈ రీసర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. గతంలో భూమి లేని నిరుపేదలందరికీ అసైన్ చేసిన ప్రభుత్వ భూమిలో లబ్ధిదారుడు ఉన్నాడా, వారి వారసులు ఉన్నారా ? లేదా వేరే ఎవరైనా ఉన్నారా ? వారికి ఏ సంవత్సరంలో కేటాయించారు ? వంటి వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసే ప్రక్రియ సెప్టెంబర్ 10 తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశ రీసర్వే పనులను లక్ష్యాన్ని అధిగమించి దిగ్విజయంగా పూర్తిచేశామని రెండవ దశ పనులను కూడా లక్ష్యానికి మించే పూర్తి చేయగలిగామన్నారు. ఫేస్-2 కింద భూహక్కు పత్రాలు పంపిణీ ఇంకా ఎక్కడైనా పెండింగ్ ఉంటే వెంటనే పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 3వ దశ రీ సర్వే పనులను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో భూముల స్వచ్ఛీకరణ ప్రక్రియను ప్రణాళికా బద్ధంగా ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా క్షేత్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ ఈడి మురళీకృష్ణ, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురువులను గౌరవించాలి

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేషానికి అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ జి ఈనాయతుల్లా అధ్యక్షత వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఉర్దూ కళాశాల ప్రిన్సిపాల్ అజయ్ బాబు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. విద్యాబుద్ధులను నేర్పించిన గురువుల్ని జీవితాంతం గౌరవించాలని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. జడ్పీ ఉర్దూ హై స్కూల్ ప్రధానో పాధ్యాయుడు రఘురాం మాట్లాడుతూ విద్యార్థులకు మంచి చదువు నేర్పించి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అజయ్ బాబు మరియు మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ గౌస్ బాషా ఘనంగా సన్మానించారు.

సన్మాన గ్రహీతలు: జెడ్పీ బాలికల ఉన్నత పాఠ శాల హెచ్ఎం శ్రీమతి జయలక్ష్మి ,జడ్పీ హైస్కూల్ మన్నూరు హెచ్ఎం శ్రీమతి పరిమళా , గవర్నమెంట్ హై స్కూల్ హెచ్ఎం శ్రీమతి నాగమణి, జడ్పీ ఉర్దూ హై స్కూల్ సోషల్ టీచర్ శ్రీమతి అమీనా, ఫస్ట్ వార్డ్ ప్రాథమిక పాఠశాల టీచర్ శ్రీమతి భారతి ,జడ్పీ బాలికున్నత పాఠశాల మ్యూజిక్ టీచర్ శ్రీమతి శ్రీవాణి, ఉస్మాన్ నగర్ అంగన్వాడి స్కూల్ టీచర్ శ్రీమతి లక్ష్మీ ప్రసన్న , కళాశాల ప్రిన్సిపాల్ అజయ్ బాబు మరియు మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ గౌస్ బాషాలు ఘనంగా సన్మానించారు. ముస్లింల సంక్షేమానికి అభివృద్ధికి విశేష కృషి అందిస్తున్న మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ గౌస్ భాషా ని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.జి.ఈనాయతుల్లా, అడ్వకేట్ ముజఫర్ అహ్మద్, జడ్పీ గర్ల్స్ హై స్కూల్ చైర్మన్ ఎస్ఎండి కరీం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వార్డ్ హెచ్ఎం నాగజ్యోతి, జడ్పీ గర్ల్స్ హై స్కూల్ హిందీ పండిట్ స్వాతి, అడ్వకేట్ ముజఫర్ అహ్మద్, జడ్పీ గర్ల్స్ హై స్కూల్ చైర్మన్ ప్రభుత్వ ఉర్దూ కళాశాల ఉర్దూ లెక్చరర్ షేక్ జాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కడప జిల్లా శాఖలో మెడికల్ ఆఫీసర్ పోస్టుకు ఆసక్తి, అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ జి.శివశంకర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేది లోపు నగరంలోని మట్టిపెద్దపులి వద్ద ఉన్న రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయానికి దరఖాస్తులు పంపవలెను. లేదా స్వయంగా అందజేయవచ్చును. పూర్తి వివరాలకు 08562-272829, 9494170777, 9154773114 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఎంపికైన అభ్యర్థికి రూ.30,000 వేల వేతనం ఉంటుందని, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే సమావేశంలో ఈ పోస్టుకు తగిన అభ్యర్థిని ఎంపిక చేస్తారని తెలిపారు. వైద్యశాస్త్రంలో డిగ్రీ, ఎండీ పైథాలజీ, ట్రాన్స్ఫ్యూషన్ మెడిషిన్ కలిగి ఉండాలని లేదా పైథాలజీలో డిప్లమా, ట్రాన్స్ఫ్యూషన్ మెడిసిన్లో తగిన అవగాహన ఉండాలని, బ్లడ్ గ్రూపింగ్ సిరాలజీ, మెథడాలజీ, కాంపోనెంట్స్ ప్రిపరేషన్ చేయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులతో సీమ ఎడారే

విశాలాంధ్ర-వేంపల్లె: తెలంగాణ రాష్ట్రంలోని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఉందని కాంగ్రెస్‌పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం శ్రీశైలం ప్రాజెక్టు ఆధారంగా ఏడాదికి 90టీఎమ్‌సీల కృష్ణాజలాలనుతరలించే వింగా పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులు నిర్మిస్తోందన్నారు. దీని ంచనా విలువ రూ.52కోట్లు అని, 12.38 లక్షల ఎకరాలకు సాగునీరు, నాలుగు లిఫ్టులు 5జలాశయాలు ఉన్నాయన్నారు. పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికి 52శాలం పనులు పూర్తయ్యాయన్నారు. ఈనెల 16వ తేదీన శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నార్లపూర్ నీటిని ఎత్తివేసే కార్యక్రమాన్ని ప్రారంభంకానుందన్నారు. ఈ ప్రాజెక్టుకు బచావత్ ట్రిబ్యునల్‌కానీ, బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కానీ నీటిని కేటాయించలేదన్నారు. కేంద్ర జలవనరుల సంఘంకానీ, కృష్ణాబోర్డుకానీ, అపెక్స్ కౌన్సిల్‌కానీ అనుమతులు ఇవ్వలేదన్నారు. విభజన చట్టంలో ఈ ప్రాజెక్టు ప్రస్తావనేలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో ప్రాజెక్టు అనుమతులులేని జాబితాలో ఉందన్నారు. అయినా తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా దౌర్జన్యంగా నిర్మిస్తోందని ధ్వజమెత్తారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణానది ఆధారంగా నిర్మితమైన తెలుగు గంగ,, గాలేరు-నగరి, హంద్రీనీవా, వెలిగొండ, ఎస్ఆర్‌బిసి , నాగార్జునసాగర్, కృష్ణాడెల్టా కింద 50లక్షల ఎకరాలకు నీరందక సాగుభూములు బీడు భూములుగా మారే అవకాశం ఉందని వెల్లడించారు. పరిశ్రమలు, జల విద్యుత్ ఉత్పత్తికి నీరు ఉండదన్నారు. రాయలసీమకు ఇంత ఘోరం జరుగుతుంటే ముఖ్యమంత్రి జగన్‌కానీ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకానీ నోరుమెదపకపోవడం సిగ్గుచేటన్నారు. వైసీపీ ప్రభుత్వం రంగంలోకి దిగి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలను చట్టపరంగా అడ్డుకోవాలని ఆయన సూచించారు. లేదంటే ఆంధ్రప్రదేశ్ థార్ ఎడారిగా మారుతుందని, అప్పుడు జగన్ చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని హెచ్చరించారు.

ఆర్థిక అక్షరాస్యత ఉంటేనే మనిషి మనుగడ సులువు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: ఆర్థిక అక్షరాస్యత ఉంటేనే మనిషి మనుగడకు సులువుగా ఉంటుందని ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు బుధవారం శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు సంపాదనకు గాని,సంపాదించిన డబ్బు ఖర్చు పెట్టడానికి గానీ అనైతిక మార్గాలు ఎంచుకోకూడదని ఆర్థిక అక్షరాస్యత గురించి కళాశాల యువతకు అవగాహన కల్పించారు. ఆన్లైన్ లో డబ్బులు పంపడానికి ఏవంటే అవి వెబ్ సైట్లు సెర్చ్ చేయకూడదు అని దానివల్ల డబ్బులు నష్టపోయె అవకాశం ఉందన్నారు. ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బహుమతు లు తగిలాయని మేసేజ్ లు,లింకులు నొక్కితే సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉందన్నారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయో వివరించారు. కళాశాల యువత విద్యాలక్ష్మీ పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. లెక్చరర్ సహదేవ రెడ్డి మాట్లాడుతూ ఫోన్ పే, గూగుల్ పే ,పేటిమ్ గురించి,ఎలెక్ట్రానిక్ గాడ్జెట్స్ లాభ నష్టాలు గురించి వివరించారు. లాయర్ సిద్దయ్య మాట్లాడుతూ చట్టాలు,ఆర్థిక మోసలలో వ్యవహరించాల్సిన పద్ధతి గురించి వివరించారు.

ప్రజల మనస్సుల్లో నిలిచిన సీఎం జగన్

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలే పేదల్ని వెతుక్కుంటూ వారి తలుపు తడుతున్నాయని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు , ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.రాయచోటి రూరల్ మండలంలోని గొర్లముదివేడు గ్రామంలో రెండవ రోజు గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు. గొర్లముదివేడు, హరిజన వాడ, చెర్లోపల్లె, బిడికి లలో గడప గడప కు శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభి వృద్ధి పథకాలును వివరిస్తూ, సమస్యలుపై ఆరా తీసి వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. శ్రీకాంత్ రెడ్డి ఆప్యాయతా, ప్రేమానురాగాలుతో పల్లె ప్రజలను పలకరిస్తూ. సమస్యల పరిష్కారంపై బిడ్డలా, సోదరునిలా చొరవ చూపుతూ,అర్హత ఉండి పథకాలు అందనివారికి పథకాలు వర్తించేలా అధికారులు, సిబ్బందికి దిశ నిర్దేశం చేస్తూ, గ్రామ ప్రజలే తోడుగా, అధికారులు వెంటరాగా గడప గడపను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలను అందిస్తు న్నారన్నారు. అందుకే గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి లబ్ధిదారుల సంఖ్య లక్షల్లో తేడా ఉందన్నారు.గత ప్రభుత్వంలో ఎక్కువగా పథకాలు ఉండేవి కావని, ఇచ్చే అరకొర పథకాలలోనే ఎలా కత్తరించాలో చూసేవారన్నారు.ఆ ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఎంతో తేడావుందన్నారు. దేశచరిత్రలో ఎన్నడూ లేనివిధంగా విన్నూత్నంగా ఏడాది లో ఏయే మాసంలో ఏయే సంక్షేమ పథకాలు అందిస్తామో తెలిపే సంక్షేమ క్యాలెండర్‌ను సీఎం జగన్ అమలు చేస్తున్నారన్నా రు. సంక్షేమ క్యాలెండర్ లో ఇచ్చిన షెడ్యూల్ ను ఎక్కడా తప్పకుండా అమలు చేయడంలో దేశంలోనే సీఎం జగన్ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్ పేదవర్గాలకు వెల్ఫేర్ క్యాలెండర్ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెప్పారంటే చేస్తారు అనే నమ్మకం ప్రజల మనసుల్లో నిలిచిపోయిందన్నా రు. గడప గడపలో శ్రీకాంత్ రెడ్డి కి జన నీరాజనం: ప్రతి ఇంటా ఘన స్వాగతం.. ఆత్మీయ ఆదరణ.. ఆప్యాయతతో కూడిన పలకరింపులతో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం గొర్లముదివేడు గ్రామంలో వేడుకగా కొనసాగింది. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిరాకతో ఊరూరా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా సంతృప్త స్థాయిలో తమ గడప వద్దకే చేరవేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజానీకం నిండు మనసుతో ఆశీర్వదించింది. పింఛన్ల నుంచి ఫీజుల దాకా.. ఇళ్ల పట్టాల నుంచి అమ్మ ఒడి వరకు నాలుగేళ్లలోనే 99 శాతం హామీలను నెరవేర్చి ప్రజల చెంతకు చేరుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నా యి. లబ్ధిదారులకు సీఎం రాసిన లేఖలను ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి శ్రీకాంత్ రెడ్డి అందించారు. సమస్యలను తెలుసుకుంటూ అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తుండటంతో మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేశ్రీకాంత్ రెడ్డి కి ప్రజలు నీరాజనంపట్టారు. .గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రతి ఇంటి వద్ద ప్రజలు వారికి ఘనంగా స్వాగతం పలుకుతున్నారు.అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని, అర్హులకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తనదేనని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే సందర్శిస్తున్న ప్రతీ గడపలో ప్రజలను పేరు పెట్టీ మరీ పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, టి టి డి ప్రాంతీయ సలహా మండలి సభ్యుడు ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి బసిరెడ్డి సిద్దారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు బసిరెడ్డి సుబ్బారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, ఎంపిడిఓ మల్ రెడ్డి, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, రాజారెడ్డి, కాంట్రాక్టర్ చలమా రెడ్డి, విశ్వనాధ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, బిసి నాయకుడు ఈశ్వరయ్య, చెన్నకృష్ణ, రామిరెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా విద్యార్థి సంఘ అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్, మాజీ ఎంపిటిసి చంద్రయ్య, మహేశ్వర రెడ్డి, పండరీ నాధ్ రెడ్డి, కో ఆప్షన్ ఖాదర్ బాష, పల్లెల నాగ మల్ రెడ్డి, చింతం రామచంద్రారెడ్డి, సుబ్బ రాయుడు, ఎగువింటి రామయ్య, బుక్కే నరసింహులు నాయక్,వసంత రమేష్, యండపల్లె వెంకట్రామిరెడ్డి, సనావుల్లా, గఫార్ వలీ రాజా, భాస్కర్ , షేక్ రియాజ్ భాషా, మహేష్ రెడ్డి, బసిరెడ్డి నాగార్జున రెడ్డి, బసిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, రఘునాథ, పక్కిర రెడ్డి, దస్తగిరి రెడ్డి, ప్రేమనాథరెడ్డి, అల్తాఫ్, రమణయ్య , కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి నిర్మాణాల ప్రారంభోత్సవం

- వైసీపీ శ్రేణుల భారీ ర్యాలీ
- హాజరు కానున్న కడప ఎంపీ అవినాష్

విశాలాంధ్ర - యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో నిర్మాణం పనులు పూర్తి చేసుకున్న భవనాలను శుక్రవారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హాజరుకానుండగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి, మునిసిపల్ చైర్మెన్ మూలే హర్షవర్ధన్ రెడ్డితో పాటు పలువురు వైసీపీ ప్రముఖులు పాల్గొననున్నారు. ముద్దనూరు రోడ్డులో నిర్మించిన పశువైద్యశాల, కడప రోడ్డులోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్మించిన మునిసిపల్ కార్యాలయ, అర్బన్ హెల్త్ సెంటర్ భవనాలను ప్రారంభించడంతో పాటు ఇక్కడే ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అంతకు ముందు ముద్దనూరు రోడ్డులోని వైసీపీ కార్యాలయం వద్ద నుండి భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, చైర్మెన్ హర్షవర్ధన్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. వైసీపీ శ్రేణులు ఉదయం 7 గంటలకే పార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవాలని నేతలు సూచించారు.

సాగు చేసిన పంటలను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-పీలేరు: సాగు చేసిన పంటలను జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్ర నాయక్ సందర్శించారు. గురువారం పీలేరు మండలంలో తలపుల గ్రామంలో ఎక్కువ విస్తీర్ణంలో మామిడి సాగు చేసిన పంట నమోదు ప్రక్రియను పరిశీలించడంలో భాగంగా అబ్బువరం అమర్నాథ్ రెడ్డి మిశ్రమ పంటగా సాగుచేసిన అల్లనేరేడు (7.59 ఎకరాలు) మరియు సీతాఫలం(7.59 ఎకరాలు)తోటను సందర్శించారు 1328 ఖాతాకు అలాగే చెందిన జి గౌతమ్ రెడ్డి పండించిన ఎర్రచందనం(5.03 ఎకరాలు) 924/2%ఆ% తనిఖీ చేశారు మరియు కిల్లా సిద్దమ్మకు చెందిన 1229 ఖాతా నెంబరు 636/2%ా% మామిడి తోటను (2.5 ఎకరాలు) తనిఖీ చేశారు . అలాగే అన్నమయ్య ఎఫ్. పి .ఓ సందర్శించారు ఈ కార్యక్రమంలో పీలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వై.వి రమణ రావు ఏవోలు షణ్ముగం, ఓ. రమాదేవి ,ఏఈవోలు ఇంద్ర, నజీర్, అన్నమయ్య ఎఫ్ .పి. ఓ సీఈవో గిరి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

హత్యకేసులో మరో ఐదుగురు నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు:- ఆటో డ్రైవర్ సుధాకర్ హత్యకేసులో మరో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పీలేరు అర్బన్ సీఐ. మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం సీఐ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో సీఐ మాటలాడుతు గత నెల 31 వ ఉదయం 8:30 మధ్యలో పీలేరు మండలం, బాలికల ఉన్నత పాఠ కోటపల్లి ముందర జరిగిన హత్య నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.హత్య జరిగిన రోజు ఇందిరమ్మ కాలని లో నివాసం ఉన్న సుధాకర్ తన కుమార్తెను స్కూలుకు విడిచి పెట్టుటకుగాను తన ఆటోలో తీసుకుని వెళ్లి వదిలి , తిరుగు ప్రయాణములో ఉండగా, అక్కడే గుర్తు తెలియని వ్యక్తులు, ఆటోను బస్టాండ్ దగ్గర వదలాలని కోరగా అందుకు డ్రైవర్ అయిన కొవ్వూరి సుధాకర్ అంగీకరించి, వారిని ఆటో లో కూర్చోమని చెప్పగా, అప్పుడు గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వెనుక వైపున కూర్చున్నట్టు నటించి, సుధాకర్ భుజం మీద చెరొక సూది (విషముతో నింపబడిన) పొడిచి వెళ్లిపోయినారని తెలిపారు.కొద్ది సమయము లోపలనే సుధాకర్ మృతి చెందడం జరిగిందని తెలిపారు.మృతిని అక్క అయిన అరుణ తన ఫిర్యాదులో ఆమె తమ్ముడు మరణం వెనుక కిషోర్ అనే వ్యక్తి హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేసి ఆమె ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.విధారణ సందర్భం కిషోర్ అనే వ్యక్తిని అరెస్ట్ చేయడము జరిగినదని.నిందితుడు అయిన కిశోర్ ఇచ్చిన సమాచారం హత్య తనే చేసాడని అంగీకారం తెలిపాడని అన్నారు. గురువారం ఉదయం 12 గంటలకు ఆ కేసులోని మరో ఐదుగురు నిందితులు అయిన కాకి ఉమా ప్రసాద్, ముద్దు జీవ చందు,విల్లిపట్టు సునీల్ కుమార్, జె. సతీష్ సత్తిలను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించడం జరిగిందని అలాగే వీరి వద్ద 2. సూదులు కలిగిన సిరంజీలు 1 కత్తి మరియు 2 చరవాణి లను స్వాధీనము చేసుకోవడమైనదని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో పీలేరు అర్బన్ ఎస్ ఐ. నరసింహుడు,ఏ ఎస్ ఐ హేమసుందర్,కానిస్టేబుల్ లు ముని,అది విజయకుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నా ఆరోగ్యం సురక్షపై వీడియో కాన్ఫరెన్స్

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా ఇంటింటికి జగనన్నా ఆరోగ్య సురక్షిత కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అమలైన జగనన్నా ఆరోగ్య సురక్షిత గత నెలలో ప్రారంభమైందని, ఈనెల 30వ తేది నుండి అందరికి ఆరోగ్యం ముఖ్య ఉద్దేశంతోనే ప్రతి సచివాలయంలో గ్రామాల వారీగా ఇంటింటికి వెళ్లి వైద్యం ఏడు రకాల సేవలు వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం అని అందులో భాగంగానే మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యసేవలపై అధికారులకు అవగాహణ కల్పించారు. అదులో భాగంగానే మండల స్థాక్మీఇ అధికారులు, తహసీల్దార్ సువర్ణదేవి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, ఈఓపీఆర్డి జాన్‌కెనడి, వైద్యాధికారులు మల్లేష్, చెన్నకేశవరావు, వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీడీఓ వెంగమునిరెడ్డి మాట్లాడుదూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్నా ఆరోగ్య సురక్షిత ప్రాంతాలకు అధికారుల ద్వారా ప్రజల్లోకి తీసుకెల్లి ప్రతి కుటుంబానికి ఆరోగ్యసేవలు అందేవిధంగా చూడాలని అన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యల పై దృష్టి పెట్టాలని, గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, త్రాగునీటి సమస్యలు, వీధిదీపాలు అనేకాంశాలపై చర్చించడం జరిగిందన్నారు. పంచాయతీ ప్రణాళికలపై జిల్లాలో జరుగుతున్న శిక్షణ తరగతులను విడతలవారీగా రెండో విడతగా కొన్ని పంచాయతీలను ఎంపిక చేసి ఆ పంచాయతీ కార్యదర్శులను జిల్లా శిక్షణ తరగతులకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య, హౌసింగ్ ఏఈ నాగజ్యోతి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



కుమార్తెకు ఆదర్శ వివాహం చేసిన ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి కుమార్తె పల్లవి ప్రేమించిన వ్యక్తితో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వివాహం జరిపారు. పట్టణానికి చెందిన పవన్‌కుమార్‌ను తన కుమార్తె ప్రేమించిందని తెలుసుకొని పవన్ తల్లిదండ్రులతో చర్చించి గురువారం బొల్లవరంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సాంప్రదాయ బద్ధంగా పెద్దల మధ్య వివాహం జరిపించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కుమార్తె వివాహాన్ని రిజిష్టర్ చేయించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఇద్దరు కుమార్తెలు అని, అందులో ప్రధమ కుమార్తె వివాహాన్ని అత్యంత నిరాడంబరంగా జరిపించామని పేర్కొన్నారు. తన కుమార్తె ప్రేమించిన అబ్బాయి పవన్‌కుమార్‌తో వివాహం జరిపించడం సంతోషంగా ఉందన్నారు. తన కుమార్తె చదువుకుంటున్న సమయంలో ఒక అబ్బాయిని ప్రేమిస్తే వారి స్థాయి, కుల మతాలు చూడకుండా తన కుమార్తె తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తూ వారిద్దరికి వివాహం జరిపించా మన్నారు. ఇద్దరు సుఖసంతోషాలతో ఉండాలని, పట్టణ ప్రజలం ˊరు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి, వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, రాచమల్లు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

12న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కొండాపురం: ఈనెల 12వ తేదిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక వెలుగు కార్యాలయంలోని సభాభవణం నందు ఉదయం 11గంటలకు నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశం మండల అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని మండలంలోని జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తప్పకుండా పాల్గొనాలని, సమావేశం నందు వైద్యం, ఆరోగ్యం మరియు అంటువ్యాధులు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, వ్యవసాయం, పంట నష్టం మరియు అకాల వర్షాలు, మహిళా శివు సంరక్షణ, పౌష్టికాహారం, విద్య, విద్యుత్, ఉపాధి హామీ పథకం, పశువైద్యం తదితర శాఖలకు సంబంధించి సమావేశంలో చర్చ జరుగుతుందని అన్నారు. కావున అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశంలో పాల్గొనాలని తెలిపారు.

మా సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని ఆంధ్రకేసరి రోడ్డులోని ఒక రస్తా విశయమై జరుగుతున్న వాగ్వివాదాల సమస్య పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు, పాలకులకు ఆ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా వీధిలోని ప్రజలు విలేకరులతో మాట్లాడుతూ ఈ విధి వాడుకొనుకటకు హక్కు లేకపోయిన తమపై లేనిపోని విధంగా కొందరు దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విశయంపై పోలీసులకు, మున్సిపల్ అధికారులకు తెలిపిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైన రస్తా విశయంలో తమకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

ఆ స్థలం నాదే: మాజీ కౌన్సిలర్

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దు టూ రు పురపాలక సంఘం కార్యాలయం పక్కన ఉన్న ఖాళీ జాగా స్థలం తన దేనని మాజీ కౌన్సిలర్ చింత కుంట జయలింగారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 12సంవత్సరాలుగా ఈ స్థలం విశయమై కోర్టులో దాకా నడుస్తున్నదని అప్పటి నుండి వాయిదాలు పడ్తున్నా యని అన్నారు. ఆ స్థలం విశయమై ఎవరి దగ్గరన్న స్థలం నాది అని ఆధారాలు ఉంటే చూపించాలని తెలిపారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక పంచాయతీలో కొత్తగా మంజూరైన పింఛన్లను జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనరు కల్లూరు చంద్ర ఓబులరెడ్డిలు గురువారం పంపిణీ చేశారు. ప్రభుత్వం కొత్తగా మరికొంత మందికి సామాజిక భద్రతా పింఛన్లను మంజూరు చేసింది. వీటిని లబ్దిదారులకు అధికారుల నేతృత్వంలో వారు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ఎవ్వరూ ఆందోళప డాల్సిన అవసరంలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక క్రిస్టియన్‌లైనులో గురువారం క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నాగ్లానాయక్ మాట్లాడుతూ రెండువారాల పైబడి దగ్గు, జ్వరం రావడం, బరువు తగ్గిపోవడం, ఆకలి మందగించడం వంటి లక్షణాల ఆధారంగా క్షయ వ్యాధిని గుర్తిస్తామన్నారు. ఈ లక్షణాలు ఉన్న వారు గళ్ల పరీక్ష నిర్వహించుకోవాలన్నారు. గళ్ల పరీక్ష ఆధారంగా క్షయవ్యాధిని నిర్ధారిస్తామన్నారు. ప్రత్యేక జాగ్రత్తలు, సకాంలో కోర్సు వాడితే వ్యాధి నయమవుతుందన్నారు. వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహిస్తే త్వరగా ఇతరులకు వ్యాధి వ్యాపిస్తుందన్నారు. వీలైనంత త్వరలో వ్యాధిని నిర్ధారించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ముగ్గుల పోటల విజేత నాగలక్ష్మి

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో సీనియర్ పాత్రికేయులు వైసి సుబ్బరాయుడు కుమార్తె వై నాగలక్ష్మి ప్రధమ విజేతగా నిలిచారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని ఆలయ కమిటీ చైర్మన్ ఆర్‌వి రమణ (ధరణి) ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో నాగలక్ష్మి ప్రధమ బహుమతి సాధించగా, ద్వితీయ నిరుపమ, తృతీయ మంజుశిరీషలు నిలిచారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులను వైసీపీ సీనియర్ నేత బిదినంచెర్లకు చెందిన బిఎన్ బ్రహ్మానందరెడ్డి, చైర్మన్ రమణల చేతుల మీదుగా అందజేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకలు అట్టహాసంగా నిర్వహించేందుకు కృషి చేసిన చైర్మన్ ఆర్‌వి రమణను అభినందించారు. ఈ వేడులను పురస్కరించుకుని సాయంత్రం నిర్వహించిన ఉట్టిగొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో కృష్ణమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ సంక్షేమ పథకాలపై అవగాహన: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: రానున్న రోజుల్లో పట్టణంలో ఇంటింటికీ టీడీపీ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బిటెక్ రవి వెల్లడించారు. స్థానిక నిర్మాణదశలో ఉన్న టీడీపీ కార్యాలయంలో గురువారం బాబు షూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంపై ఆయన నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా రాబోవు ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని ఆయన వివరించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ జాతయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రవేశపెట్టిన మహిళలకు మహాశక్తి పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే రైతుల పంటలకు పాతపద్ధతిలో ఇనూసరెన్సు విధానాన్ని కొనసాగిస్తారన్నారు. రైతుల పొలాలకు ముళ్లకంచె ఏర్పాటకు రాయితీ ఇస్తారన్నారు. అదే విధంగా రైతులకు 90శాతం రాయితీపై డ్రిప్ పరికరాలను అందజేస్తామన్నారు. అరటి, మామిడి పంటలను బీమా జాబితాలోకి చేరుస్తారన్నారు. అధికారం చేపట్టిన వెంటనే అన్ని రకాల చార్జీలను తగ్గిస్తారన్నారు. ప్రతి మండలానికి పరిశ్రమ, పులివెందుల, వేంపల్లెలలో భారీ పరిశ్రమల ఏర్పాటు మద్యం విక్రయాల విషయంలో నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులోకి తెస్తారన్నారు. కావున త్వరలో ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ అమలు చేయనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకుడు మహబూబ్‌బాషా, తెలుగు యువత అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, జోగిరెడ్డి, వెంకటేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం గొల్లపల్లికి చెందిన దండు నాగమునెయ్య ఆగస్టు 5తేదీన ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కర్నూల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లొ తలకు సర్జరీ చేయించారు. ఇతను పేదవాడు కావడంతో విషయం తెలుసుకున్న మైదుకూరు లోని శ్రీశివసూర్య హై స్కూల్ లొ తనతో పాటుగా చదుకున్న తోటి మిత్రులు అందరు కలిసి 15వేల రూపాయలను, ఒక బస్తా బియ్యం ను నాగ మునెయ్యకు సహా యం చేశారు. కార్యక్రమంలొ గురు మోహన్,అబ్దుల్, బీసీఆర్ వెంకట సుబ్బ య్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగ మునేయ్య మిత్రులు మాట్లాడుతూ రెండు సంవత్సరంల క్రితం న్యూరో(మెదడు -వెన్నెముక)సంబంధించిన వ్యాధి తో మంచానికే పరిమితమై నడవలేని స్థితిలొ వున్నప్పుడు వైద్య ఖర్చుల నిమిత్తం రెండు దపాలుగా 60వేల రూపాయల నగదు,బియ్యం నిత్యవసర సరుకులు ఇచ్చామని తెలిపారు మనిషి తోటి మనిషికి సహాయం చేసి మానవత్వం చాటుకోవాలి అని తెలిపారు.

యువగలం వాలంటీర్లపై దాడిని ఖండించిన భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : భీమవరంలో తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు గారి పై, యువగళం వాలంటరీలపై జరిగిన రాళ్ల దాడిని తీవ్రంగా ఖండించిన జమ్మలమడుగు తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్భూభూపేష్ రెడ్డి ఖండించారు . జమ్మలమడుగు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న విధంగా వైసీపీ శ్రేణులు ఈ విధంగా ప్రవర్తించడం పెరిగిపంద చర్య. ప్రజాస్వామ్యంలో ఎవరైనా నిరసనలు, ర్యాలీలు, పాదయాత్రలుశాంతియుతంగా చేసుకునే హక్కు ప్రతి ఒక్క పౌరుడికి ఉంది. ఇదే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం అనుకొని ఉంటే మీ నాన్న రాజశేఖర్ రెడ్డి గారు, మీ చెల్లెలు షర్మిల గారు, మీరు (జగన్) పాదయాత్ర చేసి ఉండేవారా. మీకు తెలుగుదేశం పార్టీపూర్తి సెక్యూరిటీ ఇచ్చి సహకరించడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి, లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ నాయకులు, కార్యకర్తలు జీర్ణించుకోలేక ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదు. మీరు చేసే చిల్లర రాజకీయాలు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు గమనిస్తున్నారు. లోకేష్ బాబు గారు పాదయాత్ర చేస్తుంటే వైసీపీ శ్రేణులే దాడులు చేసి యువగళం వాలంటరీల పైన, నాయకుల పైన 307 కేసులు పెట్టడం పిరికిపందల చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, శ్రీనివాసులు రెడ్డి,లక్ష్మీనారాయణ, ఆలీ, దేవి రెడ్డి గురు రెడ్డి, జనార్దన్ రెడ్డి,రామిరెడ్డి, రమణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, రామస్వామి రెడ్డి,గంగాధర్, చంద్రమోహన్,హరీష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు
ఉట్టికొట్టిన రిచిత రెడ్డి

విశాలాంధ్ర - యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని మహేశ్వర నగర్ శ్రీఉమా మహేశ్వర ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలలో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలు చిన్నారులు ఉత్సాహంగా పెద్ద సంఖ్యలో పాల్గొనగా వై టి రిచిత అనే బాలిక ఉట్టి కొట్టి విజేతగా నిలిచింది. ఆలయ అర్చకులు కిరణ్ కుమార్ శర్మ విజేత రిచిత రెడ్డికి వెండి ఉంగరాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కోలాట విన్యాసాలు భక్తులతను అలరించాయి. ఆలయ ధర్మకర్త తుంగ వెంకట్రామిరెడ్డి చిన్నారులను అభినందించారు.

కలమల్లలో 50 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - యర్రగుంట్ల : మండల పరిధిలోని కలమల్ల గ్రామానికి చెందిన 50 కుటుంబాలు గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పనితీరు పట్ల ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. 2024లో జరుగు ఎన్నికలలో సుధీర్ రెడ్డి మరోమారు ఎమ్మెల్యేగా విజయం సాధించేందుకు గట్టిగా కృషి చేస్తామని వారు ప్రకటించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేసుధీర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి వైసీపీ లోకి సాదరంగా ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని కూడా పాతవారితో సమానంగా చూస్తారని ప్రకటించడం గమ నార్హం. వైసీపీలో చేరినవారిలో పెద్దనపాటి వెంకటేష్, ఉమ్మడి శివకుమార్, పెద్దనపాటి రమణ, పెద్దనపాటి పెద్ద బాలముని, పెద్దనపాటి ఓబులేసు, రమేష్, నాగరాజు, సురేష్, చిరంజీవి, వీరన్న, మాధవ, సుధాకర్, మల్లికార్జున, టి. మధు, చింతలయ్య, దానమ్మ ఉన్నారు.

ఇళ్ల వద్ద స్మశాన వాటిక వద్దంటూ స్థానికుల నిరసన

విశాలాంధ్ర - కడప రూరల్ : స్థానిక హెలెన్ కెల్లర్ జగనన్న లేఔట్ వద్ద స్మశాన వాటిక ఏర్పాటు పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్థాని కులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం అక్కడ జరుగుతున్న నిర్మాణపు పనులను పరిశీలించి ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక 15 వ డివిజన్ పరిధిలోని హెలెన్ కెల్లర్ జగనన్న కాలనీలో ఒకపక్క ఏంటి నిర్మాణాలు చేపట్టి నివాసముంటుండగా ప్రక్కనే స్మశాన వాటిక ఏర్పాటు చేస్తుండటం దారుణమన్నారు. శవాలను కాల్చే మిషన్లు, చితిమంటల అగ్ని గుండాలు తదితర వాటికి పనులు చేస్తుండటం వల్ల భయాందోళనకు గురవుతున్నామని సునీత, సుబ్బమ్మ,రమాదేవి, బీబిజాన్, అమీరున్, సుబ్బమ్మ, ఆనంద్ తదితరులు పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి దగ్గరలోనే సెంట్రల్ జైలు ప్రక్కన హిందూ ,ముస్లిం, క్రిస్టియన్ మూడు మతాలకు సంబంధించిన అత్యాధునిక స్మశాన వాటికలుండగా మరలా ఇక్కడ స్మశాన వాటిక నిర్మిస్తుండటం వల్ల భయాందోళన గురవుతున్న నేపథ్యంలో స్థానికుల అభిప్రాయాలను అధికారులు పరిగణలోకి తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ,నాయకులు మద్దిలేటి, ఓబయ్య, మల్లికార్జున,భాగ్యలక్ష్మి, ఈశ్వరయ్య కోరారు.

మారుతున్న కాలానుగుణంగానే టీచర్లకు శిక్షణ...

విశాలాంధ్ర - చెన్నూరు : మారు తున్న కాలానుగుణంగానే ఉపాధ్యాయులకు శిక్షణ అవసరం అవుతుందని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు బోధించే తీరులో కూడా మార్పు వస్తోందన్నారు. గురువారం కడప జిల్లా చెన్నూరు గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆరు రోజులపాటు జరిగే ప్రకాశం,కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన జిల్లా రిసోర్స్ పర్సన్ లకు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా కార్యక్రమం జరుగుతోంది. నాలుగవ రోజు శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎ పి సి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటే సత్ఫలితాలను ఇస్తుందన్నారు. ఆరోగ్యం పట్ల, ఆహారపు అలవాట్ల పట్ల తగిన శ్రద్ధ వహించాలన్నారు. అప్పుడే పాఠశాలల్లో విద్యార్థులకు కూడా మంచి బోధన లభిస్తుందన్నారు.విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది, సమాజానికి అందిస్తే దేశానికి, సమాజానికి ఎంతో ఉపయోగపడినవారం అవుతామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తప్పనిసరిగా పాఠశాలల్లో నేర్పించాలన్నారు. సమగ్ర శిక్ష రాష్ట్ర పరిశీలకులు, ట్రైనింగ్ ఇంఛార్జి పెంచలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో సరైన విద్యాభ్యాసం అందాలన్నారు. పునాది లేనిదే ఏదీ సాధ్యపడదని తెలిపారు.ఎ పి సి ప్రభాకర్ రెడ్డి సూచనలు పాటించాలన్నారు. ఎ ఎం ఓ ధనలక్ష్మి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో గ్రేడ్ - 1,2 టీచర్స్ కోసం 60రోజుల ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా కార్యమాలను డి ఆర్ పి లకు ఇస్తున్నట్లు తెలిపారు. కడపలో ప్రస్తుతం రెండవ విడత శిక్షణ జరుగుతోందన్నారు. ప్లానింగ్ అండ్ ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ పి. లక్ష్మి నరసింహ రాజు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యను పటిష్టం చేయడానికి ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ను గ్రేడ్-1, 2స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తిగా రెసిడెన్షియల్ స్థాయిలోనే ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జి సి డి ఓ విజయలక్ష్మి, ప్రకాశం జిల్లా సమగ్రశిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్, ఎ ఎ ఎం ఓ రామంజులు రెడ్డి,కే.ఆర్.పి.లు,సమగ్ర శిక్ష సిబ్బంది, ప్రకాశం, కడప, అన్నమయ్య జిల్లాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనం గుండెల్లో ఎల్ఐసి స్థానం సుస్థిరం

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : ఫార్చ్యూన్ 500 గ్లోబల్ కంపెనీలో ఎల్ఐసి ఒకటి అని, చారిత్రకంగా నమ్మకానికి మరో పేరు ఎల్ఐసి అని యోగివేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. చింతా సుధాకర్ అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ సభాభవనంలో ఎస్ డి ఎం కె.గిరిధర్ అధ్యక్షతన జరిగిన బీమా వారోత్సవాల ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్ఐసి ఒక కార్పొరేట్ సంస్థగా అందించిన సామాజిక సేవలకు గుర్తింపుగా అనేక అవార్డులు పొందిందని అన్నారు. జనం గుండెల్లో స్థిరంగా నిలిచిన, ఎల్ఐసి బీమా రంగంలో మార్కెట్ లీడర్ గా కొనసాగడంలో ఆశ్చర్యం ఏమీ లేదని అన్నారు. వ్యాపార కార్యకలాపాలు, క్లెయిముల చెల్లింపు, సామూహిక బీమా పథకాల నిర్వహణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఎల్ఐసి ఆర్టిఫిషియల్ ఇంటలి జెన్స్ ద్వారా అందిస్తున్న సేవల కారణంగా, ఆధునిక యువతరం మన్ననలు కూడా పొందుతోందని అన్నారు. 67వ బీమా వారోత్సవాల సందర్భంగా ఆయన ఎల్ఐసి పాలసీదారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్డిఎం కె.గిరిధర్ మాట్లాడుతూ ఎల్ఐసి భారతదేశంతో పాటు 14 విదేశాల్లో కూడా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోందని అన్నారు. ముగింపు సభలో మార్కెటింగ్ మేనేజర్ శ్యామసుందర్రావు బీమా వారోత్సవాల సమీక్ష చేశారు. వారోత్సవాల సందర్భంగా ఉద్యోగులకు, మహిళలకు, విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో విజేతలైన సిబ్బందికి, గాంధీనగర్ హై స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముగింపు సభలో ఆహుతులకు మేనేజర్ సేల్స్ శ్రీనివాస్ స్వాగతం పలుకుతూ, రఘునాథరెడ్డి వందన సమర్పణ చేశారు. ముగింపు సభకు ముందు, ఎల్ఐసి ఆవరణలో వై వి యు వైస్ ఛాన్సలర్ ప్రొ. చింతా సుధాకర్ ఒక మొక్క నాటారు. పుష్పగుచ్ఛం, మెమొంటతో ఎల్ఐసి అధికారులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, ఆనందరావు, రాము నాయక్, ఎల్లారెడ్డి, స్వరూప పాల్, గురు రాజ్, పిఆర్సి కుమార్, అధికారులు వినోద్ కుమార్ పాల్గొన్నారు.

అక్కసుతోనే యువగళంపై రాళ్లదాడి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : యువగళం మీద అక్కసుతోనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తట్టుకోలేక అక్కసుతో దాడులు చేయిస్తున్నాడని ఒంటిమిట్ట మండల తెలుగు దేశం పార్టీ బిసి నాయకులు తమ్మిశెట్టి అయ్యవారయ్య అన్నారు. ఆయన గురువారం విశాలాంధ్రతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లండన్‌లో ఉండి యువగళం పాదయాత్ర మీద, యువగళం వాలెంటీర్ల మీద అక్రమ కేసులు పెట్టి అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఆయన తీవ్రంగా ఖండించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రశాంత వాతావరణం అయిన గోదావరి జిల్లాల్లోనే ఇలా జరుగుతుంటే జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర రికార్డును నారా లోకేష్ బద్దలు కొడతాడనే భయంతోనే నారా లోకేష్ మీద యువగళం పాదయాత్రికుల మీద ముఖ్యమంత్రి లండన్‌లో కూర్చొని ఇలాంటి చెడు రాజకీయాలు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయఢంకా మోగిస్తుందని తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాజంపేట అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బత్యాల చెంగల్ రాయుడును ఎమ్మెల్యే గానూ, రాజంపేట పార్లమెంటుకు గంటా నరహరిని గెలిపించుకొని విజయ కేతనం ఎగురవేసేందుకు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు సిద్ధంగా వున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఉట్టిగొట్టే వేడుకల్లో తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వీరపునాయుని పల్లె మండలం సంగాలపల్లె గ్రామంలో కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా గురువారం గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టిగొట్టే కార్యక్రమం లో పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణజన్మాష్టమి హిందులకు అతి ముఖ్యమైన పండుగ అన్నారు. శ్రీ మహావిష్ణువు దశావతారాలల్లో ఒక అవతారమన్నారు. దుష్టశిష్ట శిష్ట రక్షణ కోసం ధర్మ సంస్థాపన కోసం ద్వాపరియుగంలో శ్రీ మహావిష్ణువు శ్రీకృష్ణుడిగా మధుల జైలులో దేవకీ వసుదేవుల 8వ సంతానంగా క్రీస్తు పూర్వం 3208వ సంవత్సరంలో నందన నామ సంవత్సరం శ్రావణమాసం బహుళ పక్షమి అష్టమినాడు రోహిణీ నక్షత్రంలో అర్ధరాత్రి 18గంటలకు అవతరించారన్నారు. భగవద్గీతను ప్రపంచానికి కృష్ణభగవానుడు అందించారని తెలిపారు. భగవద్గీత మానవాళి ప్రపంచానికి దశదిశా చూపిందన్నారు. శ్రీకృష్ణుడి జీవితమంతా గోవులు, గోపాలురు, గోపికలు, పాలు పెరుగు వెన్న మీగడలతో ముడిపడి ఉందన్నారు. అట్టి అవతార పురుషుడి పుట్టినరోజు గోశాలలో నిర్వహించుకోవడం అదృష్టమన్నారు. కార్యక్రమంలో గోశాల నిర్వాహకుడు కల్లూరు రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్‌నాథరెడ్డి, నామా వినయ్, బాలం సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిత్య అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండి క్షేత్రం లో నిర్వహించే శాశ్వత నిత్య అన్నదాన పథకానికి వైఎస్సార్ జిల్లా దువ్వూరు మండలం బీమునిపాడు వాస్తవ్యులు (బికెఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత) కుప్పుగారి శారద, రామాంజనేయరెడ్డి దంపతులు రూ.1,00,116లు విరాళం అందజేసినట్లు ఈవో ముకుందరడెడ్డి తెలిపారు. అలాగే తమిళనాడు రాష్ట్రం ఈరోడ్డు కు చెందిన గీతాబాయి, లక్ష్మణ రావు దంపతులు కూడా రూ.50 వేలు విరాళం అందజేశారన్నారు. దాతలకు ప్రత్యేక పూజలు చేయించి, శేషవస్త్రం, తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటం అందజేసినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో చైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్, అర్చకులు పాల్గొన్నారు.

కృష్ణాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని కృష్ణాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సంధర్భంగా గురువారం శ్రీకృష్ణాలయ యాదవసేవా కమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ మరియు పాలకమండలి సభ్యులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండే ఆలయ మూలవిరాట్టుకు సుప్ర భాత సేవ, అభిషేకాలు, అలంకరణ, స్వామి వారి దర్శణలు, అర్చనలు, నక్షత్రహారతి, పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 10గంటల కు లోక కళ్యాణార్థం రుక్మినిసత్యభామ సమేత శ్రీకృష్ణుల వారి కళ్యాణం నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ వేడుకలలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి, ఎంపీపీ శేఖర్‌యాదవ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

గీతాంజలి పాఠశాలలో : పట్టణంలోని గీతాంజలి పాఠశాలలో కృష్ణాష్టమి వేడు కలను ఘనం గా నిర్వహించారు. పాఠశా లలోని విధ్యార్థి ని, విధ్యార్థుల తో కృష్ణుని వేశధారణ, గోపికల వేషధారణ లు అందరిని ఆకట్టుకున్నాయని పాఠశాల కరస్పాండెంట్ శివ రామిరెడ్డి పేర్కొన్నారు.

గోపీకృష్ణ పాఠశాలలో: పట్టణంలోని స్థానిక గోపీకృష్ణ సెంట్రల్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాఠ శాలలోని విధ్యార్థులు కృష్ణుడు, గోపిక వేషధారణలతో అలరించారు. శ్రీకృష్ణుడు, గోపిక వేశధారణలో ఉన్న చిన్నారులను కరస్పాండెంట్ కోనేటి కృష్ణ ప్రదీప్‌రెడ్డి మెమొంటో ఇచ్చి అభినందించారు. అనంతరం విధ్యార్థులకు ఆటల పోటీలు, నృత్య పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా గోపిక కృష్ణులతో కలకలలాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ప్రిన్సిపాల్ గంగయ్య, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6 కుటుంబాల టిడిపిలో చేరిక

విశాలాంధ్ర -పులివెందుల: పులివెందుల పట్టణం నగరి గుట్ట ప్రాంతా నికి చెందిన సుమారు 6 కుటుంబాలు గురువారం టిడిపిలో చేరాయి. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వీరిని టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆర్.అమీర్ భాషా, ప్రసాద్, సికిందర్, ఇమామ్ బాషా,జయ్యన్న తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మారెడ్డి. జోగి రెడ్డి, షేక్.మహబూబ్ బాషా,నల్లగారి.భాస్కర్ రెడ్డి, షేక్.ఖాసీం వల్లి, ఉన్నతి. క్రిష్ణారెడ్డి, కొమ్మెర నాగరాజు,మైసూరా రెడ్డి,అన్నారెడ్డి.ప్రసాద్ రెడ్డి, షేక్.అజమతుల్ల టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



జగన్ పాలనలో గ్రామీణ రహదారులకు మహర్దశ: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: సీఎం జగన్ పాలనలో గ్రామీణ రహదారులకు మహర్దశ కలుగుతోందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రాయచోటి మండలం లోని గొర్లముదివేడు రోడ్డు నుండి చెర్లోపల్లె రూ 52.50 లక్షల నిధులుతో నిర్మాణాలు పూర్తయిన సిమెంట్ రోడ్డు ప్రారంభంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. పూజలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నియోజక వర్గంలో గ్రామాలను కలిపే లింక్ రోడ్ల నిర్మాణాలను చేపట్టామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టి టి డి ప్రాంతీయ సలహా మండలి సభ్యుడు ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి బసిరెడ్డి సిద్దారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, సింగల్ విండో అధ్యక్షుడు బసిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపిడిఓ మల్ రెడ్డి, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, డిఈ గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, కాంట్రాక్టర్ చలమా రెడ్డి, విశ్వనాధ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, బిసి నాయకుడు ఈశ్వరయ్య, చెన్నకృష్ణ, రామిరెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా విద్యార్థి సంఘ అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్, మాజీ ఎంపిటిసి చంద్రయ్య, మహేశ్వర రెడ్డి, పందరీ నాథ్ రెడ్డి, కో ఆప్షన్ ఖాదర్ బాష, పల్లెల నాగ మల్ రెడ్డి, చింతం రామ చంద్రారెడ్డి, సుబ్బ రాయుడు, ఎగువింటి రామయ్య, బుక్కే నరసింహులు నాయక్, వసంత రమేష్, యండపల్లె వెంకట్రామిరెడ్డి, సనావుల్లా, గపార్ వలీ రాజా, భాస్కర్ ,షేక్ రియాజ్ భాషా, మహేష్ రెడ్డి, బసిరెడ్డి నాగార్జున రెడ్డి, బసిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, రఘునాథ, పక్కిర రెడ్డి, దస్తగిరి రెడ్డి, ప్రేమనాథరెడ్డి, అల్తాఫ్, రమణయ్య , కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితాకు కృషి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలో తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ జాబితా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆర్డిఓలు, తాసిల్దారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఓటర్ జాబితా సవరణపై ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఈఆర్వోలతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సంబంధిత అధికారులందరూ ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి నియోజకవర్గాల వారీగా జంక్ క్యారెక్టర్, సున్నా డోర్ నెంబర్ ఓట్లు, డబుల్ ఎంట్రీ, చనిపోయిన వారి ఓట్లు, షిఫ్టెడ్ ఓట్లు, ఫేక్ ఓటర్ లపై ఎన్నికల కమిషన్ నియమ నిబంధన ప్రకారం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫామ్ 7, ఫామ్ 8 పెండింగ్ లేకుండా వెంటనే పరిశీలించాలన్నారు. ఈరోజు నుంచి ఓటరు జాబితాకు సంబంధించి ఎన్ని సమస్యలు పరిష్కరించారు, అందుకు సంబంధించిన రిపోర్టు ప్రతిరోజు క్రమం తప్పకుండా తమకు పంపాలన్నారు. సాధ్యమైనంతవరకు రెండు రోజులలోపల అన్ని ఫామ్స్ క్లియర్ అయ్యేటట్లు చూడాలన్నారు. పోలింగ్ బూత్ వారీగా బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఒక ఇంటి నుంచి మరో ఇంటికి మరో పోలింగ్ స్టేషన్ పరిధిలోకి మారి ఉంటే ఆ వివరాలను కూడా నిర్దేశిత ఫారంలో పక్కగా నమోదు చేయాలన్నారు. ఒకే ఇంటిలో పదిమంది కంటే ఎక్కువ ఓట్లు ఉన్న వాటిని డోర్ నెంబర్ల వారీగా మరొకసారి తనిఖీ చేయాలన్నారు. క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్స్ను ఒకటికి రెండుసార్లు పక్కాగా పగడ్బందీగా పరిశీలించాలన్నారు. ఆర్డీవోలు, తాహాసిల్దార్ లు, బిఎల్వోలు ఓటరు జాబితా పరిశీలనలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించాలన్నారు. బిఎల్ వోలు ఇంటింటికి వెళ్లినప్పుడు మార్ పెన్నుతో ప్రతి ఇంటిపైన ఎలక్షన్ డోర్ నెంబర్ తప్పక రాయాలన్నారు. అన్నమయ్య జిల్లాలో అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధుల సహకారంతో తప్పులు లేని ఓటర్ జాబితా తయారు చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఓ టర్ జాబితాను ప్రతి అధికారి సీరియస్ గా తీసుకొని ఎటువంటి చిన్న పొరపాటుకు కూడా తావు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ వో సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం
పోలీసుల అదుపులో ఇద్దరు వాలెంటీర్లు

విశాలాంధ్ర- మదనపల్లి: అంగళ్ళు లోని ఎంపీపీ దస్తగిరి నివాసం ప్రక్కనే మద్యం అమ్ముతున్న వారి వద్ద నుండి మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సెబ్ అధికారి శ్రీహరి రెడ్డి తెలిపారు. ఎంపీపీ దస్తగిరి నియోజక వర్గ ముఖ్య నాయకుడి నుండి పలుమార్లు ఫోన్ చేయించిన భయపడకుండా కేసు నమోదు చేసినట్లు సెబ్ అధికారి శ్రీహరి రెడ్డి విలేఖరులకు తెలియచేశారు. వారికే కాకుండా మండలంలోని ప్రతి ఒక గ్రామ వాలింటిర్లు కు ఎంపీపీ దస్తగిరి అండదండలు ఉన్నాయని మమ్మల్ని మాత్రం దస్తగిరి బలి చేసారని పట్టుబడిన వాలింటిర్లు సెబ్ అధికారులు శ్రీహరి రెడ్డికి తెలిపినట్లు ఆయన తెలిపారు. వైసీపీ కి చెందిన ఎంపీపీనే ఇటువంటి అక్రమ సంపాదన కు శ్రీకారం చుట్టడాని స్పష్టం అవుతోందని, ఎవరైనా సరే వదిలే ప్రసొక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి రోజు వైసీపీ వాలింటిర్లు మండల నాయకులు ఎంత మద్యాన్ని అమ్ముతున్నారో దీన్ని బట్టి చుస్తే తెలుస్తోందని ఆయన ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు.

చౌడేశ్వరి ఆలయంలో భగవద్గీత పారాయణం

విశాలాంధ్ర-రాయచోటి: రెడ్డివారి పల్లి పంచాయతీ సీఎం కొత్తపల్లె లో నూతనంగా నిర్మించిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో 64 రోజులపాటు భగవద్గీత పారాయణం చేపట్టారు భగవద్గీత ప్రవక్త రామ్మోహన్ జులై 5వ తేదీ నుండి సెప్టెంబర్ 7వ తేదీ వరకు ప్రతిరోజు భగవద్గీత పారాయణం చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియ జేశారు. భగవద్గీత పారాయణంతో మానవుల్లో సన్మార్గం పెరిగి భక్తి భావం కలుగుతుందన్నారు. ధర్మసంస్థాపన భగవంతుని జపించడం ఎంతో పుణ్యం కార్యక్రమం అన్నారు మదనపల్లి వాస్తవ్యులు వేణుగోపాల్ , ఖాదరవల్లి, జగన్మోహన్, భగవద్గీత పారాయణం పై వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సహదేవ సలహాదారు చంద్రబాబు సెక్రటరీ వెంకటరత్నం రవీంద్ర లక్ష్మీనారాయణ,వెంకటరమణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర - గాలివీడు : క్రీడలతో శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చుని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పిల్లి నాగరాజుతో కలసి మండలస్థాయి క్రీడా ఎంపికను లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ క్రీడకారుల్లో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఈ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తద్వారా విద్యార్థులు చదువులో వుండే ఒత్తిళ్లను అధిగమించడానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయన్నారు.మండలస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, జోనల్,జిల్లా ,రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి ఉజ్వల భవిష్యత్తు వుంటుం దన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

విశాలాంధ్ర-గాలివీడు: దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రం అరవీటివాండ్లపల్లె శ్రీకృష్ణ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ముఖ్య అతిథి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాల యాలను సందర్శించడానికి కొంత సమయాన్ని కేటా యించాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని గుర్తుచేశారు. ఆలయాలు భారతీయ సంస్కృతీ సంప్రదా యాలకు తార్కాణాలని తెలిపారు.ఆయన వెంట పలువు రు టీడీపీ నాయకులు,ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

నేటి నుండి మద్దిరేవులలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె: నేటి నుండి రెండు రోజుల పాటు మండలంలోని మద్దిరేవుల కాకులవరం గ్రామ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జెడ్పీటిసి రమాదేవిలు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే, గడికోట శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వారు తెలియజేశారు. ఉదయం 6 గంటలకే కార్యక్రమం మొదలవుతుందని మండలంలోని ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

నేటి నుండి ఆరాధన మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని నీలకంట రావు పేట పంచాయతీ పరిధిలోని శ్రీ సద్గురు సాయి నగర్ లో వెలసిన శ్రీ సద్గురు దర్గా మాతాజీ 19వ నవదశ ఆరాధన మహోత్సవాలు 8న శుక్రవారం 9న శనివారం లలో జరుగుతాయని శ్రీ దుర్గా స్వామీజీ భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఈ ఆరాధన ఉత్సవాలకు మండలంలో నలుముల కాకుండా ఇతర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారన్నారు. భక్తులకు కావాల్సిన కోరికలు వివాహం. సంతానం. ఆర్థికం. ఆరోగ్యం. విద్య. ఉద్యోగం. పై అలాంటి కోరికలు నెరవేర్చుకునేవారు అమ్మవారి వద్దకు భక్తులు హాజరు అవుతారన్నారు. శుక్రవారం ఉదయం సమర్థ సద్గురు దర్గా మాతాజీ సమాధి మందిరం వద్ద ప్రార్థనలు గురుపూజ నవగ్రహ పూజ రక్షబంధన కలశం అలాగే రుద్రాభిషేకం భక్తులు అందరి చేత జరిపించడం జరుగుతుందని అన్నారు. అనంతరం మంగళహారతి తీర్థ ప్రసాదాలతో ముగిస్తుందన్నారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ లలిత సహా స్రనామ పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. 9వ తేదీ శనివారం శ్రీ సమర్థ సద్గురు దర్గా స్వామీజీ శ్రీ సద్గురు దర్గా మాతాజీ సమాధి మందిరం వద్ద ప్రార్థన అనంతరం గురుపూజ మాతాజీ విగ్రహమునకు షోడశోపచారములతో అభిషేకాలు చండీ హెూమం కనిక పూజ సుమంగళి పూజ పూర్ణహెూతి మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందించడం జరుగుతుందని భక్తులు తెలిపారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా గురువారం పట్టణ కేంద్రంలోని జౌలీ బజారు లో ఉన్నటువంటి సరస్వతీ విద్యా మందిరంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు గౌరీ మాతాజీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు.శ్రీకృష్ణ విగ్రహంను అధిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషాదారణలో ఆకట్టుకొన్నారు. గోపిక, శ్రీకృష్ణ వేషాదారణలో ఉన్న చిన్నారులు ఉట్టి ఉత్సవములో రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. చిన్ని కృష్ణుడు వేషాదారణలో అబ్బాయిలను, రాధా, గోపికల వేషాదారణలో అమ్మాయిలను అందంగా ముస్తాబు చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ మాతాజీ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుంచే పండుగల విశిష్టతను తెలియజే యాల్సిన బాధ్యత ఉందన్నారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో గొప్పవన్నారు. అనంతరం పట్టణ కేంద్రంలోని పురవీధుల్లో ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు.ఈ వేడుకలలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: మదనపల్లె పట్టణం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ పర్యవేక్షణ లో ఉదయం 5 గంటల నుండి అభిషేకా లు, 9 గంటలకు కళ్యాణోత్సవం భక్తి శ్రద్ధ లతో జరిగాయి. 11 గంటల నుండి సంస్కృతిక కార్యక్రమాలు, 3 గంటలకు వసంతోత్సవం ఉట్లోస్తవం, స్వామి వారి ఊరేగింపు నిర్వహించ అట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నవాజ్ భాష, పాల్గొని శ్రీకృష్ణ ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. అలాగే అతి త్వరలో శ్రీకృష్ణ దేవస్థానానికి రోడ్డు, కమ్యూనిటీ హాల్ భవనం పూర్తయ్యే విధంగా చొరవ చూపుతామన్నారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పెద్ద సంఖ్యలో పుర ప్రజలు, పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, తమ్మలపల్లె దేవస్థానం మాజీ చైర్మన్ మద్దిరెడ్డి, సర్పంచ్ చలపతి పాల్గొన్నారు.

భక్తిభావంతో వినాయక చవితిని జరుపుకోవాలి

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో జరగబోయే వినాయక చవితి పండుగను సంప్రదాయ పద్ధతిలో భక్తి భావంతో జరుపుకోవాలని మదనపల్లి ఆర్డీవో ఎం ఎస్ మురళి, మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కేశప్ప పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేయ బోయే మండపాలు, వాటి నిర్వహణకు సంబంధించి సూచనలు, సలహాలు అందిం చారు. మండపం ఏర్పాటుకు నిర్వాహకులు అనుమతులు తప్పక తీసుకోవాలన్నారు. మండపం ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని ముందుగా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సందర్శించి అనుమతులు మంజూరు చేయాలని ఆర్డీవో సూచించారు. మండపాల ప్రదేశంలో డీజే లాంటి ప్రదర్శనలు నిషేధమని, నిర్వాహకులు తప్పనిసరిగా తమ శాఖ నుంచి మైక్ పర్మిషన్ తీసుకోవాలన్నారు. నిమజ్జనం కూడా ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు తమ వంతు బాధ్యత తీసుకోవాలని మండపాల నిర్వాహకులు తమ యొక్క పూర్తి వ్యక్తిగత వివరాలు తమకు అందించాలన్నారు. ఈ సమావేశంలో మదనపల్లి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీయస్ మహబూబ్ బాషా.మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని తహసీల్దారులు ఎస్సైలు పీస్ కమిటీకి సంబంధించినటువంటి ప్రముఖులు బండి బాలాజీ, బండి ఆనంద్, వి సుధాకర్ రెడ్డి, ఓం ప్రకాష్ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

పొలంబడి క్షేత్రాన్ని సందర్శించిన వ్యవసాయాధికారి

విశాలాంధ్ర-పీలేరు: మండలంలోని ముడుపుల వేముల రైతు భరోసా కేంద్రం పరిధి లోని మద్దెలచెరువు పాలెం గ్రామం వద్ద ఉన్న వేరుశనగ "గ్యాప్ పొలంబడి క్షేత్రాన్ని" అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్ర నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేరుశనగలో పాటించవలసిన మేలైన యాజమాన పద్ధతులు, విత్తన శుద్ధి, అంతర పంట ,రక్షక పంట, (జొన్న) ఎరపంట, (ఆముదం) విత్తుకొని సాగు ఖర్చు తగ్గించుకునేలా అవసరమైన మోతాదులో ఎరువులు ,పురుగు మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. వి. శ్రీకాంత్, వై.వి రమణ రావు, ఓ.రమాదేవి , టీ షణ్ముగం, కరుణాకర్ రెడ్డి, ఏఈవోలు నజీర్ ,ఇంద్ర వి.ఏ.ఏ సుమతి, పల్లవి ,సుధారాణి, కావలిపల్లి సర్పంచ్ లోకనాథ్ రెడ్డి, అమర్నాథ్ నాయుడు, రైతులు, తలపుల అన్నమయ్య రైతు సంఘం సి .ఎం గిరి పాల్గొన్నారు

ఆటో డ్రైవర్ల పై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: మండల కేంద్రం టౌన్ లో పాతబస్టాండ్ వద్ద అంకమ్మ నగర్ కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఆటోలను పెట్టుకుని బాడుగలకు తోలుకుంటూ వచ్చే అరకొర డబ్బుల తో జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లను స్థానిక దుకాణ యజమాని నాగరాజు కులం పేరుతో దూషించి దౌర్జ న్యం చేస్తున్నాడని మాకు న్యాయం చేయాలని గురువారం ఆటో యూనియ న్ నాయకులు దేశయ్య అద్వర్యంలో వైసిపి పార్టీ కార్యాలయం వద్ద వెళ్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులకు మొరపెట్టుకున్నారు.స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సిఐ టి.మదుసూదన్ రెడ్డి కి ఫోన్ చేసి ఆటోయూనియన్ వారి సమస్య పరిశీలించి పరిష్కరించాలని తెలియజేశారు.

చంద్రబాబును సీఎం చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రజలు

విశాలాంధ్ర - రామాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. రామాపురం మండలం గువ్వల చెరువు లో గురువారం ఇంటి ఇంటికి తిరుగుతూ.. రాష్ట్ర భవిష్యత్ కు చంద్రబాబు గ్యారంటీ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించా రు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి మేనిఫెస్టో లో ప్రవేసిపెట్టిన పథకాల గురించి ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజలకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆర్ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కింద నుంచి పై వరకు అవినీతి రాజ్యమేలుతుందని ప్రజలు బాధలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని తెలిపారు. ఏ పని కావాలన్నా ప్రజలు ముడుపులు చెల్లించుకోవలసిన దుస్థితి నెలకొందన్నారు.ఆర్థిక క్రమశిక్షణ లోపించిందని లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారని ఆ భారం ప్రజలపై మోపారని ఆరోపించారు .వైసీపీ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా తేటతెలమవుతుందని దీంతో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను లోకేష్ బాబు ఎండగడుతున్న తీరు ప్రజల్లో తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని పాదయాత్ర పూర్తయ్యేలోపు జగన్ రెడ్డి సర్కార్ కు చరమగీతం తప్పదు అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రత లు పూర్తి అదుపు తప్పయని తప్పు చేసిన వారిని శిక్షించాల్సిన యంత్రాంగం అమాయకులపై కేసులు పెట్టి వేధింపులు గురి చేస్తున్నారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చగా మారుతుందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లోవర్షాలు సరిగా పడకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి నాలుగు వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి వాగ్దానం చేశారని గుర్తు చేశారు.అయితే నేడు అవేమీ ఏర్పాటు చేయకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు. మళ్లీ పాలనను సక్రమమైన మార్గంలో నడిపించాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన అసమర్థ నిర్ణయాలు విద్యుత్ పన్నుల పేరుతో మోపుతున్న ధరల వల్ల వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుందని ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు చంద్రబాబును గెలిపించా లని ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఒకే తాటిపై నిలిచి పనిచేస్తారని తెలిపారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలు అసమర్థ నిర్ణయాలను సరిదిద్ది మంచి రాష్ట్రంగా తీర్చిదిద్దగలిగిన సమర్థ నేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నా కొత్త పరిశ్రమలు ఏర్పడి నిరుద్యోగ యువతకు ఉపాధి లభించాలన్న రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిపించాల్సిన బాధ్యత ప్రజలందరికీ ఉందని అన్నారు. గువ్వల చెరువు నందు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై వారి యోగక్షేమాలు వారి సమస్యలు ప్రభుత్వ పనితీరు ప్రజలనడిగి రమేష్ కుమార్ రెడ్డి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో పెంచిన ధరలు విద్యుత్ బస్సు చార్జీలు గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిత్యవసర వస్తువుల ధరలు ప్రజలకు వివరించారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని రమేష్ కుమార్ రెడ్డి గారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రామక్రిష్ణ గౌడ్. నాగభూషణ్ రెడ్డి. ,అజామ్ , షంషీర్ నందెం రామ్మోహన్ రెడ్డి, రెడ్డి ,హరిప్రసాద్ ,సుభాహాన్ ,మహ్మద్ అలీ ,ఉదయ్ కుమార్. రేఖం రాజా. కుమార్ ,సద్దాం ,ఖాదర్ భాష, కుమార్ స్వామి,నదీమ్ ,సుధాకర్, పుల్లయ్య అలీ ,వెంకటేష్, సఫీఉల్లా. మాదాసు కుమార్. వెంకటసుబ్బారెడ్డి ప్రసాద్,రమేష్ ,బాలక్రిష్ణ, మల్లికార్జున. ఎస్ కృష్ణయ్య. పాపయ్య,మహ్మద్ గౌస్, బాలకృష్ణ బాలయ్య సిటీ రెడ్డయ్య కడవకూటి సుబ్బరాయుడు. రాజా నాయక్ కొరివి వెంకటయ్య. దాసప్ప. తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి ప్రశాంతంగా జరుపుకోవాలి: ఆర్డీవో

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట వ్యాప్తంగా వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరు పుకోవాలని రాజం పేట ఆర్డీవో రామకృష్ణారెడ్డి కోరారు. రాజంపేట ఆర్డీవో కార్యాల యంలో గురువారం వినాయక చవితి పై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డియస్పీ చైతన్య, మునిసిపల్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, రాజంపేట తాసీల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డిలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మట్టి విగ్రహాలు పెట్టాలని, విగ్రహాలు తగిన ఎత్తులో ఉండాలని కోరారు. నిమజ్జనం లో పిల్లలను పంప వద్దని, మద్యం సేవించ వద్దని సూచిం చారు. మండపాల వద్ద విద్యుత్ దీపాల అలంకరణ లో తగు జాగ్రత్త వహించాలని కోరారు. యువకులు బైక్‌లపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని ఆయన కోరారు.అందరకీ వినాయక చవితి శుభాకాంక్ష లు తెలియజేశారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులపై జగన్ రెడ్డి చూపు: జనసేన

విశాలాంధ్ర -రాజంపేట: ప్రజల ఆస్తులపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చూపు పడిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముకరంచాన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జగన్ రెడ్డి లిక్కర్ అమ్మకాలను 25 సంవత్సరాలకు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకున్నాడని, వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చుకున్న అప్పులు సరిపోక ప్రజల ఆస్తులను కొల్లగొట్టేందుకు వ్యూహం పన్నా డని ఆరోపించారు. ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చు కునే కొత్త ఎత్తుగడతో కుట్రలు పన్నుతున్నారని, ప్రజలు అప్రమత్తం గా ఉండాలని కోరారు. కరెంటు బిల్లుల మీద సరైన విధానం లేక ప్రజల నెత్తిన బాదుడే బాదుడు కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు.

ప్రజలకు చేరువయ్యే విధంగా సచివాలయాలు పనిచేయాలి

విశాలాంధ్ర - పీలేరు: వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువే విధంగా అలాగే లబ్ధిదారులకు అందజేసే విధంగా సచివాలయ సిబ్బంది పనిచేయాలని పీలేరు మాజీ శాసనసభ్య లు జీవీ శ్రీనాథ్ రెడ్డి ఉద్ఘాటించారు. సచివాలయ ఉద్యోగస్తులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు వైపు చూస్తుందని అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ఏపీలోనే ఉన్నాయని ప్రతిష్టాత్మకంగా దానిని అమలుపరచి ప్రజలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఆయన అన్నారు.పీలేరులో అర్హులు ఉండి అర్హుల జాబితాలో ఉండే వారికి సంక్షేమ పథకాలు అందజేసే విధంగా సచివాలయ ఉద్యోగస్తులు శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జీవి శ్రీనాథ్ రెడ్డి తనయుడు జీవి రాకేష్ రెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా (యంగ్ స్టార్) వైసీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ హ్యూమయున్,షాజహాన్ పాల్గొన్నారు.

అమరవీరుల కోసం సౌమ్యనాథస్వామి గుడి మట్టి

విశాలాంధ్ర - నందలూరు :: ఢిల్లీ అమృతవనంలో ఏర్పాటు చేయదలచిన అమరవీరుల స్తూపానికి నంద లూరు శ్రీ సౌమ్య నాథస్వామి గుడి నుండి మట్టిని తీసుకోవడం జరిగిం ది. మేరీ మిట్టి మేరీ దేశ్ మహాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం నందలూరు శ్రీ నందలూరు మండ లంకు సంబంధించి నందలూరులో వెలసిన శ్రీ సౌమ్యనాథ స్వామి గుడి నుంచి మట్టిని స్వీకరించి ఢిల్లీ అమృతవనంలో ఏర్పాటు చేయదలచిన అమరవీరుల స్తూపానికి, అక్కడ ఏర్పాటు చేయదలచినటు వంటి వనం కొరకు మట్టిని పంపించి బృహత్ కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ కన్వీనర్ సాయి లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమ ంలో రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ్ జగదీష్ స్వామి, అన్నమయ్య జిల్లా జనరల్ సెక్రెటరీ సురేష్, మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుబ్బరాజు, మహిళా మోర్చా నాయకురాలు సునీత నారాయణ వర్మ, బిజెపి సీనియర్ నాయకులు విఠల్ ఆచార్య, శివారెడ్డి, ఆదినారాయణ, అభిషేక్, ప్రసాద్, గంగాధర్, మని పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర - సుండుపల్లి: అన్నమయ్య జిల్లా సుండుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడమే మన లక్ష్యం మన బాధ్యత అని రాజంపేట, రాయచోటి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు చంద్రశేఖర్ రెడ్డి ,పూల భాస్కర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అభిమాని హసన్ ఖాన్ నివాస కేంద్రంలో రాయచోటి ,రాజంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు సీనియ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హఫీ జుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి పార్టీని పటిష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి నాయకులు హసన్ ఖాన్ మహబూబ్ బాషా రమేష్ రమణ పాల్గొన్నారు.

రేపు గంగమ్మ దేవి స్థిర ప్రతిష్ఠ మహోత్సవం

విశాలాంధ్ర-సుండుపల్లి: అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని మడితాడు గ్రామపంచాయతీ మడితాడు కస్బాలో రేపు శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవి స్థిర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మడితాడు గ్రామ ప్రజలు గురువారం ఉదయం సుండుపల్లెలో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మిధున్ రెడ్డి, జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే మల్లికార్జున రెడ్డి లు హాజరు కానున్నట్టు తెలిపారు. వరాలు ఇచ్చే నడివీధి గంగమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా మండల నలుమూలల నుండి భక్తులు హాజరై విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరారు.

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు పీలేరు నిదర్శనం కాదా..!

పవన్‌కు వాలంటీర్లు, క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర - పీలేరు: వాలంటీర్లుకు ఒంటరి మహిళలే టార్గెట్ అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు పీలేరు నిదర్శనం కాదా..! పవన్ కు వాలంటీర్లు, క్షమాపణ చెప్పాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బెజవాడ దినేష్ ధ్వజమెత్తారు.హత్యలు చేయించే స్థితిలో గ్రామ వాలంటీరులవ్యవస్థ చేరు కుందని.అన్నారు. గురువారం పీలేరులో ఆయన మాట్లాడుతూ రెండు న్నర నెలల కిందట తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గ్రామ వాలంటీర్లు ఒంటరి మహిళలే టార్గెట్చేసు కొని పాల్పడుతూ ఒంటరి మహి ళలను లక్ష్యంగా చేస్తున్నారన్నారు. దీంతో రెచ్చిపోయిన వైకాపా: నాయకులు, వాలంటీర్లు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలను తగలబెట్టారన్నారు. ఇదే పీలేరులో గ్రామ వాలంటీరు కిశోర్ పవన్ కళ్యాణ్ చెప్పినట్లే చేశాడని ఆయన అన్నారు. మూడన్నరేళ్ల పాటు అనైతిక సంబంధాన్ని కొనసాగించి, కువైట్ నుంచి ఇంటికి వచ్చిన భర్త సుధాకర్ అడ్డు తొలగించుకోవడానికి. కిరాయి హంతకులచేత హత్య చేయించాడని ఆయనన్నారు. దీనికి వైకాపా నాయులు, వాలంటీరు. వ్యవస్థ పవన్ కళ్యాణ్ కు భాహిరంగగా క్షమాపణ చెప్పలని , లేదా ఈ హత్యను వ్యవస్థ భాగస్వామ్యం వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. అర్హత ఉంటే ప్రభుత్వ పథకాలు వస్తాయని, వచ్చే పథకాలను తొలగించే హక్కు ఏ. వాలంటీరుకు లేదని ఆయన అన్నారు. ప్రజలు ఇప్ప టికైనా తెలుసుకొని వాలంటీర్లను గుమ్మం దాటి ఇంట్లోకి రానీవద్దని ఆయన సూచించారు. వాలంటీరుగా పెట్టాలనుకునే వారి నేర చరిత్ర పరిశీలించా లని ఆయన సూచించారు. నాయకులుకలప రవి,మహేష్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ రాహుల్ గాంధీ తోనే సాధ్యం

విశాలాంధ్ర-పీలేరు: రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మొదలుపెట్టి ఒక్క సంవత్సరం పూర్తయిన సంద ర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృతేజ ఆధ్వర్యంలో పీలేరులోని అజంతా మిట్టపైన కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్,సిపిఐ నేత శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమృతేజ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు నేడు ఈ కార్యక్రమం జరుగుతున్నట్టు తెలియజేశారు. భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ గారు తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారని అదేవిధంగా ప్రజలకు కూడా ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలంటే అది కేవలం రాహుల్ గాంధీ గారు మరియు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నట్లు అమృత్ తేజ తెలియజేశారు. దేశవ్యాప్తంగా రోజు రోజుకు ఇండియా కూటమికి మద్దతు పెరుగుతుంటే బిజెపి నీచ రాజకీయాలకు తెరలేపిందని ,ప్రతిప క్షాలు కూటమికి ఇండియా అనే పేరు పెట్టుకుంటే దాన్ని జీర్ణించుకోలేని నరేంద్ర మోడీ గారు మరియు బిజెపి నాయకులు మన దేశం పేరునే మార్చాలి అనుకోవడం వారి యొక్క నీచ రాజకీయాలకు నిదర్శ నం అని విమర్శించారు. సిపిఐ నేత వెంకటేష్ అలాగే సిపిఎం నేత శంకర్ మాట్లా డుతూ నేడు భారత దేశం శాస్త్రవేత్తలు చంద్రుడిపై అలాగే సూర్యుడు పై ప్రయోగాలు చేయగలుగు తున్నారు అంటే అప్పటి మన ప్రధానమంత్రి నెహ్రూ ముందు చూపే కారణం అని కొనియాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి కూడా ఏ ఒక్క సంస్థని స్థాపించింది లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను వారి యొక్క మిత్రులకు అప్పగించే పనిలోనే ఉన్నారని తెలియజేశారు. రాబోయే ఎన్నికలలో ఇండియా కూటమి దేశవ్యాప్తంగా విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్, ఎన్.ఎస్. యూ.ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను దోచుకుంటున్న పీలేరు ఆర్టిసి

- ఎంపి మిథున్ రెడ్డి ఆదేశాలు లెక్కచేయని పీలేరు ఆర్టీసీ డిఎం
- రైతుల నుండి అక్రమ వసూలు చేస్తున్న ఆర్టీసీ అధికారులు
- ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్న సర్పంచ్ హబీబ్

విశాలాంధ్ర-పీలేరు: దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించ లేదన్నట్లు పీలేరు ఆర్టీసీ డిఎం తీరు ఎంపీ మిథున్ రెడ్డి ఆదే శాలకు వక్ర భాష్యం చెబుతుందని విమర్శలు వెలువెత్తు తున్నా యి. దీనికి ఉదా హరణగా మంగళవారం స్థానిక వారపు సంత పరిసరాల్లో కూరగాయల విక్రయిస్తున్న వ్యాపారస్తులు, రైతుల నుండి రుసుం వసూలు చేస్తున్న ఆర్టీసీ మహిళా అధికారి ప్రత్యక్ష సాక్ష్యం. బాధితులు స్థానికులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకటరెడ్డి రైతుల పక్షపాతి రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తే లేదని ఇచ్చిన మాట ప్రకారం వారపు సంతలో స్వేచ్ఛగా రైతులు వ్యాపారస్తులు తమ ఉత్పత్తు లను క్రయవిక్రయాలు చేసుకుని అవకాశం కల్పించారు. దీనికోసం తన సొంత నిధులు రూ.15 లక్షలు గ్రామ పంచాయతీకి చెల్లించారు. దీంతో రైతులలో హర్షాతిరేకాలు వెల్లి విరిశాయి. ఈ ఆనందం వ్యాపా రస్తులలోనూ రైతాంగంలోనూ ఆర్టీసీ అధికారులు తీరుతో తాత్కాలికమైందంటూ విమర్శలు వెలువెత్తు తున్నాయి. ఎందుకంటే వారపు సంత ప్రాంగణం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం సరిహద్దులో పక్కపక్కనే ఉండడంతో ప్రతి మంగళవారం జరిగే వారపు సంతలో రైతు ఉత్పత్తులు ఒక్కోసారి అధికమైనప్పుడు బస్టాండ్ ప్రాంగణం ఓ పక్కగా విక్ర యాలు జరుపుతుంటారు. ఇదే అవకాశంగా భావించి ఆర్టిసి ప్రాంగ ణంలో విక్రయాలు చేస్తున్న రైతులు వ్యాపారస్తుల నుండి అపరాధం విధించి వారి నుండి ముక్కుపిండి అక్రమ వసూళ్లకు పాల్ప డుతూ వేధింపులకు గురిచేస్తున్నారని బాధితులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై స్థానిక సర్పంచ్ హబీబ్ దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయమై ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి తగిన విధంగా రైతులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రధానమంత్రి ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణపథకం ఓ వరం

--- ఉద్యానవన శాఖాధికారి రవిచంద్రబాబు ---

విశాలాంధ్ర-పీలేరు: ప్రధానమంత్రి ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంపై స్థానిక మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ఏపీ మాస్ స్వచ్ఛంద సేవా సంస్థ పరిధిలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖాధికారి రవి చంద్రబాబు మాట్లాడుతూ మహిళలకు, నిరుద్యోగ యువతీ యువకులు ఆర్థికంగా స్థిరపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో వారికి ఉన్న పరిజ్ఞానాన్ని ఆధునిక పరిజ్ఞానాన్ని జోడించి వ్యాపారాన్ని సమున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు సంకల్పించిందని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలు, పురుషులు ఎవరైనా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తమ పరిశ్రమ యొక్క అభివృద్ధికి లేదా నూతన పరిశ్రమ స్థాపనకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజంలో ఫుడ్ ప్రాసెసింగ్‌కి ఉన్న డిమాండ్ ఎక్కువగా ఉందని చెప్పుకొచ్చారు. వ్యాపార అభివృద్ధికి కావలసిన పరి కరాల కొనుగోలుకు అయ్యే ఖర్చులో 10% మాత్రమే లబ్ధిదారులు పెట్టుబడిగా ప్రభుత్వం 35 శాతాన్ని సబ్సిడీగా 55 శాతాన్ని బ్యాంకు నుండి రుణం పొందవచ్చు అని తెలియజేశారు. పరిశ్రమల ఏర్పాటుకు 10 లక్షలు లేదా ప్రాసెసింగ్ రంగానికి సంబంధించి మూలధనంలో 35% రైతు ఇవ్వడం జరుగు తుందని తెలియజేశారు.బియ్యం పిండి, రైస్ బ్రాన్ ఆయిల్, న్యూడిల్స్ ,బియ్యం పిండి ప్యాకెట్స్ ,అప్ప డాలు తయారీ, మామిడి జ్యూస్తయారీ ,వేరుశెనగ పప్పు తయారీలో చాక్లెట్, అటుకులు తదితర ఆహార ఉత్పత్తులు తయారు చేసుకునేందుకు తగిన మూలధనాన్ని లోన్ రూపంలో సబ్సిడీ రూపంలో ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనితెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరచు కోవాల్సి ందిగా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేసి తెలియజేయవలసిందిగా పియం ఎఫ్ ఎంఇ స్కీమ్ యొక్క ఉద్దేశము. దానికి సంబంధించిన అర్హతలు, కావలసిన డాక్యుమెంట్స్ ఏ విధంగా అప్లై చేయాలో వీటి గూర్చి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు, మహిళలకు అవగాహన కల్పించాలని కోరా రు. ఇది మంచి అవకాశం అని కావున అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయనతెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధి షావలి,ఎపియం లక్ష్మణ్‌రెడ్డి, ఏపీ మాస్ డైరెక్టర్ వినాయక్ రెడ్డి,ప్రాజెక్ట్‌మేనేజర్లుభార్గవి,వాసు,రమేష్,ఖాదర్‌బాషా,తలుపుల సర్పంచ్ భరత్, దరహాస్, పాల్గొన్నారు.

రక్తహీనత బాలిక పురోగా వృద్ధికి అవరోధం : డాక్టర్ చంద్రశేఖర్ నాయక్

విశాలాంధ్ర-పీలేరు:ఎదిగే ప్రతి దశలోనూ ఆడపిల్లలకు అన్ని పోషకాలు కలిగిన బలాన్నిచ్చే పౌష్టికా హారం తీసుకుంటే రక్త హీనత బారినుండి తప్పించుకోవచ్చునని డాక్టర్.చంద్రశేఖర్ నాయక్ అన్నారు .గురువారం పీలేరు పట్టణం లోని,ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల బాలికలకు, పోషణ - ఆరోగ్యం, అంశముపై పి.హెచ్.సి.తలుపు వైద్యాధికారి డాక్టర్. చంద్రశేఖర్ నాయక్ తమ సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మంచి ఆరోగ్య భాగ్యాన్ని ప్రతి విద్యార్థికి ఇచ్చి ఫలితంగా మెరుగైన విద్యాబుద్ధులు మీ స్వంతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్య మని, ఇందులో భాగంగా ముక్యంగా అందరూ రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్య మెలుకువలు పాటి ంచడముతో మంచి పౌష్టికాహారం తీసుకోవాలని,,అప్పుడే శారీరక,మానసిక పెరుగుదల సాధ్య పడి లక్ష్యాలు స్వంతమవుతాయని, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు.కార్యక్రమ ములో ప్రిన్సిపాల్, పర్య వేక్షకులుకు సుమ, ఏఎన్ఎం భార్గవి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ , వార్డ్ సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మకం

- అభివృద్ధికి సోపానాలు గ్రామ, వార్డ్ సచివాలయాలు...
- గొర్లముదివేడులో గ్రామ సచివాలయ నూతన భవనాల ప్రారంభంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏర్పాటు చేసిన గ్రామ, వార్డ్ సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మకంగా నిలుస్తోం దని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి మండలం గొర్లముదివేడు గ్రామంలో గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ ల నూతన భవనాల ప్రారంభ కార్యక్రమాలలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ భరోసా నిస్తోందన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది , వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో అమలవుచున్న సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. నిర్దేశిత సమయం కన్నా ముందుగానే ప్రజలకు సేవలు అందుతు న్నాయన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో 73 సచివాలయాలుకు గాను 60 సచివాలయాలకు భవన నిర్మాణాలు పూర్తయ్యాయని, 46 రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణాలు పూర్తయ్యాయని, 60 విలేజ్ హెల్త్ క్లినిక్ లకు గాను 35 భవన నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. సచివాలయాల్లో జవా బుదారితనం, పారదర్శకంగా సేవలు అందుతున్నా యన్నారు.ప్రజల సమస్యలు, వినతులుపై సచివాలయ అధికారులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.

రైతులకు ఆసరా రైతు భరోసా కేంద్రాలు: సీఎం జగన్ రైతు పక్షపాతి అని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గొర్లముదివేడు గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంబించారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నారన్నారు. జనరంజకంగా పాలన సాగిస్తూ అన్ని వర్గాల ప్రజల చేత శభాష్ అనిపించుకుంటున్నారన్నారు.వై ఎస్ ఆర్ రైతు భరోసా క్రింద రూ. ఏటా 13, 500 లు పెట్టుబడి సాయాన్ని అందిస్తూ రైతన్నలకు అండగా నిలిచారన్నారు. రైతు భరోసా కేంద్రాలు విజ్ఞాన కేంద్రాలుగా మారాయన్నారు. రైతులకు అన్ని సేవలు వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలలో లభిస్తున్నాయన్నారు. ఇందులో కీయాస్క్, టి వి, లైబ్రరీ లు వుంటాయని రైతన్నలకు కావాల్సిన సమాచారం అందుతోందన్నారు. విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులను ఇక్కడనే ఆర్డర్ చేసుకున్న 48 గంటల్లో పొందుచున్నారన్నారు. విత్తన పంపిణీ గ్రామ స్థాయిలోనే జరుగు తోందన్నారు. పంట సాగు వివరాల నమోదును రైతు భరోసా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.

విలేజ్ క్లినిక్ నూతన భవనం ప్రారంభంలో ఎఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి: వైద్యరంగంలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ నూతన భవనం ప్రారంభంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలతో పాటు గ్రామంలోనే వైద్యసేవలు అందుబాటులో ఉండేలా ప్రతి 2500 జనాభాకు వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లును ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లును నియమించా రన్నారు. ఈ క్లినిక్ లో12 రకాల వైద్యసేవలు అందించడంతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 65 రకాల మందులతో పాటు 67 రకాల బేసిక్ మెడికల్ ఎక్విప్ మెంట్ అందుబాటులో ఉంటుందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటివద్దకే నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, టీ టీ డి ప్రాంతీయ సలహా మండలి సభ్యుడు ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి బసిరెడ్డి సిద్దారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు బసిరెడ్డి సుబ్బారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్,ఎంపిడిఓ మల్ రెడ్డి, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, రాజారెడ్డి, కాంట్రాక్టర్ చలమా రెడ్డి, విశ్వనాథ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, బిసి నాయకుడు ఈశ్వరయ్య, చెన్నకృష్ణ, రామిరెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా విద్యార్థి సంఘ అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్, మాజీ ఎంపిటిసి చంద్రయ్య, మహేశ్వర రెడ్డి, పండరీ నాథ్ రెడ్డి, కో ఆప్షన్ ఖాదర్ బాష, పల్లెల నాగ మల్ రెడ్డి, చింతం రామచంద్రారెడ్డి, సుబ్బరా యుడు, ఎగువింటి రామయ్య, బుక్కే నరసింహులు నాయక్,వసంత రమేష్,యండపల్లె వెంకట్రామిరెడ్డి, సనావుల్లా, గపార్ వలీ రాజా, భాస్కర్ ,షేక్ రియాజ్ భాషా, మహేష్ రెడ్డి, బసిరెడ్డి నాగార్జున రెడ్డి, బసిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, రఘునాథ, పక్కిర రెడ్డి, దస్తగిరి రెడ్డి, ప్రేమ నాథరెడ్డి, అల్తాఫ్, రమణయ్య , కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు మద్దతు తెలపాలి

--- ఎమ్మెల్యే ను కలసిన ఎంఆర్‌పిఎస్ ---

విశాలాంధ్ర-పీలేరు: మహా జననేత మందకృష్ణ మాదిగ అన్నగారి ఆదేశాల మేరకు ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, పీలేరు నియోజకవర్గం ఎంఆర్పి ఎస్ కో ఇంచార్జ్ అమరాల వెంకట రమణ , వాల్మీకిపురం ఎంఈఎఫ్ నాయకులు సంగీతం రవీశ్వర ఆధ్వర్యంలో ఎం ఆర్ పిఎస్, ఎంఎస్పి నాయకులు కలికిరి మండలం మహా ల్‌లో గడపగడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నవై యస్సార్సీపి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వద్దకు వెళ్లి వినతి పత్రం ఇచ్చారు, అదేవిధంగా బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేందర్ రెడ్డి కి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వేముల వెంకటరమణకు వినతి పత్రాలు అందజేసి సెప్టెంబర్ నెల18 తేదీ నుండి 24 వ తేదీ వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మీ మద్దతు తెలపాలని, పీలేరు నియోజకవర్గ స్థాయిలో జరిగే అన్ని కుల రాజకీయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం, తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే ఎంఆర్పిఎస్ దీక్ష శిబిరానికి మీమద్దతు తెలపాలని వినతి పత్రం ఇచ్చి ఆహ్వానించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ లు మాట్లాడుతూ మీ వినతిని మా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మా మద్దతు ఎం ఆర్ పిఎస్‌కు ఎల్లవేళలా ఉంటుందని సానుకూలంగా తెలిపారు. బిజెపి కేవీ పల్లి మండల అధ్యక్షుడు రామానుజులు, ఎంఆర్పిఎస్, ఎం ఎస్ పి నాయకులు చరణ్, భాస్కర, రాజేష్, అన్నవరం, ప్రణీత్, చందు, మైనార్టీ నాయకులు ఫైరోజ్, కార్తీక్, గంగాధర, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గాలివీడులో జగనన్నను చెబుదాం

విశాలాంధ్ర-గాలివీడు: నేడు గాలివీడులో నిర్వహించనున్న జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి కలెక్టర్ గిరీషా పిఎస్ పాల్గొననున్నట్లు ఎంపిడిఓ శేఖర్ నాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలకు మెరుగైన మరియు వేగవంతమైన పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో అన్ని శాఖల అధికారుల సమక్షంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం బుధవారం మరియు శుక్రవారాలలో ఉండబోతోందని వారు ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులను తీసుకొని వాటిని పరిష్కరించేందుకు ఉద్దేశించిన స్పందన కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా మార్చేందుకు "జగనన్నకు చెబుదాం" అనే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సమాజంలోని వివిధ వర్గాల ప్రజల యొక్క అనుభవం మరియు అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత జిల్లా స్థాయిలో నిర్వ హించే "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం లాగానే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. ముందుగా సెప్టెంబర్ 8 న గాలివీడులో ఈ కార్యక్రమం జరుగు తుందని,తదుపరి సెప్టెంబర్ 13 న కె.వి పల్లి,సెప్టెంబర్ 15 పెద్ద తిప్ప సముద్రం, సెప్టెంబర్ 20 పెనగ లూరు,సెప్టెంబర్ 22 నిమ్మనపల్లి,సెప్టెంబర్ 27 నందలూరు,సెప్టెంబర్ 29 చిన్నమండెం మండలాల్లో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను పరిశీలించిన ఎంపీపీ, ఎంపీడిఓ, యంఈఓ

విశాలాంధ్ర - అట్లూరు : అట్లూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థినీలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందలేదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటు న్నారు. మన ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థినీలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందజేయాలనే ఉద్దేశ్యంతో నాడు-నేడు కింద లక్షలాది రూపా యలు ఖర్చుచేస్తున్నా మన అధికారులు పౌష్టికాహారం అందించే విషయంలో చేతి వాటం ప్రదర్శించడంతో ఈ ఆశయానికి గండి కొడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు గురువారం అట్లూరు పాఠశాలలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలను అట్లూరు ఎంపిపి కొత్తపు రమాదేవి, ఎంపీడీఓ సుజాతమ్మ, యంఈఓ విలియం రాజులు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో విద్యార్థులకు అందజేయాల్సిన ఆహార పదార్థాలలో సగం కూడా అందటం లేదని తేలింది. కస్తూర్బా గాంధీ పాఠశాలలో 249 విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా అందులోల గురువారం నాటికి 214 మంది విద్యార్థులు హాజరు కాగా ఒక్క విద్యార్థికి రోజుకు 400 గ్రాముల బియ్యం, 35 గ్రాముల కంది పప్పు, 25 గ్రాములు పెసరపప్పు, ఆదివారం నాడు 100 గ్రాములు చికెన్ చొప్పున అందజేయాల్సి ఉండగా మెనూలో ఉన్న దానిలో కేవలం 60 శాతం మాత్రమే విద్యార్థులకు అందజేస్తున్నట్లు స్పష్టమవుతుంది. విద్యార్థినీలకు మంచి ఆహారం, మంచి విద్యా అందించాలని ప్రభుత్వం సూచిస్తున్నా అట్లూరు కస్తూర్బా గాంధీ పాఠశా లలో చాలా అధ్వాన్నంగా ఉందని ఈ తనిఖీల్లో తేటతెల్లమైందని అక్కడ పనిచేస్తున్న అకౌంటెంట్ చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. అకౌంటెంట్‌ను మెనూ ప్రకారం అందాల్సిన పౌష్టికాహారంపై వివరణ కోరగా కొన్ని అడ్జస్‌మెంటులు వుంటాయని, పై అధికారుల సూచన మేరకే తాము మెనూను అందిస్తున్నామని ఆయన పేర్కొనడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా సరస్వతి అభియాన్ పీఓ, డీఈఓ, జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడి విద్యార్థులకు అందిస్తున్న మెనూ, విద్యపై ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై కూడా విచారించి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలపై పైఅధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అట్లూరు మండల ఎంపిపి ఇన్‌ఛార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, ఈశ్వర్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకే ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

విశాలాంధ్ర-రాయచోటి: గ్రామీణ ప్రాంత విద్యార్థుల లో క్రీడా ప్రతిభను గుర్తించేందుకే మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు సంబేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలుగురువారం అట్టహాసంగా ప్రారంభించారు. మండల స్థాయిలో రెండు రోజులపాటు ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలుగు తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. మండల స్థాయిలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పాఠశాల స్థాయిలో అండర్ 14, 17 విభాగాల్లో 9 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాటిలో కబడ్డీ, కోకో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, బాల్ బాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్ యోగ, అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ఉన్నాయన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, క్రీడా పోటీల కన్వీనర్లు సురేంద్ర రాజు, అమర్నాథరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు సోమశేఖర్ రెడ్డి, సునీత, హేమలత, షామీర్, ఉపాధ్యాయులు భాస్కర్, చక్రవాణి, మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామసభలు

విశాలాంధ్ర - రామాపురం : మండలంలో శుద్ధమల్ల కల్ప నాయునిచెరువు సరస్వతి పల్లి గ్రామాలలో 2022 ఏప్రిల్ ఒకటి నుంచి 2023 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పథకం కూలీలు చేసిన పనులకు సంబంధించి సోమాజిక బృందం ఆయా గ్రామ సభ సచి వాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లా డు తూ సుద్దమళ్ళ గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులు 265 పనులకు గాను 2 కోట్ల 10 లక్షల రూపాయలు పనులు జరిగాయన్నారు. గ్రామంలో మొత్తం 772 జాబ్ కార్డు ఉండగా అందులో పనిచేసిన కూలీలు 611 మంది కూలీలు పనులు చేశారన్నారు. ఈ గ్రామ ంలో ఉపాధి పనులతో పాటు హౌసింగ్ ఆర్టికల్చర్స్ చేపట్టిన పనులపై సామాజిక బృం దం రికార్డును పరిశీలించారు. అలాగే కల్ప నాయునిపల్లి గ్రామంలో 121 పనులు సంబం ధించి 70 లక్షల 29 వేలు 399 రూపాయలు ఖర్చు చేశారన్నారు. అందులో హౌసింగ్ ఆర్టిక ల్చర్ డకోటా తదితర పనులపై అధికారులు పనులను రికార్డులను తనిఖీ చేశారు .గ్రామంలో మొత్తం 500 జాబ్ కార్డు ఉండగా 408 మంది జాబ్ కార్డులు కలిగిన కూలి పనుల రికార్డు లను తనిఖీ బృందం పరిశీలించారు. పనులు సంబంధించిన రికార్డులను ఆయా గ్రామ సచివాల యాల్లో ఉపాధి కూలీలతో సమావేశం అయ్యి సామాజిక బృందం వారు రికార్డులను తనిఖీపరిశీలించారు. ఈకార్యక్రమంలోఎంఈఓచక్రనాయక్‌డిఆర్‌పిలు.నూతన్‌పవన్‌కుమార్.శ్రీని వాసులు.రామ్మోహన్.టీఏలురమణారెడ్డి.బాబు. ఫీల్డ్ సిబ్బంది. ఉపాధి కూలీలు పాల్గొన్నారు

తమిళనాడు మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: సనాతన ధర్మం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తమిళనాడు క్రీడా శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మను గురువారం శివాలయం సమీపంలోని శ్రీకృ ష్ణదేవరా యలు కాంస్య విగ్రహం వద్ద బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా హర్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో వినూత్న శైలిలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ శ్రీనివాసులు మాట్లా డుతూ భారత రాజ్యాంగ పై ప్రమాణం చేసిన తమిళనాడు క్రీడా శాఖ మంత్రి ఉద యనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని దోమల నివారణ చర్యలతో పోల్చడం హెయమైనదని మండి పడ్డారు .హిందువుల మనోభావాలను దెబ్బ తీసేలా ఇండియా కూటమిలోని నేతలు వ్యాఖ్యా నిస్తున్నారని తీవ్రంగా విరుచుకుప డ్డారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ధూర్జటి యోగేశ్వర శర్మ, పోకల త్రివిక్రమ్, సుగవాసి మల్లికార్జున, ఊటుకూరు చలపతి,బత్తల సుబ్రమణ్యం, విటి చంగల్ రెడ్డి, జోగినేని సుబ్బారావు, ఆయపాటి గౌరీ కుమార్,చంద్రప్యాన్సీ శీను,తోట లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతి గృహాలలో బెడ్‌షీట్లు పంపిణీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలో ఉన్న ప్రభుత్వ సాంఘీకసంక్షేమ బాలికల వసతి గృహం-2లో ప్రభుత్వం ప్ర వేశపెట్టిన బెడ్‌షీట్లు, కొన్ని మెటీరియల్లు వసతి గృహం అధికారి విజయమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సంధర్భ ంగా ఆమె మాట్లా డుతూ విధ్యార్దులకు నాణ్యమైన భోజనాలు మెనూప్రకారం అందిస్తున్నామని అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి మెటీరియల్ విధ్యార్దులకు అందచేయడం జరుగుతుం దన్నారు. ప్రతి విధ్యార్ధి క్రమశిక్షణతో మెలగాలని చక్కగా చదువుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి సిబ్బందిపాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలు

విశాలాంధ్ర - సంబేపల్లి : సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు గురువారం ఉదయం అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. మండల స్థాయిలో రెండు రోజులపాటు నిర్వహిం చను న్న ఈ క్రీడా పోటీలను ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలుగు తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడ తాయన్నారు. మండల స్థాయిలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పాఠశాల స్థాయిలో అండర్ 14, 17 విభాగాల్లో 9 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. వాటిలో కబడ్డీ, కోకో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికా యిట్, బాల్ బాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్ యోగ, అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ఉన్నాయన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, క్రీడా పోటీల కన్వీనర్లు సురేంద్రరాజు, అమర్నాథరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు సోమశేఖర్ రెడ్డి, సునీత, హేమలత, షామీర్, ఉపాధ్యాయులు భాస్కర్, చక్రవాణి, మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.

జీ-20 సదస్సుతో 160 విమానాల రద్దు

అతిథులకు విమానాశ్రయాల్లో ఏర్పాట్లు

న్యూదిల్లీ: జీ-20 సదస్సు ప్రభావం దిల్లీకి వచ్చిపోయే దేశీయ విమాన సర్వీసులపై పడింది. దిల్లీ నుంచి రాకపోకలు సాగించే దాదాపు 160 దేశీయ విమాన సర్వీసులు రద్దు కానున్నట్లు దిల్లీ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ ప్రతినిధి వెల్లడించారు. దిల్లీ నుంచి బయల్దేరే 80 విమానాలు, వచ్చే మరో 80 విమానాలు రానున్న మూడు రోజులు రద్దు చేస్తున్నట్లు చెప్పారు. జీ-20 సదస్సు కారణంగా రానున్న మూడు రోజుల్లో విధించిన ట్రాఫిక్ నిబంధనలతో ఈ పరిస్థితి తలెత్తిందని పేర్కొన్నారు. ఈ సదస్సు కోసం విమానాశ్రయంలో అన్ని రకాల పరికరాలు, పార్కింగ్ సౌకర్యాలు సిద్ధంగా ఉంచామని ఆ ప్రతినిధి వివరించారు. ఇప్పటి వరకు తమ అంచనాల మేరకు మూడు రోజుల్లో రాకపోకలు సాగించే 160 దేశీయ విమానాలు రద్దవుతాయని, సాధారణంగా ఎయిర్ పోర్టు నిర్వహించే దేశీయ సర్వీసుల ఆపరేషన్లలో ఇవి 6 శాతానికి సమానమన్నారు. ఆంక్షల కారణంగా అంతర్జాతీయ సర్వీసుల్లో ఎటువంటి ఇబ్బందులు లేవని, ప్రయాణికుల అసౌకర్యాన్ని వీలైనంత తగ్గించేందుకు విమానయాన సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని ఆ ప్రతినిధి పేర్కొన్నారు. మరోవైపు విమానయాన సంస్థలు కూడా ప్రయాణికులకు అసౌకర్యం తగ్గించేందుకు చర్యలు చేపట్టాయి. విస్తారా, ఎయిర్ ఇండియా సంస్థలు తాము ఎంపిక చేసిన, రీషెడ్యూల్ అయిన విమాన సర్వీసుల బుకింగులను వినియోగదారులు ఒకసారి మార్చుకొనేందుకు వీలుగా అదనపు చార్జీలను తొలగించాయి. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రకటించాయి. ఇక సెప్టెంబర్ 8-11 మధ్యలో విమాన ప్రయాణాల సమయంలో సర్వీసుల స్టేటస్‌లను జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని విస్తారా సూచించింది. ఎయిర్ ఇండియా కూడా ప్రయాణాలను మార్చుకొన్న వినియోగదారులకు ఒకసారికి అదనపు చార్జీలను రద్దు చేసింది. మరోవైపు జీ-20 కారణంగా ఉన్న ట్రాఫిక్ నిబంధనలను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు తొందరగా బయల్దేరి విమానాశ్రయానికి చేరుకోవాలని స్పైస్‌జెట్ సూచించింది. చెక్-ఇన్ కౌంటర్లను ప్రయాణానికి గంట ముందే మూసివేస్తామని వెల్లడించింది.

అతిథులకు విమానాశ్రయంలో ఏర్పాట్లు

జీ-20 సదస్సుకు హాజరయ్యే ప్రపంచ దేశాల అధినేతల కోసం దిల్లీ ఎయిర్ పోర్టు ఏర్పాట్లు పూర్తి చేసింది. వాయుసేన వీటిల్లో భాగస్వామి అయింది. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు, బ్రిటన్, కెనడా ప్రధానులు సహా మొత్తం 70 మంది వీవీఐపీ విమానాలు పాలం టెక్నికల్ ఎయిర్‌పోర్టులో దిగనున్నాయి. ఎయిర్‌ఫోర్స్ వన్ సహా కొన్ని విమానాలను పాలం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో పార్క్ చేయనున్నారు. దీంతోపాటు అత్యవసర పరిస్థితుల కోసం లక్నో, జైపూర్, ఇండోర్, అమృత్‌సర్‌లోని నాలుగు రిజర్వు ఎయిర్‌పోర్టులను సిద్ధంగా ఉంచారు. ప్రస్తుతం దిల్లీ ఎయిర్ పోర్టులో 220 పార్కింగ్ స్టాండ్‌లు ఉన్నాయి. విమానాల రద్దీ పెరగడంతో ఇవి చాలే పరిస్థితి కనిపించడం లేదు. దీనికి తోడు గోఫస్ట్ దివాలాతో ఆ సంస్థకు చెందిన 50 విమానాలు ఇప్పటికే పార్కింగ్‌లో ఉండిపోయాయి. దీంతో నిర్దేశిత తేదీల్లో ఈ విమానాశ్రయంలో ఛార్టర్డ్, బిజినెస్ జెట్‌ల ల్యాండింగ్, టేకాఫ్‌లను అనుమతించకూడదని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఎయిర్ ఆర్మీ ట్రాఫిక్ కంట్రోల్ మార్గదర్శకాలు జారీ చేశాయి. జీ-20 సదస్సు నిర్వహించే తేదీల్లో సఫ్దర్‌గంజ్ ఎయిర్‌పోర్టును మూసివేస్తున్నారు.

సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించొద్దు

మంత్రులకు మోదీ ఆదేశం

న్యూదిల్లీ: సనాతన ధర్మంపై కొంతమంది చేస్తున్న వ్యాఖ్యలకు దీటుగా సమాధానం చెప్పాలని ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులను ఆదేశించారు. చరిత్ర లోతుల్లోకి వెళ్లవద్దని, రాజ్యాంగం ప్రకారం వాస్తవాలకు మాత్రమే కట్టుబడి ఉండాలని చెప్పుకొచ్చారు. ఈ అంశంలో ప్రస్తుత, సమకాలీన పరిస్థితి గురించి మాత్రమే మాట్లాడాలని స్పష్టం చేశారు. ఈ నెల 9, 10 తేదీల్లో జీ20 సమావేశాల నేపథ్యంలో మోదీ బుధవారం కేంద్ర కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఇటీవల తమిళనాడు మంత్రి, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని సమూలంగా నిర్మూలించాలంటూ చేసిన వ్యాఖ్యలను మోదీ ప్రస్తావించారు. ఇటువంటి వ్యాఖ్యలకు సరైన రీతిలో సమాధానం చెప్పాలని మంత్రులను ఆదేశించారు. ఇండియా వర్సెస్ భారత్ వివాదంపై వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు. ఈ అంశంపై అధీకృత వ్యక్తులు మాత్రమే మాట్లాడాలని తెలిపారు. 'సనాతన ధర్మ నిర్మూలన' పేరుతో తమిళనాడు అభ్యుదయ రచయితలు, కళాకారుల సంఘం చెన్నైలో గతవారం ఓ సమావేశం నిర్వహించింది. ఉదయనిధి స్టాలిన్ ఆ సమావేశంలో మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియా, కరోనా వంటి రోగాలతో పోల్చారు. వీటిని కేవలం వ్యతిరేకించలేమని, అంతం చేయాలని, నిర్మూలించాలని, అదేవిధంగా సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని అన్నారు. దీనిపై వివాదం చెలరేగినా ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోలేదు. మరోవైపు కర్నాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే కూడా ఉదయనిధి స్టాలిన్‌కు మద్దతిచ్చారు. సమానత్వాన్ని ప్రోత్సహించని ఏ మతమైనా, మానవుడిగా హుందాగా జీవించేందుకు భరోసానివ్వని ఏ మతమైనా, తన దృష్టిలో మతం కాదని చెప్పారు.

దళితురాలి వంట తినం

- కరూర్ స్కూలు పిల్లల మంకుపట్టు
- కలెక్టర్ జోక్యంతో సద్దుమణిగిన వివాదం
- వివక్ష చూపితే చర్యలు తప్పవని తల్లిదండ్రులకు హెచ్చరిక

చెన్నై: దేశం పురోగతి సాధిస్తూ ముందుకెళుతున్నప్పటికీ సమాజంలో నిమ్నకులాలపై వివక్ష మాత్రం కొనసాగుతూనే ఉంది. పిల్లలను సైతం కులరక్కసి ఆవహిస్తోంది. దాంతో ఆధునిక సమాజంలోనూ వెనుకుబాటుతనం తప్పడంలేదు. తాజాగా ఓ దళిత వంటమనిషి వండిన ఆహారాన్ని తినమంటూ తమిళనాడు, కరూర్ జిల్లా, అరవకురిచి సమీపంలోని వెలంచెట్టియూర్ గ్రామంలోని పంచాయతీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంకు పట్టుపట్టారు. బడిలో పిల్లలకు అల్పాహారాన్ని ప్రభుత్వ నియమిత దళిత వంట మనిషి వడ్డించగా ఆ ఆహారాన్ని ముట్టేది లేదని స్కూల్లోని సగం మందికిపైగా పిల్లలు తేల్చిచెప్పారు. బాధిత వంట మనిషి సుమతి ఎస్సీ. బీసీ వర్గీయులు తమ పిల్లలను బడికి పంపడం లేదు. ఒకవేళ పంపినా సుమతి చేతి వంటను తినకుండా చేస్తున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ టి.ప్రభుశంకర్ ఆ స్కూలుకు వెళ్లారు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చే ఉద్దేశంతో బాధితురాలికి సంఘీభావం తెలిపేందుకు బడికి వెళ్లి సుమతి చేతి వంటను తిన్నారు. సుమతి వండినవి తినమన్న పిల్లల తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడారు. వివక్ష చూపితే చర్యలు తప్పబోవని వారిని హెచ్చరించారు. సుమతి చేతి వంట తినకూడదని గ్రామంలోని మూడుకుపైగా బీసీ వర్గాల వారు నిర్ణయించారు. ఆమెను బహిష్కరించాలని తీర్మానించారు. అయితే కలెక్టర్ జోక్యంతో వివాదం సద్దుమణిగింది. కలెక్టర్‌తో మాట్లాడిన తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపేందుకు, అల్పాహారం తిననిచ్చేందుకు ఒప్పుకున్నారు. ఒకరు మాత్రం అలా కుదరదని ఖరాఖండీగా చెప్పారు. దీంతో ఆయనను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి సదరు మహిళపై వివక్ష చూపితే ఎస్సీ, ఎస్టీ దురాగతాల చట్టం కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన తర్వాత విడిచిపెట్టారు. పరిస్థితుల్లో మార్పు రాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా యంత్రాంగం హెచ్చరికలు జారీచేసింది. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు పిల్లలకు పాఠశాలల్లో ఉచితంగా ఉదయం అల్పాహారాన్ని అందించే పథకాన్ని సీఎం స్టాలిన్ ఆగస్టు 25న ప్రారంభించారు. ఈ పథకం కోసం రూ.404.41కోట్లను కేటాయించగా, తద్వార రాష్ట్రవ్యాప్తంగా 17లక్షల మంది పిల్లలకు లబ్ధి చేకూరుతోంది.

ప్రజలకు మేలు జరగని పేరు మార్పు ఎందుకు?

కర్నాటక డిప్యూటీ సీఎం శివకుమార్



బెంగళూరు: దేశం పేరును 'ఇండియా' నుంచి 'భారత్'గా మార్చడం వల్ల ప్రజలకు ఎటువంటి మేలు జరగదని... అటువంటప్పుడు దీనివల్ల ప్రయోజనం ఏమిటని కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రశ్నించారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం... ప్రజలకిచ్చిన వాగ్దానాలలో ఏది నెరవేర్చిందని డీకే ప్రశ్నించారు. "దేశాన్ని మార్చడం, పేరు మార్చడం ముఖ్యం కాదు. భారతదేశంలో మార్పు రావాలి. వారు 'భారత్' అని పిలుస్తున్నారు... ఆ భారత్‌లో కొంత మార్పు రావాలి" అని శివకుమార్ అన్నారు. 'పేరు మార్చడం వల్ల నీకు ఏం వస్తుంది? మీ జీవన స్థితిలో ఏమైనా మార్పు వచ్చిందా? మీ ఆదాయం రెట్టింపు అయిందా? మీ జీవితంలో ఏదైనా అభివృద్ధి ఉందా? నీకు ఉద్యోగం వచ్చిందా? మీ బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు జమ అయ్యాయా?' చెప్పాలని డీకే కోరారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన సూచించారు. ఉద్యోగాలు కల్పించడం, ద్రవ్యోల్బణం నియంత్రణ, బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు జమ చేయడం వంటి వాటిలో ఏ ఒక్కటీ మోదీ సర్కారు నెరవేర్చలేదని పేర్కొన్నారు. పేర్లను మార్చడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని, ముందు ప్రవర్తన, ఆలోచనలు మార్చుకోవాలని శివకుమార్ హితవు పలికారు. 'మేం ప్రవేశపెట్టిన విద్యాహక్కు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, రైతుకు భూమి, ఆహార భద్రత చట్టం వంటి ప్రజలకు మేలు చేసే చట్టాలను తీసుకురానివ్వండి. అప్పుడే మేము కొత్త పేరుని అంగీకరిస్తాము' అని శివకుమార్ అన్నారు.

'ఇండియా' కూటమిని 'భారత్' అని మారిస్తే...

- అప్పుడు కేంద్రం 'పేర్లు మార్చే వికృత ఆట' ఆపొచ్చు
- కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్

న్యూదిల్లీ : ఇండియా-భారత్ పేర్ల వివాదంపై కాంగ్రెస్ నేత శశి థరూర్ బుధవారం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష కూటమి తమను 'అలయన్స్ ఫర్ బెటర్‌మెంట్, హార్మొనీ, రెస్పాన్సిబుల్ అడ్వాన్స్‌మెంట్ ఫర్ టుమారో (భారత్)' అని పిలుచుకోవచ్చు. అప్పుడు అధికారపక్షం బీజేపీ 'పేర్లు మార్చే వికృత ఆటను ఆపవచ్చు' అని ఆయన అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జి-20 నేతలకు విందు ఆహ్వానాల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని పేర్కొన్న తర్వాత మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మంగళవారం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. ఇండియాను వదిలివేసి, దేశం పేరుగా భారత్‌గా ఉండాలని కేంద్రం యోచిస్తోంది. 'ఎక్స్'లో ఒక పోస్ట్‌లో, థరూర్ ఇలా అన్నారు. 'మేము మా 'ఇండియా' కూటమిని 'అలయన్స్ ఫర్ బెటర్‌మెంట్, హార్మొనీ, రెస్పాన్సిబుల్ అడ్వాన్స్‌మెంట్ ఫర్ టుమారో (భారత్)' అని పిలుస్తాము. అప్పుడు అధికార పార్టీ పేర్లను మార్చే ఈ క్రూరమైన ఆటను ఆపవచ్చు' అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 'భారత జాతీయ సమ్మిళిత అభివృద్ధి కూటమి (ఇండియా) లో భాగంగా ఉంది. కాగా, అంతకుముందు ఇండియా అంటే భారత్, భారత్ అంటే ఇండియా అని ఉన్నందున దీనిని ప్రత్యేకంగా చూడాల్సిన పని లేదని, దీనికోసం తీర్మానం చేయవలసిన అవసరం లేదని శశిథరూర్ అన్నారు. 'భారత్‌గా పిలిచేందుకు రాజ్యాంగపరంగా ఎలాంటి అభ్యంతరం లేదు. దేశానికి ఉన్న రెండు అధికారిక నామాల్లో అదీ ఒకటి. అయితే శతాబ్దాలుగా లెక్కలేనంత బ్రాండ్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న ఇండియా పేరును పూర్తిగా విస్మరించేంత తెలివి తక్కువగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని నేను అనుకోవడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా చారిత్రకంగా గుర్తింపు పొందిన పేరును వదులుకోవడానికి బదులు రెండు పేర్లను కొనసాగించడం మేలు' అని పేర్కొన్నారు. పాకిస్తాన్ వ్యవస్థాపకుడు మొహమ్మద్ అలీ జిన్నా 'భారతదేశం' పేరుపై అభ్యంతరం వ్యక్తం చేశారని, ఎందుకంటే అది 'మన దేశం బ్రిటిష్ రాజ్‌కు వారసుడు రాజ్యంగా ఉంది. పాకిస్తాన్ విడిపోతున్న రాజ్యంగా ఉందని పేర్కొన్నారు. మరోవైపు, మంగళవారం కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ మాట్లాడుతూ 'మిస్టర్ మోదీ చరిత్రను వక్రీకరించడం, భారతదేశాన్ని విభజించడం కొనసాగించవచ్చు. అది భారత్, ఇది రాష్ట్రాల యూనియన్. కానీ మేము అడ్డుకోలేము. అన్ని తరువాత, ఏమిటి భారతదేశం (కూటమి) పార్టీల లక్ష్యం? ఇది భారత్-సామరస్యం, సామరస్యం, సయోధ్య, విశ్వాసం తీసుకురావాలి. జుడేగా భారత్. జీతేగా ఇండియా!" అని పేర్కొన్నారు.

దిల్లీ వదిలి వెళ్లొద్దు

జీ20 కోసం మంత్రులకు ప్రధాని మార్గదర్శకాలు

న్యూదిల్లీ: జీ20 సమావేశాలను భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. దేశ రాజధానిలో జరగబోయే శిఖరాగ్ర సదస్సు కోసం దిల్లీలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. రెండు రోజుల సదస్సు కోసం విచ్చేసే విదేశీ ప్రతినిధులు, దేశాధినేతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని మంత్రులకు ప్రధాని మార్గదర్శకాలు జారీచేశారు. దిల్లీని వదిలి వెళ్లొద్దని, జీ20 సమావేశ మందిరాలకు వెళ్లేందుకు అధికారిక వాహనాలకు బదులు షటల్ సర్వీస్‌ను వినియోగించాలని సూచించారు. జీ20 ఇండియా యాప్‌ను ప్రతి ఒక్కరు డౌన్‌లోడ్ చేసుకొని, అందులోని అనువాద సేవలను విదేశీ ప్రతినిధులతో సంభాషణలప్పుడు వాడుకోవాలని చెప్పారు. కేంద్ర మంత్రిమండలి సమావేశమప్పుడు ప్రధాని ఈ మేరకు సూచనలు చేసినట్లు అధికారులు బుధవారం వెల్లడించారు. జీ20 దేశాలతో పాటు భారతీయ భాషలన్నింటిని ఈ యాప్‌లో అనువదించవచ్చు. కాగా, 40 దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంఘాల ప్రతినిధులు ఈనెల 9,10 తేదీల్లో జరగబోయే జీ20 సమావేశాల్లో పాల్గొనున్నారు. ప్రోటోకాల్ గురించి మంత్రులకు విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా వివరించారు. విదేశాల నుంచి వచ్చే వారిని మంత్రులు విమానాశ్రయాలకు వెళ్లి స్వాగతం పలకాల్సి ఉంటుందన్నారు. కేబినెట్ భేటీకి ముందు అనధికారికంగా గంటపాటు జరిపిన చర్చల్లో జీ20 వేళ ఏమేమీ చేయాలి, ఎలా నడుచుకోవాలి, దేశ ప్రతిష్ఠతను పెంచుకోవాలన్న విషయాలను మంత్రులకు సూచించినట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలావుంటే, మంగళవారం దిల్లీకి చేరుకున్న నైజీరియా అధ్యక్షుడు టినుబూకు కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ఎస్పీఎస్ సింగ్ బాఘెల్ స్వాగతం పలికారు.

చట్ట ప్రకారం చర్యలకు సిద్ధం

ఒక దేశం, ఒకే ఎన్నికపై సీఈసీ

భోపాల్: ఒక దేశం ఒకే ఎన్నికకు సంబంధించి చట్టపరమైన నిబంధనలను అనుసరిస్తూ ముందుకు వెళ్లేందుకు సిద్ధమేనని భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) తెలిపింది. రాజ్యాంగంతోపాటు ప్రజాప్రతినిధుల చట్టంలోని నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకునేందుకు ఈసీఐ సిద్ధంగా ఉందని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ బుధవారం వెల్లడించారు. నవంబరులో మధ్యప్రదేశ్‌లో ఎన్నికలు జరగనుండటంతో ఆ రాష్ట్రంలోని ఎన్నికల ఏర్పాటపై రాజకీయ పార్టీలు, అధికారులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలతో సమావేశాలు నిర్వహించేందుకు కుమార్ సహా ఈసీఐ ఉన్నతాధికారుల బృందం భోపాల్ వెళ్లింది. ఈ సందర్భంగా కుమార్ విలేకరులతో మాట్లాడుతూ మధ్యప్రదేశ్ ఓటర్ల తుది జాబితాను అక్టోబరు 5న వెలువరిస్తామని, బీజేపీ పాలిత రాష్ట్రంలో 5.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఒక దేశం, ఒకే ఎన్నికపై ప్రశ్నకు స్పందిస్తూ 'చట్టపర నిబంధనల ప్రకారం కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పార్లమెంటు మొదటిసారి సమావేశమైన రోజు నుంచి ఐదేళ్ల వరకు ఎన్నికల నిర్వహణకు ఈసీఐకు సమయం ఉంటుంది. ఆ గడువు ముగియడానికి ఆరు నెలల ముందు సార్వత్రిక ఎన్నికలను ఈసీఐ ప్రకటించవచ్చు. అసెంబ్లీ ఎన్నికలకూ ఇవే నిబంధనలు వర్తిస్తాయ'ని సీఈసీ వెల్లడించారు. జమిలి ఎన్నికల అమలునకు సాధ్యాసాధ్యాల పరిశీలన కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఎనిమిది సభ్యులతో కమిటీని కేంద్రం ఇటీవల ఏర్పాటు చేసిన విషయం విదితమే. అదే సమయంలో ఈ-ఓటింగ్ గురించి సీఈసీ మాట్లాడుతూ హాకింగ్ ముప్పు ఉండటం వల్ల ఈ ప్రక్రియకు మరింత సమయం పడుతుందని చెప్పారు. దీనికి సాంకేతికత కాదు నెట్వర్క్ లేకపోవడం సమస్యగా ఉందని అన్నారు. ఎన్నికల వేళ ఆన్‌లైన్ లావాదేవీల దుర్వినియోగాన్ని నివారించేందుకు అనుమానస్పదంగా లేక పెద్ద మొత్తాల్లో జరిగే లావాదేవీలపై నిఘా ఉంచాలని ఆర్థిక సంస్థలకు సూచించినట్లు మరో ప్రశ్నకు సీఈసీ సమాధానం చెప్పారు.

యూరప్ పర్యటనకు రాహుల్

న్యూదిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యూరోపు దేశాల పర్యటనకు వెళ్లారు. అక్కడ ఆయన న్యాయవాదులు, విద్యార్థులు, భారతీయ మూలాలుగల ప్రజలతో సమావేశాలు నిర్వహించనున్నారు. దేశ రాజధానిలో ఓ వైపు జీ20 సదస్సు జరుగుతున్న సమయంలో ఆయన విదేశాలకు వెళ్లారు. తిరిగి ఆయన ఈ సదస్సు ముగిసిన మర్నాడు స్వదేశానికి వస్తారు. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా ఈ వివరాలను వెల్లడించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం... రాహుల్ గురువారం బ్రసెల్స్‌లో యూరోపియన్ యూనియన్ న్యాయవాదులతో సమావేశమవుతారు. అదేవిధంగా ది హేగ్‌లో కూడా ఆయన న్యాయవాదులతో సమావేశమవుతారు. ఆయన శుక్రవారం పారిస్ నగరంలో ఓ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడతారు. ఆయన ఈ నెల 9న పారిస్‌లో ఫ్రాన్స్ లేబర్ యూనియన్ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ఆయన నార్వేకు వెళ్తారు. ఈ నెల 10న ఓస్లో నగరంలో డయాస్పోరా కార్యక్రమంలో ప్రసంగించనున్నారు. ఈ నెల 11 తిరిగి స్వదేశానికి వచ్చే అవకాశం ఉంది. ఇక జీ20 సదస్సు న్యూదిల్లీలో ఈ నెల 9, 10 తేదీల్లో జరుగుతుంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సహా దాదాపు 30 దేశాలకు చెందిన అగ్ర నేతలు ఈ సమావేశాల్లో పాల్గొంటారు.

ప్రధాని భద్రతా బృందం ఎస్పీజీ చీఫ్ మృతి

న్యూదిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ భద్రతను పర్యవేక్షించే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సిన్హా కన్నుమూశారు. 61 ఏళ్ల సిన్హా కొన్ని నెలలుగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో గురుగ్రామ్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచినట్లు సీనియర్ అధికారులు వెల్లడించారు. కేరళ కేడర్ నుంచి 1987 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన సిన్హా 2016లో ఎస్పీజీ అధినేత బాధ్యతలు చేపట్టారు. ఇటీవలే ఆయన పదవీకాలాన్ని మరో ఏడాది పొడిగించారు. గతంలో ఆయన కేరళ పోలీసు విభాగంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. డీసీపీ, పోలీసు కమిషనర్, రేంజ్ ఐజీ, ఇంటెలిజెన్స్ ఐజీ, అడ్మినిస్ట్రేషన్ ఐజీగా పనిచేశారు. 1984లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హత్య నేపథ్యంలో ప్రధానులు, వారి కుటుంబాల భద్రత కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆనాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే 1985లో ఎస్పీజీ ఏర్పాటైంది. ప్రస్తుత, మాజీ ప్రధానులు, వారి సమీప కుటుంబసభ్యుల భద్రతను ఈ బృందం పర్యవేక్షిస్తుంది. ఆ తర్వాత దీనిలో మార్పులు చేశారు. ప్రస్తుతం కేవలం పదవిలో ఉన్న ప్రధాని, ఆయన కుటుంబసభ్యులకు మాత్రమే ఈ భద్రత లభిస్తుంది.

ఉదయనిధి, ప్రియాంక్ ఖర్గేపై కేసు నమోదు

లక్నో: సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని చెప్పిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై తాజాగా ఉత్తరప్రదేశ్‌లో మరో కేసు నమోదైంది. ఉదయనిధితో పాటు ఆయనకు మద్దతు ఇచ్చినందుకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గేపైనా ఎఫ్ఐఆర్ నమోదైంది. సనాతన ధర్మంపై ఉదయనిధి చేసిన వ్యాఖ్యల కారణంగా తమ మనోభావాలు దెబ్బతిన్నాయని హర్ష గుప్తా, రామ్‌సింగ్ లోధి అనే ఇద్దరు న్యాయవాదులు రాంపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదే అంశంపై బెంగళూరు దక్షిణ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఎస్ఆర్ రమేశ్ ఫిర్యాదు మేరకు బనశంకరి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. తమిళనాడులోని ఒక కార్యక్రమానికి హాజరైన ఉదయనిధి స్టాలిన్ వేదికపై సనాతన ధర్మాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయన వ్యాఖ్యలపై భాజపా శ్రేణులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు.

మతమార్పిడులపై వ్యాజ్యం కొట్టివేసిన సుప్రీం



న్యూదిల్లీ : దేశంలో జరుగుతున్న మోసపూరిత మత మార్పిడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించాలంటూ దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు సుప్రీంకోర్టు బుధవారం నిరాకరించింది. 'ఈ గుట్టలోకి కోర్టు ఎందుకు ప్రవేశించాలి?' కోర్టు ప్రభుత్వానికి మాండమస్ రిట్ ఎలా జారీ చేస్తుంది' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జె.బి.పార్దీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం పేర్కొంది. కర్నాటకకు చెందిన వ్యాజ్యం దాఖలు చేసిన జెరోమ్ ఆంటో తరపు న్యాయవాది మాట్లాడుతూ హిందువులు, మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని వారిని 'మోసంగా' మతమార్పిడులకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ, 'ఏదైనా ప్రత్యక్ష సవాలు ఉంటే, ఎవరైనా వేధింపులకు గురవుతారు. అప్పుడు మనం వినోదం పొందవచ్చు' అని పేర్కొంటూ వ్యాజ్యాన్ని కొట్టివేసింది. 'ఇది ఎలాంటి వ్యాజ్యం. ఒక సాధనంగా వ్యాజ్యం మారింది. ప్రతి ఒక్కరూ ఇలాంటి పిటిషన్లతో వస్తున్నారు' అని పేర్కొంది. ఈ రకమైన ఫిర్యాదుతో పిటిషనర్ ఎక్కడికి వెళ్లాలనే దానిపై వాదించినప్పుడు, 'మేము సలహా అధికార పరిధిలో లేము. వాజ్యం కొట్టివేస్తున్నాం' అని ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయవాది భారతి త్యాగి ద్వారా దాఖలు చేసిన వ్యాజ్యం, కేంద్రం, అన్ని రాష్ట్రాలను పక్షాలుగా చేసి మత మార్పిడిని అరికట్టడానికి అత్యున్నత న్యాయస్థానాన్ని ఆదేశించాలని కోరింది. 'మోసపూరిత మత మార్పిడి, బెదిరింపుల ద్వారా మత మార్పిడి, బహుమతులు, నగదు ప్రయోజనాల ద్వారా మోసపూరితంగా ప్రలోభపెట్టడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), 21 (జీవిత, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ), 25 (మతాన్ని ఆచరించే, ప్రచారం చేసే స్వేచ్ఛ) ప్రకారం నేరం. అలాంటి మార్పిడులను నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్రానికి, రాష్ట్రాలకు దిశానిర్దేశం చేయాలి' అని కూడా కోరింది. 'ప్రత్యామ్నాయంగా, ఆర్టికల్స్ 14, 21, 25 స్ఫూర్తితో మూడు నెలల్లోగా 'మోసపూరిత మత మార్పిడి'ని నియంత్రించడానికి ఒక నివేదికతో పాటు బిల్లును సిద్ధం చేయమని భారత న్యాయ కమిషన్‌ను కోర్టు ఆదేశించాలి' అని కూడా కోరింది.

క్షీణిస్తున్న కుటుంబ వ్యవస్థ: మోహన్ భగవత్

నాగపూర్: ప్రపంచ వ్యాప్తంగా కుటుంబ వ్యవస్థ రోజురోజుకీ క్షీణిస్తోందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధ్యక్షుడు మోహన్ భగవత్ అన్నారు. మహారాష్ట్రలోని నాగపూర్ వేదికగా జరిగిన సమావేశంలో సీనియర్ సిటిజన్‌లను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కుటుంబ వ్యవస్థ గురించి ఆయన ప్రస్తావిస్తూ ప్రపంచ వ్యాప్తంగా కుటుంబ వ్యవస్థ క్షీణిస్తోందని, అయితే భారత్ మాత్రం ఆ సంక్షోభం నుంచి తప్పించుకుందని చెప్పారు. మన దేశం సత్యం అనే పునాదిపై ఉండడమే అందుకు కారణమని, అయితే, కొందరు మాత్రం మన సంస్కృతిని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొందరు స్వార్థపరులు తమ ప్రాపంచిక సుఖాలు నెరవేర్చుకోవాలని కోరుకుంటున్నారని, అందుకు పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు యత్నిస్తున్నారని, సాంస్కృతిక మార్క్సిజం పేరిట తమ స్వార్థపూరిత సిద్ధాంతాలను సమర్థించుకుంటున్నారని ఎదురుదాడి చేశారు. దీని ప్రభావం మన దేశం సహా ఇతర దేశాలపైనా ఉందన్నారు. అయితే భారత్ సత్యం అనే పునాదిపై ఉందని, మన మూలాలు ఎంతో దృఢమైనవని, దీని కారణంగా ఆ విపత్తు నుంచి బయటపడగలిగిందని భగవత్ చెప్పుకొచ్చారు.

విశాలాంధ్ర హైదరాబాద్

ఇద్దరు యువతుల ఆత్మహత్య

విశాలాంధ్ర - హైదరాబాద్ : వాట్సాప్ డీపీలో ఉన్న ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆ ఫోటోలను ఇన్‌స్టాలో వైరల్ చేయడంతో ఇద్దరు యువతుల ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల ప్రకారం నల్గొండ జిల్లాలో మంగళవారం ఆత్మహత్యకు యత్నించిన ఇద్దరు యువతులు బుధవారం ప్రాణాలు కోల్పోయారు. కొంతమంది ఆకతాయిలు తమ వాట్సాప్ డీపీలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో పెట్టారనే మనస్తాపంతో నల్గొండలోని రాజీవ్ పార్కులో మంగళవారం ఇద్దరు యువతులు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. అనంతరం పార్కు గేటు బయట ఉన్న ఓ చెట్టు కిందకు వచ్చి పడిపోయారు. యువతులను గమనించిన స్థానికులు యువతులిద్దరిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఆ ఇద్దరు మృతి చెందారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

నేటి నుంచి హోంగార్డుల విధుల బహిష్కరణ

విశాలాంధ్ర - హైదరాబాద్ : విధుల బహిష్కరణకు హోంగార్డుల జేఏసీ పిలుపునిచ్చింది. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం హోంగార్డ్ జాక్ పిలుపునిచ్చింది. మరోవైపు హోంగార్డ్ రవీందర్‌కు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో హోంగార్డులంతా ఉస్మానియా ఆస్పత్రికి రావాలని జేఏసీ పిలుపునిచ్చింది. దీంతో పెద్దఎత్తున్న హోంగార్డులు ఉస్మానియా ఆస్పత్రి వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా హోంగార్డు జేఏసీ సభ్యులు నారాయణ మాట్లాడుతూ హోంగార్డ్ రవీందర్ ఆత్మహత్యాయత్నంపై వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. రవీందర్ బ్రతకడం చాలా కష్టమన్నారు. రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా హోంగార్డుల విధులు బహిష్కరణకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. హోంగార్డులను వెంటనే పర్మినెంట్ చేయాలని సకాలంలో హోంగార్డులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. తమ డిమాండ్లు పరిష్కరించేంత వరకు విధులు బహిష్కరిస్తామన్నారు. గురువారం నుంచి హోంగార్డులు ఎవ్వరు విధుల్లో ఉండకూడదని నారాయణ తెలిపారు.

సాధనతోనే సాధించగలం: కలెక్టర్

విశాలాంధ్ర, హైదరాబాద్ : ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్న సివిల్ సర్వీస్ మెయిన్స్ పరీక్షకు హాజరుకానున్న అభ్యర్థులతో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖాముఖిగా ముచ్చటించారు. బుధవారం బంజారాహిల్స్ లోని టి.ఎస్.పి.ఎస్సి స్టడీ సర్కిల్‌లో సివిల్ సర్వీస్ మెయిన్స్ పరీక్షకు హాజరుకానున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన సలహాలు సూచనలు అందజేశారు. రెండు, మూడు సార్లు పరీక్ష రాసిన ర్యాంక్ రాలేదని నిరాశ చెందకుండా తప్పులను సవరించుకొని సన్నద్ధం కావాలన్నారు. పరీక్ష వ్రాసే ప్రతిసారి మిమ్మల్ని మీరు మెరుగు పరుచుకోవాలన్నారు. మీరు చేసే తప్పులను పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. సాధన చాలా ముఖ్యమైనదని, సాధనతోనే సాధించగలమని అన్నారు. ఏకాగ్రత, క్రమ శిక్షణ, సమయ పాలనా చాలా ముఖ్యమన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని సాధిస్తామనే నమ్మకం మీమీద మీకు ఉండాలన్నారు. కష్టపడుతూ ఇష్టంగా చదవాలని కలెక్టర్ తెలిపారు. 1980లో ఈ ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రారంభం అయినది. అన్ని సౌకర్యాలతో కూడిన శిక్షణ సంస్థలో ఎంతో మంది చదివి రాష్ట్ర , కేంద్ర సర్వీసులకు ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్ ఇతర సర్వీసులకు ఎంపిక అయ్యారని తెలిపారు. 23 మంది మెయిన్స్ కు ఎస్సీ స్టడీ సర్కిల్ నుండి ప్రిపేర్ అవ్వడం చాలా హర్షణీయమన్నారు. పరీక్ష వ్రాయడంలో అభ్యర్థులకు ఉన్న సందేహాలను కలెక్టర్ నివృత్తి చేసి, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు అల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం అభ్యర్థులు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలుపుతూ మిమ్మల్ని కలవడం చాలా సంతోషమన్నారు. టి.ఎస్.పి.ఎస్సి స్టడీ సర్కిల్ వారు శాలువా, మొమెంటో తో కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.పి.ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఖరిపై కవిత ధ్వజం

విశాలాంధ్ర - హైదరాబాద్ : పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో చర్చించడానికి 9 అంశాలను ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ రాసిన లేఖలో మహిళా రిజర్వేషన్ బిల్లు అంశం లేకపోవడాన్ని కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పుపట్టారు. బుధవారం రోజున ఎక్స్ (ట్విట్టర్)లో కవిత పోస్ట్ చేశారు. ప్రధానికి రాసిన లేఖలో మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి ఎందుకు ప్రస్తావించలేదని సోనియా గాంధీని కవిత సూటిగా ప్రశ్నించారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశం కాదా అని అడిగారు. మహిళా బిల్లును కాంగ్రెస్ పూర్తిగా విస్మరిస్తున్నట్టు తేటతెల్లమైందని విమర్శించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే ముఖ్యమైన మహిళ బిల్లు పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని నిరూపితమైందని స్పష్టం చేశారు.

సచివాలయంలో యూనియన్ బ్యాంక్ ప్రారంభం

విశాలాంధ్ర - హైదరాబాద్ : డా.బీఆర్.అంబేద్కర్ సచివాలయ సముదాయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ప్రారంభించారు. సచివాలయం ఉద్యోగులకు బ్యాంక్ ఉత్తమ సేవలు అందించేందుకు బ్యాంక్ అధికారులు కృషి చేయాలని సీఎస్ కోరారు. బ్యాంక్ అధికారులతో కలసి సీఎస్ స్ట్రాంగ్ రూమ్, కంప్యూటర్ సెంటర్‌ను పరిశీలించారు. ప్రస్తుతం బీఆర్‌కే భవన్‌లో సేవలు అందిస్తున్న బ్యాంకు బ్రాంచ్ బుధవారం నుంచి నూతన కార్యాలయం ద్వారా సేవలు కొనసాగిస్తుందని బ్యాంక్ చీఫ్ మేనేజర్ విజయ్ కుమార్ తెలిపారు. బ్యాంక్ అధికారులు, సిబ్బందికి సీఎస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ కారే భాస్కర్ రావు, రీజినల్ హెడ్ కె శ్రీధర్ బాబు, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ వీ విజయ్ కుమార్, మేనేజర్ అనూష, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

10న వైద్య శిబిరం : కమిషనర్

విశాలాంధ్ర, హైదరాబాద్ : జిహెచ్ఎంసి సిబ్బందికి టిఎక్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఈనెల 10న ఉచితంగా వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. హెడ్ ఆఫీస్‌తో పాటుగా జోనల్ ఆఫీస్‌లలో కూడా వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి పల్లి, సికింద్రాబాద్ జోన్‌లలో ఏర్పాటు చేశారని అన్నారు. ఈ నెల 12న కూకట్‌పల్లి, ఖైరతబాద్ జోన్‌లో 17న, చార్మినార్ జోన్‌లో 19న, ఎల్.బి నగర్ జోన్‌లో 26న వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఈ వైద్య ఆరోగ్య శిబిరాలలో బి.పి చెకప్, ఎత్తు, బరువు, బి.ఎం.ఐ, ఆర్.బి.ఎస్, ఈ.సి.జి, 2డి ఏకో (డాక్టర్ సలహాలు) ఇస్తారు. శిబిరాల కోసం ప్రత్యేకంగా గదులను ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్‌లను ఆదేశించారు. హెడ్ ఆఫీస్‌లో ఈ ఈ బిల్డింగ్ మెయింటనెన్స్ ఏర్పాటు చేయాలని సమర్థవంతంగా ఏర్పాటుకు సి.ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.

జవాన్ల త్యాగాలతోనే దేశ భద్రత: ఎమ్మెల్యే

విశాలాంధ్ర, మల్కాజిగిరి : జవాన్ల త్యాగాలతోనే దేశ భద్రత నెలకొందని అలాంటి వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం దేశ ప్రజలందరిపై ఉందని మల్కాజిగిరి శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. భారత్, చైనా సరిహద్దులో అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో విధినిర్వహణలో అసువులు బాసిన లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్ భానురెడ్డి కాంస్య విగ్రహాన్ని మల్కాజిగిరి సర్కిల్ జడ్‌టిసి క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ...అతి చిన్న వయస్సులోనే లెఫ్టినెంట్ కల్నల్‌గా భాధ్యతలు నిర్వహిస్తూ దేశానికి సేవ చేశారని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరణమన్నారు. ఇలాంటి మహనీయులను ప్రజలకు గుర్తుంచుకునే విధంగా ఇలాంటి విగ్రహాలు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జి.ఎన్.వి.సతీష్ కుమార్, గుండా నిరంజన్, సత్యమూర్తి, సత్తయ్య, సంతోష్ రాందాస్, ఓంరాజ్, ఉమాపతి, బ్రహ్మయ్య, తోట నాగేష్ పాల్గొన్నారు.

సైబర్ క్రైం పోలీసులకు అవగాహన

విశాలాంధ్ర- మల్కాజిగిరి : నకిలీ ఉద్యోగాలు, లోన్ యాప్స్‌పై, న్యూడ్ కాల్స్ యాప్, ఇంటి అద్దెలు, గేమ్స్, క్రెడిట్, డెబిట్ కార్డుల నేరేడ్‌మెట్ ప్రాంతంలో సైబర్ క్రైం పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. డిఫెన్స్ కాలనీలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎవరైనా ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పే మాటలు నమ్మరాదని, లోన్ యాప్‌ల ద్వారా లోన్‌లు తీసుకుని ఇబ్బందులకు గురి కావద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మధ్య న్యూడ్ పోన్ కాల్స్ కూడ సమస్యగా మారాయని, వాటి ఎత్తకుండా ఉండడం శ్రేయస్కారమని పోలీసులు తెలిపారు. అంతేకాక క్రెడిట్, డెబిట్ కార్డులు సమయం ముగిసిందని, కొత్త కార్డుల కోసం మీ పాత కార్డు నెంబర్‌లను అడుతుంటారని, ఈ కార్డుల వివరాలు ఎవరికి తెలియజేయ రాదని, తెలియజేస్తే మీ ఖాతాలో ఉన్న డబ్బు గల్లంతు అవుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి: తలసాని

విశాలాంధ్ర- హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలని పశు సంవర్ధక, మత్స్య శాఖ మాత్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 15 నియోజక వర్గాల పరిధిలో ఒక్కొక్క నియోజక వర్గం నుంచి మూడు వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. నియోజక వర్గంలోని ఎం.ఎల్.ఏలతో స్పెషల్

ఆఫీసర్లు, తహసీల్దార్లు చర్చించి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. గృహలక్ష్మి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో అందించిన గృహ లక్ష్మి దరఖాస్తుదారులకు ఓటర్ ఐ.డి, రేషన్ కార్డు, కరంట్ బిల్లులను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 15 నియోజకవర్గాల నుంచి స్పెషల్ ఆఫీసర్లు, మండల్ తహసీల్దార్లు ప్రతి నియోజక వర్గం నుండి 3 వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేయవలసి ఉందని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఏ లు మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేష్, మొహమ్మద్ మొజాం ఖాన్, జాఫర్ హుస్సేన్ మిరాజ్, కౌసర్ మొయినుద్దీన్, ముంతాజ్ ఖాన్, ఎం.ఎల్.సి సురభి వాణీదేవి, జి.హెచ్.ఎం.సి అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సస్యశ్యామలం : మంత్రి

విశాలాంధ్ర - హైదరాబాద్ : దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన 60 ఏండ్ల కాంగ్రెస్, 10 ఏండ్ల బిజెపి పాలన వల్లే మనకీ కష్టాలు దాపురించాయని రాష్ట్ర పంచాయతీరాజ్‌బీ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. కేవలం 10 ఏండ్లల్లోనే కేసీఆర్ సీఎం అయ్యాకే, తెలంగాణ సస్యశ్యామలం అయిందన్నారు. కాళేశ్వరం నీటితో ప్రజల కాళ్ళు కడిగిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో మన లాంటి పథకాలున్నాయా, కేసీఆర్ ను మోసం చేస్తే కన్నతల్లికి మోసం చేసినట్లేనని వ్యాఖ్యానించారు. మా అండదండలు మీకు ఉంటాయి. బిఆర్ఎస్‌కు మీరు అండగా నిలవండి అంటూ ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలో రూ.27 కోట్ల విలువైన అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సంగెం మండలం కాపులకనపర్తి గ్రామంలో రూ.8 కోట్ల 18 లక్షల 30 వేల విలువైన సిసి రోడ్లు, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, పల్లెప్రకృతివనం, గ్రామపంచాయతీ భవనం, రైతు వేదిక, బి.టి.రోడ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. ఆతర్వాత పంట నష్ట పరిహారం చెక్కులను బాధిత రైతులకు పంపిణీ చేశారు. ఆతర్వాత గవిచర్ల గ్రామంలో రూ.14 కోట్ల 19 లక్షల విలువైన మహిళా భవనం, ఖబరస్థాన్ ప్రహరిగోడ, సిసి రోడ్లు, విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనం, గ్రామ పంచాయతీ భవనం, ఎస్సి కమ్యూనిటీ హాల్ ప్రహరిగోడ, మహిళా భవనాలకు ప్రారంభోత్సవాలు జరిపారు. బి.టి.రోడ్లు, గౌడ సంఘం ప్రహరిగోడ, రజక సంఘం భవనం, సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పంట నష్టపరిహారం చెక్కులను బాధిత రైతులకు పంపిణీ చేశారు.

వేతనాల చెల్లించాలి : రేవంత్ రెడ్డి

విశాలాంధ్ర - హైదరాబాద్ : పోరాడి సాధించుకున్న తెలంగాణలో కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లకు సరైన సమయానికి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం నాడు కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లకు వెంటనే వేతనాలు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ కాంట్రాక్ట్ ఉద్యోగులు, జూనియర్ లెక్చరర్లు కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఉండవని, అంతా సర్కార్ ఉద్యోగులే ఉంటరని కేసీఆర్ నాడు నమ్మబలికాడని పేర్కొన్నారు. సమైక్య పాలకులు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను చాలా బాధలు పెట్టినా, ప్రత్యేక రాష్ట్రం రాగానే ఒక్క సంతకంతో అందరినీ రెగ్యులర్ చేస్తా అని తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ చాలా సార్లు హామీ ఇచ్చారని తెలిపారు. అంతేకాకుండా 2014 టీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చారన్నారు. ఆశించినట్లే తెలంగాణ రాష్ట్రం వచ్చింది కానీ కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల వెతలు తీరలేదన్నారు. క్రమబద్ధీకరణ జరగకపోగా జీతాలివ్వండి మహాప్రభో అని అర్థించాల్సిన పరిస్థితి మీ పాలనలో దాపురించిందని మండిపడ్డారు. మే నెలలో రెగ్యులర్ అయిన కాంట్రాక్టు లెక్చరర్లకూ ఏప్రిల్ నెల జీతం ఇంకా రాలేదని, డిగ్రీ కాంట్రాక్టు లెక్చరర్లకూ కొన్ని జిల్లాల్లో జీతాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నా, సకాలంలో నెలలుగా జీతాలు లేక వందలాది మంది అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో వారంతా అప్పులపాలవుతున్నారని, వాటిని సకాలంలో చెల్లించలేక మానసిక క్షోభను అనుభవిస్తున్నారన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పుకోవడమే తప్ప కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు వేతనాలు చెల్లించలేని దుస్థితి మీ ప్రభుత్వంలో దాపురించిందని ధ్వజమెత్తారు. కాంట్రాక్ట్ లెక్చరర్ల కు సకాలంలో జీతాలు వచ్చేలా చూడాల్సిన బాధ్యత మీపైన ఉందని లేనిపక్షంలో వారి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలిచి ఇప్రత్యక్ష కార్యచరణకు సైతం సిద్ధమవుతామని హెచ్చరించారు.

ఆసుపత్రి కార్మికులను పర్మినెంట్ చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - హైదరాబాద్ : ప్రభుత్వ వైద్య రంగంలో దశాబ్దాల తరబడి కనీస వేతనాలకు నోచుకోక వెట్టి చాకిరికి గురవుతున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా పర్మనెంట్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలని, కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడి ఏజెన్సీ కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరుతూ మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో డ్యూటీలకు వెళ్ళే సమయం ఉదయం 6 గంటలకు నిరసన ధర్నా చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ

ప్రభుత్వ వైద్య సేవ రంగంలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వం దగుల్బాజీ దోపిడీ ఏజెన్సీ టెండర్ల విధానాన్ని అమలు చేయడం వల్ల కార్మికులు తీవ్రమైన అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ విధానాన్ని స్వస్తి పలికి ప్రభుత్వమే నేరుగా కార్మికులకు వేతనాలు అందించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన పాలకులు కోర్టు తీర్పుపై ఆదేశాలు ఇవ్వకుండా మీనామేషాలు లెక్కిస్తున్నారని ధ్వజమెత్తారు. కరోనా లాంటి ఆపత్కాల సమయంలో కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వం భరోసాగా హామీ ఇచ్చిందని హామీని ఎందుకు నిలబెట్టుకోవడం లేదని అన్నారు. రోగుల మలమూత్రాలు ఎత్తిపోస్తూ ప్రాణాలకు తెగించి వెలకట్టాలని సేవలందిస్తున్న కార్మికులపై మానవత దృక్పథంతో ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి బ్రాంచ్ యూనియన్ నాయకులు,కార్మికులు జె.నరసింహా, మొగులయ్య, దేవానంద్, బాలకోటి, పి.యాదగిరి, ఏ.యాదగిరి, బాల్ రాజ్, వీరాంజనేయులు, అంజి, మన్యం, భీమయ్య, రాములు నాయక్, నరేష్, శ్రీను, జగ్గ నాయక్, మహేష్, పద్మ,సత్యమ్మ, నాగమ్మ, వరలక్ష్మి,మల్లమ్మ,అంజమ్మ, లక్ష్మి, తిరుపతమ్మ, లక్ష్మమ్మ, శిరీష, కవిత, గీత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

దళితులను నిర్వీర్యం చేస్తున్న మోదీ ప్రభుత్వం

విశాలాంధ్ర, హైదరాబాద్: బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితంలో సాధించాలనుకున్న ప్రతిదాన్నీ ధ్వంసం చేస్తూ, రాజ్యాంగంపై దాడి చేస్తూ మోదీ సర్కార్ దేశంలోని దళితుల ఆర్థిక స్థితిని, సామాజిక భద్రతను నిర్వీర్యం చేస్తూ విద్వేషాలను రెచ్చగొడుతుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఏం. బాలనరసింహ తెలిపారు. బీజేపీ ప్రభుత్వ సైద్ధాంతిక సంరక్షకులు నాగ్‌పూర్‌లో కూర్చుని రిజర్వేషన్ విధానాన్ని పూర్తిగా తొలగించే ప్రయత్నాలు చేస్తున్నాయని, అందులోనే భాగంగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి ఎస్‌సీ ఎస్టీ రేజర్వేషన్లను లేకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తుందని, దళిత, ఆదివాసీలను ఆర్థికంగా అణగదొక్కాలని ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను రద్దు చేసిందని, కేంద్ర బడ్జెట్‌లో అణగారిన వర్గాల వాటా పూర్తిగా తొలగించేందుకు కుట్రలు మోదీ ప్రభుత్వం పన్నుతోందని ఆయన ఆరోపించారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, రాజ్ బహదూర్ గౌర్ హాల్‌లో బుధవారం అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజరత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏం. బాలనరసింహ మాట్లాడుతూ తొమ్మిదియేళ్ల మోదీ పాలనలో దేశవ్యాప్తంగా దళితులపై అసమానతలు, అణిచివేతలు, వివక్ష, దాడులు, నేరాలు రెండింతలైయ్యాని, అభిప్రాయం, భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కులకు భంగం కలిగించే విధంగా చర్యలు కొనసాగుతున్నాయని అయన ఆవేదన వ్యక్తం చేసారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ మరుపాక మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు దళిత బంధు రెండో విడుత

నిధులు, ఎస్సీ ఇండస్ట్రియల్ పాలసీ క్రింద లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలను, ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి పథకం సబ్సిడీ రుణాలను తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. అక్టోబర్ 20న హైదరాబాద్ లో దళితుల అభివృద్ధి-ప్రభుత్వాలు అనే అంశంపైన రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని అలాగే దళితుల సమస్యలు పరిష్కారానికి సెప్టెంబర్ 25 న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని ఈ సమావేశం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర నాయకులూ కే యేసు రత్నం, బి లక్ష్మీపతి, కే సహదేవ్, జే కుమార్ స్వామి, వై ఉషాశ్రీ, కే రాములు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర 2వ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర- హైదరాబాద్ : వరంగల్ జిల్లాలో అక్టోబర్‌లో జరుగనున్న అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కే ధర్మేంద్రలు పిలుపునిచ్చారు. హిమాయత్ నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర 2వ మహాసభల గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కే ధర్మేంద్రలు సంయుక్తంగా మాట్లాడుతూ విద్యా, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ నిరంతర పోరు చేస్తున్నదని, పాలకులు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఏఐవైఎఫ్‌కు ఉన్నదని వారు ఉద్ఘాటించారు. నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఈ మహాసభలలో నిర్దిష్టంగా చర్చలు జరగనున్నాయని, త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ మహాసభలు ప్రాచుర్యాన్ని సంతరించుకోనున్నట్లు వారు తెలిపారు. పాలకులకు ఉపాధి అంశాల పట్ల నిర్దిష్టంగా అవగాహనలేమితో వ్యవహరిస్తున్నారని, విద్యార్థతలు పూర్తికాగానే ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు, యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. అందుకే ఉద్యమాలకు కొలువైన ఓరుగల్లు రాష్ట్ర మహాసభలకు వేదిక కానున్నాయని, ఈ మహాసభలను యువత, మేధావులు, సమాజ నిర్మాణ చోదకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నిర్లకంటి శ్రీకాంత్, లింగం రవి, యుగంధర్, కార్యవర్గ సభ్యులు టి. సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో, మేడ్చల్-మల్కాజిగిరి: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న విష్ణుప్రియనగర్‌లో మున్సిపల్ అధికారుల ముందస్తు అనుమతి లేకుండా వరద నీటిని దారి మళ్లించేందుకు గుర్తు తెలియని వ్యక్తులు నాలా పైకప్పు తెరిచి ఉంచడం నాలుగేళ్ళ బాలుడు తేజస్ మిథున్‌రెడ్డి మృతి చెందారని అందుకు సంబంధించిన వారిని గుర్తించి వారిపై పోలీసులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విష్ణుప్రియనగర్‌లోని తుర్క చెరువుకు అనుసంధానంగా ఉన్న నాలా పైకప్పును ఈనెల 5న వరద ఉధృత్తిని మళ్ళించేందుకు తెరిచి ఉంచడం వల్లే పైకప్పు దాటేందుకు తేజస్ మిథున్ రెడ్డి వెళ్ళగా అక్కడ నాలా తెరిచి ఉండటం వల్ల అందులో కొట్టుకుపోయి బాలుడు మృతి చెందారని అధికారులు, బాలుని తల్లిదండ్రులు తెలిపిన మేరకు అందుకు సంబంధించిన బాధ్యులను గుర్తించి పట్టుకొని వారిపై, అపార్టుమెంట్?పై కేసు నమోదు చేయాల్సిందిగా ఎఫ్ఐఆర్ చేయాల్సిందిగా బాచుపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)కు జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. ఈ విషయంలో మృతుడు నాలుగేళ్ళ తేజస్ మిథున్‌రెడ్డి తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు తన సంతాపం తెలిపారు.

సెప్టెంబర్ 11న ట్యాంక్ బండ్‌పై కవాత్

విశాలాంధ్ర, హైదరాబాద్: మహోత్తరమైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకోవాలని సెప్టెంబర్ 11నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా వార్షికోత్సవాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగానే సెప్టెంబర్ 11న అమరులను స్మరిస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ మీద ఉన్న మగ్దుం విగ్రహం వరకు ఎర్ర కవాతు నిర్వహిస్తున్నట్లు సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి తెలిపారు. ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను త్యాగం చేసి భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం పరిపాలనపై పోరాటం చేసి గద్దెదించారని తెలిపారు. భూస్వాములు ప్రజలను బలవంతంగా వారి వారి పొలాల్లో పని చేయించుకుని కూలీ చెల్లించకపోగా అడిగిన వారిపై దౌర్జన్యాలు కొనసాగించేవారు. అట్లాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని ప్రజలు పటేల్, దొరలు, దేశ్ ముఖ్ వంటి పెద్ద పెద్ద భూస్వాముల పైన ఉద్యమించి భూములను స్వాధీనం చేసుకున్నారని గుర్తు చేశారు. అలాంటి పోరాట అమరులను స్మరించుకుంటూ అన్ని ప్రాంతాలలో ఫోటో ఎగ్జిబిషన్, సమావేశాలు, బహిరంగ సభలు, ర్యాలీలు, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయని సెప్టెంబర్ 11 జరిగే రెడ్ కవాతుకు సిపిఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ అజీజ్ పాషా ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్ బోస్, ఈ.టి నరసింహ హాజరు కానున్నారని తెలిపారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా తీర్మానించాలి



విశాలాంధ్ర, హైదరాబాద్ : జి 20 దేశాల సమావేశాలు మన దేశంలో సెప్టంబర్ 9 నుంచి జరగటం సంతోషదాయకమని, ఈ సమావేశాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోబడతాయని ఆశిస్తున్నానని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.యస్.బోస్ అన్నారు. అలాంటి నిర్ణయాలలో మతోన్మాదం ప్రధానమైన సమస్యని, మతోన్మాదం అన్ని సమాజాల్లో మనుషులను విభజించేందుకు, ప్రజల మధ్య ద్వేషాన్ని నిపేందుకు పనిచేస్తున్నదని, దీనిమూలంగా ఆ సమాజంలో అభివృద్ధి కుంటుపడుతున్నదని ఆయన అన్నారు. అనేక సందర్భాలలో మతోన్మాదం సమాజాభివృద్ధికి నిరోధకంగా తయారవుతున్నదని, సైన్స్ సాధిస్తున్న అభివృద్ధికి ఆటంకాలు సృష్టిస్తున్నదని, మానవత్వాన్ని మంటకలుపుతున్నదని, ఈ మయదారి మతోన్మాద ప్రభావం అభివృద్ధి చెందిన దేశాలతో పాటు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కూడా సమస్యలను సృష్టిస్తున్నదని అన్నారు. అభివృద్ధి చెందిన కొన్ని దేశాల్లో జాతి వివక్ష పేరుమీద మరికొన్ని చోట్ల మతం పేరు మీద ప్రజల మధ్య విభేదాలు సృష్టించబడుతున్నాయని, అధిక సంఖ్యాకులు, అల్ప సంఖ్యాకులు అనే విధానంతో అల్ప సంఖ్యాకులు అధిక సంఖ్యాకులకు లొంగి ఉండాలని భావన నూతన ప్రపంచంలో చెల్లుబాటు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. మానవతా సంబంధాలు ఏర్పడకుండా దోపిడి వర్గాలు స్వార్థం కోసం అడ్డుపడుతున్నాయి. దోపిడీ వర్గాలు మానవ సంబంధాలను వ్యాపార సంబంధాలుగా మార్చి లాభపడాలని చూస్తున్నాయి. మానవుల మధ్య అనేక రకాల చిచ్చులుపెట్టి ప్రజలను విభజించి వారి పబ్బం గడుపుకుంటున్నారు. మన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న జి-20 దేశాల సమావేశంలో ఉగ్రవాదంతో పాటు మతోన్మాదాన్ని ఏ దేశం ప్రోత్సహించరాదని వీలైనంత మేరకు అనిచివేయాలని అందుకొరకు తగిన విధంగా తీర్మానించాలని బోస్ అన్నారు.

బీసీలకు కాంగ్రెస్ ప్రాధాన్యత

విశాలాంధ్ర,షాద్ నగర్,రూరల్: తెలంగాణ రాష్ట్రంతో పాటు పార్టీలో బీసీల ప్రాధాన్యతపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టిందని, బీసీ డిక్లరేషన్ ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో బీసీల సమస్యలను కులంకుశంగా చర్చించి డిక్లరేషన్ సభ ద్వారా భరోసా కల్పించాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిసి డిక్లరేషన్ సభ కోఆర్డినేటర్ వీర్లపల్లి శంకర్ అన్నారు. టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో త్వరలోనే బీసీ డిక్లరేషన్ సభ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో బుధవారం బీసీ డిక్లరేషన్ సమావేశం నిర్వహించారు. ఇందులో చేర్చాల్సిన అంశాలపై సూచనలు, సలహాలని వీర్లపల్లి శంకర్ అందజేశారు. ఈ కార్యక్రమానికి బిసి నేతలు మధుయాష్కి గౌడ్, పొన్నం లక్ష్మయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. షాద్ నగర్ బిసి డిక్లరేషన్ సభలో బడుగు బలహీన వర్గాలకు వాటి ఉపకులాలకు సంబంధించి అన్ని వర్గాలకు, ఉప కులాలకు సమతుల్యమైన సంక్షేమాన్ని అభివృద్ధిని చెప్పగలిగితే లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసి పక్షపాతిగా నిరూపించుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. అన్ని వర్గాలకు పెద్ద ఎత్తున భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు నియోజకవర్గంలో ఏ గ్రామం తిరిగిన ఇంకా ఎక్కడికి వెళ్లినా వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలు బాహాటంగా చర్చిస్తున్నారని అలాంటి సంక్షేమాన్ని బీసీలకు కూడా చేయగలిగితే చరిత్రలో చిరస్థాయిగా కాంగ్రెస్ పార్టీ పేరు నిలబడుతుందని అన్నారు. గాంధీభవన్లో జరిగిన బిసి డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటీ కార్యక్రమంలో మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, పొన్నం ప్రభాకర్ గౌడ్, మధుయాష్కి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు జకారం శేకర్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాలు ప్రతీక

విశాలాంధ్ర-బషీర్ బాగ్ : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాలు ప్రతిబింబం అని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రాజేందర్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం హుస్సేనీ ముజీబ్‌లు అన్నారు. బుధవారం డిఈవో కార్యాలయంలో బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతరను టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు కే.ఆర్ రాజ్ కుమార్ సెక్రెటరీ ఎం.భాస్కర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రాజేందర్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం హుస్సేనీ ముజీబ్, కార్యదర్శి విక్రమ్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్స్ కే.వెంకటేష్, ఎం.సత్యనారాయణ, కోశాధికారి ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

8న ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - , అమనగల్లు : లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ప్రశాంత్ నర్సింగ్ హోమ్ ఆవరణలో ఈనెల 8న మెడికవర్ హాస్పిటల్ వారి వైద్య బృందంచే ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ పిఆర్‌ఓ పాషా, క్యాంపు చైర్మన్ పి. వెంకట్ రెడ్డి తెలిపారు. అవసరమైన వారికి ఈసీజీ, టుడిఈకో పరీక్షలు ఉచితంగా చేయబడును అని క్యాంప్ చైర్మన్ వెంకటరెడ్డి, పిఆర్‌ఓ పాషా పేర్కొన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ వి. దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 8ని లయన్స్ క్లబ్ సభ్యులందరం పండుగలా జరుపుకుంటామని క్లబ్ పిఆర్‌ఓ తెలిపారు. సేవా కార్యక్రమాలలో భాగంగా కల్వకుర్తి లయన్స్ భవన్ సేవా కేంద్రంలో మాడన్ డిగ్రీ కాలేజీలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు క్యాంపు చైర్మన్ ఖైరి. కరుణాకర్ రెడ్డి, భావండ్ల వెంకటేష్, పిఆర్‌ఓ పాషా పేర్కొన్నారు. లయన్ సేవా కేంద్రంలో లయన్స్ క్లబ్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులందరూ విధిగా హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర -అమనగల్లు : అమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండల కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ స్కాలర్స్ , కృష్ణవేణి పాఠశాలలో చిన్నారులు రాధాకృష్ణుల వేషాధారణలో ప్రత్యేకంగా అలరించారు. రాధాకృష్ణ వేషధారణలో చిన్నారులు అలరించడంతో పాటు, వారి నృత్య, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా దేవతమూర్తుల పాటలతో ప్రత్యేక కోలాటం, నృత్యం కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన చిన్నారుల తల్లిదండ్రులు సన్నివేశాలను చూసి సంబరపడ్డారు. చదువుతోపాటు సాంస్కృతిక, వైజ్ఞానిక, దైవ చింతనతో కూడిన కార్యక్రమాలు నిర్వహించడం తప్పనిసరి అని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. స్టేజి షోల ద్వారా చిన్నారుల కు స్టేజి ఫియర్ భవిష్యత్తులో ఉండదని, భవిష్యత్ లో ఇంటర్వ్యూలు తదితర అంశాల్లో ఈ అంశం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ ఫౌండేషన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-శేరిలింగంపల్లి: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాదు కొండాపూర్‌లోని సిఆర్ ఫౌండేషన్‌లో వివిధ రంగాలకు చెందిన 23 మంది ఆశ్రమ వాసులైన విశ్రాంత ఉపాధ్యాయులు, మహిళా సంక్షేమకేంద్రం వృత్తి విద్య కోర్సుల ఉపాధ్యాయునులను సత్కరించారు. ధనలక్ష్మి, ప్రొఫెసర్ వేణుగోపాలరావు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, చంద్రరాజేశ్వరరావు చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిఆర్ ఫౌండేషన్ కోశాధికారి వి.చెన్నకేశవరావు అధ్యక్షత వహించారు. వివిధ స్థాయిలలో పాఠశాలల్లో టీచర్లుగా, యూనివర్సిటీ ప్రొఫెసర్లుగా పనిచేసిన 19 మంది ఆశ్రమ వాసులను మహిళా శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్న నలుగురు మహిళా టీచర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఆర్ ఫౌండేషన్ హెల్త్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కే.రజిని, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ డి. కృష్ణకుమారి ప్రసంగించారు. నేటి విద్యా విధానంలో మార్పులు తీసుకురావలసిన అవసరాన్ని వారు వివరించారు. మల్లంపాటి వెంకటేశ్వరరావు, పరుచూరి జమున, అరుణకుమారి సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను తెలియజేశారు. ఉపాధ్యాయులుగా ధనలక్ష్మి, రంగనాయకి తమ అనుభవాలను నెమరు వేసుకున్నారు. సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళ వృత్తి విద్య శిక్షణ కేంద్రంలో ఇప్పటికే 16000 మందికి పైగా యువతులకు వివిధ వృత్తుల్లో శిక్షణ ఇవ్వగలిగినందుకు గర్వంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరూ సర్వేపల్లి తమకందరికీ గౌరవ ప్రతిష్టలు దక్కేలా చేశారని కొనియాడారు. వేదికపై సీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, వృద్ధాశ్రమ కమిటీ సభ్యులు సోమూరి తుకారాం, డాక్టర్ పిసరస్వతి ఆశీనులైనారు. డాక్టర్ సరస్వతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

తండాల అభివృద్ధికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర,షాద్ నగర్, రూరల్: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని తండాల రోడ్లకు రూ,10.25 కోట్లు మంజూరు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. మా తాండాలో మా రాజ్యం అనే ఆదివాసీ గిరిజనుల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చిందన్నారు షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. గిరిజనుల ఆకాంక్షకు అనుగుణంగా దశలవారీగా తండాల అభివృద్ధిని పటిష్టంగా అమలు చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా గిరిజనులకు మెరుగైన రోడ్ల సౌకర్యం కల్పించేందుకు షాద్ నగర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసింది. రూ.10.25 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. షాద్ నగర్ నియోజక వర్గంలోని తండాలకు బి.టి రోడ్ల నిర్మాణం కోసం 10.25 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యమంత్రి కేసిఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. నియోజకవర్గంలోని దర్గా రోడ్డు నుండి కోల్ బాయి తండా, మేకగూడ గ్రామం రూ. 1.60 కోట్లు, ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల నుండి జీడిగడ్డ తండా రూ. 1.20 కోట్లు, చింతగట్టు తండా నుంచి పొల్మోనిగుట్ట తండా రూ. 1.20 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి బలిజరాల తండా, వేములనర్వ గ్రామం రూ. 65 లక్షలు, పి.ఆర్ రోడ్డు నుండి నాను తండా వయా బాల్య తండా, తొమ్మిది రేకుల గ్రామం రూ. 2 కోట్లు, జడ్పీ రోడ్డు నుండి పిట్టలగడ్డ తండా, కండివనం గ్రామం రూ. 70 లక్షలు. పి.ఆర్ రోడ్డు నుండి ధర్మా తండా, మేకగూడ గ్రామం రూ. 30 లక్షలు.పి. ఆర్ రోడ్డు శీలం బాబు తాండ, అయోధ్య పూర్ తాండ రూ 1.50 కోట్లు, ఎమ్మెస్ అండ్ ఫార్మ నుండి వేప కుచ్చ తాండ, చింతకుంట తండా గ్రామం రూ 70 లక్షలు ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మంజూరు చేయించారు. తండాలకు పెద్ద ఎత్తున పనులు మంజూరు కావడంతో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, గిరిజన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర, పటాన్ చెరువు : ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలని పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చేరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో గురుపూజోత్సవం పురస్కరించు కొని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గురువు లేని విద్య గుడ్డి విద్య అని, గురువు లేకుండా ఏ విద్యార్థి రాణించలేడని అన్నారు. సమాజంలో గురువులకు ఉన్న గౌరవ స్థానం ఎవ్వరికి లేదన్నారు. నాడు ఉన్నత స్థానాల్లో ఉన్న వారు తల్లిదండ్రులుకంటే గురువులనే మొదటగా గుర్తించుకుంటున్నారని తెలిపారు. ప్రతి గురువు విద్యార్థులు సన్మార్గంలో నడిపితే వారే సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించనున్నారని తెలిపారు. విద్యార్థులను బాగా చదువుకునేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులేదనన్నారు. తాను ఎంపీపీగా ఉన్నప్పటినుండి నేటి వరకు ప్రతి ఏటా గురుపూజ వేడుకలను పండగల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ అర్హులైన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు.దశాబ్ది కాలంలో తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి ఏటా ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల కోసం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ కు పటాన్చెరు నియోజకవర్గ ప్రైవేటు పాఠశాల సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకుడు దశరథ్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ రాఘవేంద్ర రెడ్డి, మండల విద్యాధికారి పి పి రాథోడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ప్రైవేటు పాఠశాలల సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి తేజ, నియోజకవర్గ అధ్యక్షులు విలియం జేమ్స్, జగన్మోహన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ముంపు సమస్య పట్టించుకునే నాధుడే లేడా : సాయిబాబా

విశాలాంధ్ర, హైదరాబాద్ : నగరంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనేక ప్రాంతాలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని, ప్రజల సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని తెలుగు దేశంపార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయి బాబా పేర్కొన్నారు. నగరం నుంచి ఇద్దరు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా, ఒక్క మంత్రి ప్రజల గోడు విన్న పాపాన పోలేదు. వారిని పరామర్శించి, వారికి భరోసా ఇచ్చి, ధైర్యం చెప్పే నాథుడే కరువయ్యాడు. లోతట్టు ప్రాంతాల ప్రజల ప్రాణాలను విస్మరించిన వీరికి మంత్రి పదవులు ఎందుకు కేవలం దిష్టిబొమ్మలా తయారయ్యారని మంత్రుల నిర్లక్ష్య వైఖరికి నిరసన తెలియజేస్తూ, వెంటనే వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలకు నష్టపరిహారాన్ని, చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, మృతురాలు లక్ష్మమ్మ కుటుంబానికి 5 లక్షల రూ.ల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో దామోదర సంజీవయ్యనగర్ లో మృతురాలు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను

పార్లమెంటు అధ్యక్షులు సాయిబాబా మరియు ఇతర నాయకులు వెళ్లి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేశారు. ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, పెద్దోజు రవీంద్రా చారి, సత్తన్న, రవిగౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు ఏర్పాట్లు : మేయర్

విశాలాంధ్ర- హైదరాబాద్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అన్ని ఏర్పాట్లు చేస్తామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా పోలీస్, హెచ్ఎండిఏ, ఆర్ అండ్ బి, మెట్రో, జలమండలి, హెల్త్, అగ్నిమాపక శాఖ, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ రోనాల్డ్ రోస్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ముందుగా జిహెచ్ఎంసి కమిషనర్ మాట్లాడుతూ... వినాయక చవితి పండుగ సందర్భంగా నగర వాసులు కన్నుల పండుగ జరుపుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా మేటర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... వినాయక చవితి పండుగ ఉత్సవాల సందర్భంగా నగరంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. భాగ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు సూచించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని అన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. హెచ్ఎండిఏ ద్వారా స్టాటిస్టిక్స్ మొబైల్ క్రేన్లు గత ఏడాది కంటే అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై బారీకేడ్, శానిటేషన్, పబ్లిక్ టాయిలెట్స్, మొబైల్ ట్రీ కటింగ్, ప్రూనింగ్, ఆరోగ్య శిబిరాలు, బోట్స్, స్విమ్మర్ లు, నిరంతరంగా విద్యుత్తు సరఫరా, వీధి లైట్స్, పాట్ హోల్స్, రోడ్డు మరమ్మత్తులు, అగ్ని మాపక యంత్రాలు, త్రాగు నీటి సరఫరా తదితర ఏర్పాట్లు చేయనున్నట్లు మేయర్ తెలిపారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... జిహెచ్ఎంసి వివిధ శాఖల సమన్వయంతో వ్యవహరించి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా హెచ్ఎండిఏ ద్వారా టాంక్ బాండ్, ఎన్.టి.ఆర్ మార్గ్‌లో 7ప్లాట్ ఫారంలు, టాంక్ బండ్ వద్ద 14 ప్లాట్ ఫారంలు, పీపుల్స్ ప్లాజా వద్ద 8 క్రేన్లు, బుద్ధ భవన్ వైపు 7 ప్లాట్ ఫారంలు హెలిప్యాడ్, సంజీవయ్య పార్కు వద్ద గల బేబీ పాండ్ వద్ద క్రేన్లు ఏర్పాటు చేస్తామని, అంతేకాకుండా ఒక లక్ష మట్టి గణేష్ విగ్రహాలను 20 ప్రదేశాలలో ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. జలమండలి... డ్రైనేజీ శుభ్రం, మ్యాన్ హోల్స్ మరమ్మత్తులు, తాగునీరు సరఫరా, అవసరమైన వాటర్ ప్యాకెట్లు, వాటర్ క్యాన్లు, 162 సెక్షన్, 122 లొకేషన్‌లో ఏర్పాటు చేసి, నిమజ్జనం సందర్భంగా ర్యాలీ సందర్భంగా వాహన ట్యాంకుల ద్వారా నీటి వసతి. అక్కడక్కడ జరుగుతున్న డ్రైనేజీ మరమ్మత్తుల పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టనున్నారు. వైద్య ఆరోగ్య శాఖ...హైదరాబాద్ జిల్లాలో ప్రధాన కూడళ్లో వైద్య శిబిరాల ఏర్పాటు అవసరమైన మందులతో పాటు అంబులెన్స్ ప్రవేట్ హాస్పిటల్ సమన్వయంతో అత్యవసర చికిత్స అందించడం, అదే విధంగా రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి. జిల్లా కలెక్టర్‌లు ఏర్పాటుకు చర్యలు. ఆరోగ్య వైద్య శిబిరాల వద్ద టెంటు ఏర్పాటుకు జోనల్ కమిషనర్‌లకు ఆదేశాలు జారి చేశారు.

భాగ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సూచనలు...

స్వచ్ఛంద సంస్థలు అన్న ప్రసాదం సందర్భంగా ఉచిత నీటి సరఫరా జరిగేలా చూడాలి, డ్రైనేజీ శుభ్రంగా ఉంచాలి, ప్రధాన రోడ్ల పై ఊరేగింపు ఇబ్బంది లేకుండా మరమ్మత్తులు పనులు పూర్తిచేయాలి, మండపం దగ్గర పూజ సామాగ్రి వెంటవెంటనే తొలగించాలి. తొలగించిన వ్యర్థాలు వెంటనే తరలించాలి. క్రేన్ డ్రైవర్స్ 3 షిఫ్ట్ లలో పనిచేయాలి. డీజిల్ సిద్ధంగా ఉండాలి, నిమజ్జనం చేసిన విగ్రహాలను గౌర ప్రదంగా తొలగించాలి. ప్రతి ఇంటికి మట్టి గణేష్ విగ్రహాలను ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు, వివిధ శాఖల ఉన్నతాదిధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి భగవంతరావు, వివిధ డివిజన్ల నుండి వచ్చిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కుల రాజకీయాలు చేయడం దురదృష్టకరం

విశాలాంధ్ర, పటాన్ చెరు : స్వేచ్ఛాయుత రాజకీయాలకు ప్రతీక పటాన్ చెరువు నియోజకవర్గమని, కులాల పేరిట విభజన రాజకీయాలు చేస్తూ ప్రశాంతతను చెడగొడితే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందని, దాన్ని హరించే హక్కు ఎవరికీ లేదని అన్నారు.పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగంపేట గ్రామంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి, పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుమ్మరి భాస్కర్ ను బుధవారం ఎమ్మెల్యే జిఎంఆర్ పరామర్శించారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిట్కుల్ గ్రామ సర్పంచ్ నీలం మధు అనుచరులు ఎన్ ఎం ఆర్ యువసేన పేరుతో బీసీ సామాజిక వర్గం నిరుపేద కుటుంబానికి చెందిన కుమ్మరి భాస్కర్‌ను ఇంటి నుండి బయటకు పిలిచి, అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. తీవ్ర అవమానానికి గురైన భాస్కర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ ప్రశాంతి నరేందర్, పార్టీ మండల అధ్యక్షుడు రాజేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలి

విశాలాంధ్ర-శేరిలింగంపల్లి: బీసీలకు దామాషా పద్ధతిలో 50 శాతం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని బిజెపి ఎన్నికల చైర్మన్ ఈటెల రాజేందర్‌ని బీసీ ఐక్యవేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ కోకారు. ఈ మేరకు బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్‌ని కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా భేరీ రామచందర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని, బీసీల నాయకులను అణగతొక్కుతున్నారని తెలిపారు. బీసీలకు రాజ్యాధికారం రావాలని అందుకు అనుగుణంగా బీసీలకు దామాషా పద్ధతిలో 50% ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి ఎన్నికల చైర్మన్ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం బీసీలకు పెద్ద ఎత్తున రాజ్యాధికారం అప్పగిస్తుందన్నారు. బీసీలకు న్యాయం చేసే దిశలో ఎప్పుడూ బిజెపి ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, యాదవ సంఘం కార్యదర్శి శేరిలింగంపల్లి అందెల కుమార్ యాదవ్ బిజెపి పార్టీ జిల్లా పోకస్ పర్సన్, యాదవ్,బండారి రమేష్ శేరిలింగంపల్లి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీసీ నాయకులు శ్రీనివాస్, మల్లేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

'ఫినోలెక్స్ హౌస్' ప్రారంభం

విశాలాంధ్ర- జూబ్లీహిల్స్ : భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రికల్, కమ్యూనికేషన్ కేబుల్స్ తయారీదారైన ఫినోలెక్స్ కేబుల్స్ లిమిటెడ్ తన ప్రత్యేక బ్రాండ్ రిటైల్ స్టోర్ ఫినోలెక్స్ హౌస్‌ను సిటీ ఆఫ్ డెస్టినీ వైజాగ్‌లో ప్రారంభించినట్లు ప్రకటించింది. ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, గుజరాత్, ఒడిశా తర్వాత ఇప్పుడు విశాఖపట్నంలో ఫినోలెక్స్ కేబుల్స్ ప్రారంభంతో ప్రవేశించినట్లు అయింది అన్నారు. ఫినోలెక్స్ హౌస్ ప్రారంభం సందర్భంగా ఫినోలెక్స్ కేబుల్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ దీపక్ కె ఛాబ్రియా మాట్లాడుతూ, మైమరిపింపజేసే ఆఫర్స్, భవిష్యత్ ఎలక్ట్రికల్ సొల్యూషన్స్‌ను అనుభూతి చెందడం, నిపుణుల ద్వారా కస్టమర్ల సందేహ నివృత్తి చేసేలా ఫినోలెక్స్ హౌస్‌ను సృష్టించాం అని అన్నారు. ఫినోలెక్స్ కేబుల్స్ లిమిటెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ప్రెసిడెంట్ అమిత్ మాథుర్ మాట్లాడుతూ ఫినోలెక్స్ హౌస్ ప్రారంభించడం ప్రయాణంలో కీలకమైన మైలురాయి. కస్టమర్లకు శ్రేష్ఠత, సౌకర్యాన్ని అందించాలన్న నిబద్ధతను ఫినోలెక్స్ హౌస్ చాటి చెప్తుంది. గణనీయమైన పెట్టుబడులు, పారిశ్రామిక కార్యకలాపాలతో కూడిన ప్రధాన నౌకాశ్రయ నగరంగా ప్రాముఖ్యత ఫినోలెక్స్ హౌస్‌ను ప్రారంభించేందుకు ఎంచుకోవడంలో కీలక పాత్ర పోషించింది. దేశవ్యాప్తంగా మేము 5000 కంటే ఎక్కువ ఛానెల్ భాగస్వాములతో కూడిన బలమైన చైన్ కలిగి ఉంది, రాబోయే నెలల్లో మరింత వృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్నాము అని తెలిపారు.

7వ డివిజన్‌లో మేయర్ పర్యటన

విశాలాంధ్ర, మేడిపల్లి: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని 7వ డివిజన్ లో బుధవారం ఉదయం మేయర్ సామల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు కాటేపల్లి రామచంద్ర రెడ్డితో కలిసి పర్యటించారు. కేశవ్ నగర్ కాలనిలో కొత్త నీటి పైప్ లైన్ కొరకు హెచ్ఎంఎస్ డబ్ల్యు ఎస్ఎస్బి జీఎం శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ మమతలతో కలిసి పరిశీలించి కొత్త లైన్ వేయాల్సిందిగా ఆదేశించారు. నీటి సమస్యలతో మరోసారి ఎవరూ ఫిర్యాదు చేయకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్లాక్ వాటర్‌తో అధిక శక్తి

విశాలాంధ్ర, జూబ్లీహిల్స్ : సైనా నెహ్వాలంటే మొదట గుర్తుకు వచ్చేది బ్యాడ్మింటన్ క్రీడాకారిణి. ఈ మధ్య తనకు జరిగిన మోకాల శాస్త్ర చికిత్స తర్వాత మీడియాతో మాట్లాడుతూ, ఈసారి జరగబోయే ప్రపంచ ఒలింపిక్స్‌కు సిద్ధమవుతున్నానని, అలాగే ఒక యాడ్ పరంగా ఏవోకాస్ బ్లాక్ వాటర్ ని ఎక్కువ తాగుతానని, దీనివల్ల అందరూ తాగే సాధారణ నీళ్లలో ఎలక్ట్రానిక్స్ మినరల్స్ ఉండవు, కాబట్టి ఈ బ్లాక్ వాటర్ తాగడం వల్ల నాకు అధిక శక్తి లభించడం తో పాటుగా చెమటలు పట్టినప్పుడు ఇది నాకు ఇంధనంగా పని చేస్తుందని తెలియజేశారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర- తుర్కయంజాల్ : తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ 18 వ వార్డులోని భవానిపురం కాలనీలో నూతన సిసి రోడ్ పనులకు బుధవారం స్థానిక కౌన్సిలర్, తెలంగాణ పిసిసి సభ్యులు కాకుమాను సునీల్ కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలోని అన్ని కాలనీల లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు రామయ్య. సుధాకర్. ప్రకాష్. రాజు.మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-శేరిలింగంపల్లి: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని, ప్రతి ఒక్కరు తగు స్వీయ జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమాత్రంగా ఉండలని, అత్యవసర పరిస్థితి తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దన్నారు. ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని, భారీ వానల నేపథ్యంలో అనవసరంగా రిస్కు తీసుకోవద్దని, అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెల్లకుండా వుండాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవలని, తగు స్వీయ జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు ఆరెకపూడి గాంధీ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కరెంట్ స్థంబాలకు, విద్యుత్ వైర్లను, ట్రాన్స్ఫర్మర్లను తాకావద్దు అని, మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను చూసుకొని నడవాలని, చిన్న పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో సైతం ఇంటి నుండి బయటకు రాకుండా, పంపకుండా తల్లి తండ్రులు జాగ్రత్త పాటించాలన్నారు. పెద్ద వారు కూడా అత్యవసర పనుల కోసం మాత్రమే రావాలని కోరారు.

CAPRICORN SYSTEMS GLOBAL SOLUTIONS LIMITED

CIN: L5251TG19859LC043347

Registered Office : 8-2-686/B/6, Flat No. 401, 12th Square Building, Road No. 12, Banjara Hills, Hyderabad-500 034 Ph: 040-35173188

Web : www.capricornsys-global.com & email : complianceofficer@capricornsys-global.com

38వ వార్షిక సాధారణ సమావేశం యొక్క నోటీసు, బుక్ క్లోజర్ మరియు ఇ-వోటింగ్ సమాచారం

సమావేశంలో నిర్వహించేందుకు రూపొందించిన ప్రతిపాదిత సాధారణ వ్యాపారం మరియు ప్రత్యేక వ్యాపార నిర్వహణకు కంపెనీ సభ్యుల **38వ వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం) శనివారం, సెప్టెంబర్ 30, 2023, ఉదయం 10.30 గం.లకు.** వీడియో కాన్ఫరెన్సింగ్ ("విసి")/ఇతర ఆడియో విజువల్ సాధనాల("ఓఎవిఎం") ద్వారా నిర్వహించబడునని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఇ-మెయిల్ చిరునామాలు నమోదు చేసుకోని సభ్యులకు వార్షిక నివేదిక కొరియర్ ద్వారా పంపిణీ చేయబడినది. కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 101 & 136 వాటి కింద పొందుపరచిన సంబంధిత నిబంధనలకు లోబడి ఏజీఎం నోటీసు కలిగియున్న కంపెనీ వార్షిక నివేదిక 06.09.2023న వెంచర్ కేపిటల్ & కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (విసిసిఐపి)చే ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా పంపబడినది.

37వ ఏజీఎం నోటీసుతో పాటు వార్షిక నివేదికను కంపెనీ వెబ్‌సైట్ www.capricornsys-global.com నుండి కూడా పొందవచ్చును. వార్షిక నివేదిక నకళ్లను భౌతికంగా పొందగోరు వాటాదారులు, పైన పేర్కొన్న రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామాలో సెక్రెటేరియల్ విభాగానికి రాయవలెను లేదా complianceofficer@capricornsys-global.com కు ఇ-మెయిల్ పంపవలెను.

ఇదిగాక కంపెనీ 38వ ఏజీఎం కొరకు కంపెనీల నిబంధనలు (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) 2014 నిబంధన 10తో చదివే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 నిబంధనలకు అనుగుణంగా కంపెనీ సభ్యుల రిజిస్టరు మరియు వాటా బదిలీ పుస్తకాలు 24 సెప్టెంబరు, 2023 నుండి 30 సెప్టెంబరు, 2023 వరకు (రెండురోజులతో కలిసి) మూసివేయబడతాయని నోటీసు ఇవ్వడమైనది.

ఇదిగాక కంపెనీల నిబంధనలు (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) 2014 నిబంధన 20తో చదివే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 కు అనుగుణంగా నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై ఎలక్ట్రానిక్ పద్ధతిలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయుటకు కంపెనీ సంతోషిస్తున్నది. ఇ-ఓటింగ్ కాలం బుధవారం సెప్టెంబరు 27, 2023 (ఉ.9.00గం.) న ప్రారంభమై, శుక్రవారం 29 సెప్టెంబరు, 2023 (సా.5.00 గం.) న ముగుస్తుంది. ఆ తర్వాత ఓటింగ్ కు సంబంధించిన ఇ-ఓటింగ్ మాడ్యూల్ వెంచర్ కేపిటల్ & కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (విసిసిఐపిఎల్) ద్వారా తొలగించబడుతుంది. వాటాదారులు ఒకసారి తీర్మానంపై ఓటు వేసిన పిదప పదేపదే మార్చుకునేందుకు అవకాశం ఉండదు. ఓటింగ్ ప్రక్రియ న్యాయంగా మరియు పారదర్శక పద్ధతిలో జరిగేలా చూసేందుకు స్క్రూటినైజర్‌గా శ్రీ నక్కా విష్ణు, ప్రాక్టీసింగ్ చార్టర్డ్ ఎకౌంటెంట్ ను కంపెనీ నియమించడమైనది.

ఏజీఎం నోటీసు పంపిణీ తర్వాత కంపెనీ వాటాలు పొందిన సభ్యులు విసిసిఐపిఎల్ info@vccipl.com; info@vccindia.com కు అభ్యర్థన పంపడం ద్వారా లాగిన్ ఐడి పాస్‌వర్డ్ పొందవచ్చును.

ఏజీఎంకు ముందుగా రిమోట్ ఇ-వోటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు కూడా సమావేశానికి హాజరు కావచ్చును. కానీ అట్టి వారు మరోసారి తమ ఓటు వేసేందుకు హక్కు కలిగియుండరు. ఎప్పటికప్పుడు సవరించబడిన విధముగా కంపెనీల (మేనేజ్‌మెంట్&అడ్మినిస్ట్రేషన్) నిబంధనలు, 2014 నిబంధనలకు లోబడి కంపెనీ ఏజీఎం వేదిక వద్ద సమావేశం జరిగే రోజున బ్యాలెట్ సౌకర్యం ఏర్పాటు చేస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటు వేయలేని సభ్యులు బ్యాలెట్ పేపర్ ద్వారా తమ హక్కును వినియోగించుకోవచ్చును.

కటాఫ్ తేదీ అనగా 22 సెప్టెంబరు, 2023 నాటికి కంపెనీ సభ్యుల రిజిస్టరు లేదా డిపాజిటరీల ద్వారా బెనిఫిషియల్ ఓనర్స్ ద్వారా నిర్వహించు రిజిస్టరులో పేర్లు ఉన్న కంపెనీ సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ లేదా వీడియో కాన్ఫరెన్సింగ్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసేందుకు అర్హులు.

సభ్యులు నోటీసులో ప్రస్తావించిన విధముగా సమావేశం ప్రారంభానికి నిర్దేశించిన సమయానికన్నా 30 నిమిషాలు ముందుగా మరియు 15 నిమిషాలు తర్వాత కాకుండా విసి/ఓఎవిఎం విధానంలో చేరవలెను.

ఇ-ఓటింగ్‌కు సవివర సూచనల కొరకు సభ్యులు దయచేసి ఏజీఎం నోటీసు యొక్క గమనికలను చదువగలరు. ఒకవేళ ఇ-ఓటింగ్‌పై విచారణలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే వాటాదారులు ఇ-మెయిల్ ఐడి : info@vccindia.com లో సంప్రదించవచ్చును.

తమ చిరునామాలలో ఏదైనా మార్పు మరియు వాటా బదిలీపై విచారణలు & ఇతర సంబంధిత సమాచారాన్ని కూడా సభ్యులు వెంటనే కంపెనీ రిజిస్ట్రార్ & వాటా బదిలీ ఏజెంట్లకు ఈ కింది చిరునామాల వద్ద తెలియజేయవలెను.

వెంచర్ కేపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్., యూనిట్ :కాప్రికార్న్ సిస్టమ్స్ గ్లోబల్ సొల్యూషన్స్ లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్: "ఆరుమ్" డి.నం. 4-50/పి-2/57/4ఎఫ్ & 5ఎఫ్, 4వ & 5వ అంతస్తులు, ప్లాట్ నం.57, జయభేరి ఎన్‌క్లేవ్, ఫేజ్-2, గచ్చిబౌలి, హైదరాబాద్-500032. ఫోన్: 040-23818475. ఇ-మెయిల్ : info@vccipl.com

By order of the Board of Directors
for **Capricorn Systems Global Solutions Limited**
Sd/-
Suddala Man Mohan Rao
Managing Director
(DIN : 00109433)

Place : Hyderabad
Date : 6th September 2023

కేంద్రం, రాష్ట్రాలది దోపిడీ పాలన

- జగన్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- అభివృద్ధి అంటే సాగు, తాగునీరు ఇచ్చి, పరిశ్రమలు ఏర్పాటు చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో-రాయచోటి : కేంద్రంలో, రాష్ట్రంలో గజదొంగల పాలన నడుస్తోందని, ఈ ప్రభుత్వాల చేతిలో ప్రజలు దోపిడీకి గురవుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. 'రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి అంటూ సీపీఐ చేపట్టిన బస్సు యాత్ర బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటికి చేరుకుంది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు యాత్రకు ఘన స్వాగతం పలికారు. మహిళలు రామకృష్ణకు తిలకం దిద్ది, హారతులు ఇచ్చారు. ప్రజానాట్యమండలి, డప్పు కళాకారులు విప్లవ గేయాలతో అలరించారు. గాలివీడు నుంచి బైక్ ర్యాలీగా గౌతమ్ థియేటర్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి పాదయాత్రగా నడుచుకుంటూ రాయచోటి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బహిరంగ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి రామకృష్ణ ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరు పట్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహంతో ఉన్నారన్నారు. ప్రజలు అడుగడుగునా సమస్యలతో సతమతమవుతున్నా,

ఎమ్మెల్యేలు మాత్రం ఇసుక, మద్యం, భూ కబ్జాలతో రాష్ట్రవ్యాప్తంగా దోచుకుంటు న్నార న్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య, పింఛ ప్రాజెక్టులు వరదల్లో కొట్టుకుపోయాయని, అనేక మంది జల సమాధి అయ్యారని, పెద్ద సంఖ్యలో జంతువులూ మరణించాయని, అయితే ఇప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గాలేరు-నగరి, హంద్రి-నీవా, ఝరికోన ప్రాజెక్టులు పూర్తికాక, కాలువలు లేక ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి అంటే సాగు, తాగునీరు అందించడం, పరిశ్రమలు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి కల్పించడమని, బటన్ నొక్కడం కాదని హితవు పలికారు. కేంద్రంలో నరేంద్ర మోదీ పేదలు, రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులను పట్టించుకోడని, అదానీ, అంబానీకి ఊడిగం చేస్తాడని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయనన్నారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ కడప-బెంగళూరు రైల్వే జోన్ పూర్తయిన దానిని పక్కనపెట్టి, వేరే ప్రతిపాదనలు పంపి కడప, రాయచోటి, వేంపల్లి, లక్కిరెడ్డిపల్లి, కలికిరి, మదనపల్లె నియోజకవర్గాల ప్రజలకు రైల్వే రవాణా సౌకర్యం లేకుండా చేశారని విమర్శించారు. రాయచోటి, కమలాపురం, మదనపల్లె ఎమ్మెల్యేలు, రాజంపేట ఎంపీ ఈ ప్రాంతాలు తీవ్రంగా నష్టపోతాయని, రైలు మార్గం అవసరమని చెప్పాల్సిందిపోయి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపాదనలకు

బస్సు యాత్ర నేటి షెడ్యూల్

పుంగనూరు, పలమనేరుల్లో రోడ్ షో

చిత్తూరులో మహిళా సదస్సు

ఏకీభవించడం ప్రజలకు తీరని ద్రోహం చేయడమేనని ధ్వజమెత్తారు. ప్రజల వద్దకు ఓట్లు అడిగేందుకు ఏ ముఖం పెట్టుకుని వస్తారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్.తులసి రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి పక్కన పెడితే రాష్ట్ర సంపదను ఎలా దోచుకోవాలో, దాచుకోవాలో నేర్చుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాల్లో సీపీఐకు మద్దతుగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, సహాయ కార్యదర్శి పి.మహేష్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.విశ్వనాథ నాయక్, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవానీ, ఏఐవైఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, లెనిన్ బాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు జాన్సన్ బాబు, శివారెడ్డి, ఏపీ ప్రజానాట్య మండలి అధ్యక్ష, కార్యదర్శులు చంద్ర నాయక్, పెంచలయ్య, ఆర్.రామకృష్ణ, సిద్ధిగల శ్రీనివాసులు, రాధాకృష్ణ, శివరామకృష్ణ, దేవర కృష్ణయ్య, సాంబశివరావు, ఏఐఎస్ఐఎఫ్ నాయకులు ఈ.కోటేశ్వరరావు, జె.వెంకటేష్ సుమిత్రమ్మ, సరోజమ్మ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అదానీ, అంబానీలకు దోచిపెట్టడమే పని

మోదీ ప్రభుత్వంపై రామకృష్ణ విమర్శ

విశాలాంధ్ర-కదిరి: దేశ సంపదను ఆదానీ, అంబానీలకు దోచి పెట్టడమే ధ్యేయంగా మోదీ పాలన సాగుతోందని సీపీఐ ఏపీ కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. కర్నూలు జిల్లా, కదిరిలోని ఆర్ అండ్ బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం కోసం 28 పార్టీలు ఐక్య అజెండాతో కలిశాయని, బీజేపీ గద్దె దిగడం ఖాయమని అన్నారు. ప్రశ్నించే గొంతులను నులిపివేసే దిశగా మోదీ పాలన సాగుతోందని వ్యాఖ్యానించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్న మోదీ నేడు 'ఇండియా' పేరు మార్చడానికి సిద్ధపడటం హేయమైన చర్య అని అన్నారు. రాష్ట్రంలో విపక్ష నేత నారా లోకేశ్ పాదయాత్రపై వైసీపీ నాయకుల రాళ్ల దాడిని రామకృష్ణ ఖండించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్ సమయంలో ఒరిజినల్ పత్రాలు ఇవ్వకుండా జిరాక్స్ పత్రాలు ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి నినాదంతో సాగుతున్న బస్సు యాత్ర ఈనెల 8న తిరుపతితో ముగుస్తుందని, ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు హాజరుకానున్నారని తెలిపారు. తిరుపతి సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, కార్యదర్శివర్గ సభ్యులు రామచంద్రయ్య, ఈశ్వరయ్య, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని, చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర, సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

9న కొలకలూరి ఇనాక్‌కు ఏయూ డాక్టరేట్



విశాలాంధ్ర-విశాఖ సిటీ: అసాధారణ సాహితీమూర్తి పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. 1959లో అదే యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్ పూర్తి చేశారు. ఇక్కడ నుంచే అధ్యాపకులుగా ప్రస్థానం ప్రారంభించిన ఇనాక్ తన 85వ ఏట అదే విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకో నున్నారు. నాలుగేళ్ల తర్వాత ఆంధ్రవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవం ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. స్నాతకోత్సవానికి చాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరవుతారని, ముఖ్య అతిథిగా జీఎంఆర్ సంస్థల అధినేత, ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్ జీఎం రావు హాజరవుతారని చెప్పారు. స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్లను పరిశ్రమలు, శాస్త్రరంగంలో అవంతి ఫీడ్స్ సంస్థ ఎండీ అల్లూరి ఇంద్రకుమార్ (డీఎస్సీ), సాహిత్యం-కళారంగాలలో ఎస్వీ యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి కొలకలూరి ఇనాక్(డిలిట్)లకు అందిస్తామన్నారు. డాక్టరేట్లను 690 మందికి, మెడల్స్‌ను 600 మందికి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

మూడు దశాబ్దాలైనా ప్రాజెక్టులు పూర్తికాలేదు

జగన్‌ను, మోదీని సాగనంపండి

మదనపల్లి సభలో రామకృష్ణ

విశాలాంధ్ర-మదనపల్లి/మదనపల్లి రూరల్: కేంద్రంతో పాటు రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. రాష్ట్రంలో జగన్‌ను గద్దె దింపాలని, కేంద్రంలో మోదీని సాగనంపాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ చేపట్టిన బస్సుయాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతూ బుధవారం మదనపల్లికి చేరుకుంది. సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రామకృష్ణ మాట్లాడుతూ 22 రోజులు... 24 జిల్లాలలో బహిరంగ సభలు నిర్వహించామని చెప్పారు. ప్రతి జిల్లాలో బస్సుయాత్రకు ప్రజాదరణ పుష్కలంగా లభించిందని అన్నారు. నాడు ఎన్టీ రామారావు హంద్రీనీవా, గాలేరు, తెలుగు గంగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టగా 1995-96లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారని రామకృష్ణ గుర్తుచేశారు. 30 ఏళ్లు గడుస్తున్నా ఒక్క నీటిపారుదల ప్రాజెక్టును పూర్తి చేయలేని అసమర్థ ముఖ్యమంత్రులు ఉండటం మన దౌర్భాగ్యమన్నారు. అన్నమయ్య జిల్లా పింఛ ప్రాజెక్టు వర్షానికి కొట్టుకుపోగా 40 మంది చనిపోయారని,

మరమ్మత్తులకు రూ.4కోట్లు మంజూరు చేసి ప్రాజెక్టు పూర్తి చేసిఉంటే ఇంతటి ఘోరం జరిగేది కాదన్నారు. కోట్ల రూపాయల అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారు తప్ప ప్రాజెక్టులను కాపాడలేక పోతున్నారని, ఇలాంటి ఎంపీ, ఎమ్మెల్యేలు మనకు ఎందుకని ప్రశ్నించారు. ఈ అసమర్థ నేతలను రాబోయే రోజుల్లో ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంగా ప్రకటించేందుకు మదనపల్లికి అర్హతలు ఉండగా రాజకీయ కుట్రతో ఈ ప్రాంతవాసులకు అన్యాయం చేశారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కడప నుంచి మదనపల్లి మీదగా బెంగళూరుకు రైల్వేలైన్ మంజూరు చేసి ప్రజల ఆశలను పెంచారని... ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ పులివెందుల నుంచి బెంగళూరు రైల్వే లైన్లు వేయించుకోవడం ద్వారా రాజశేఖరరెడ్డి ఆలోచనలను తుంగలో తొక్కారని విమర్శించారు. కొన్ని కంపెనీ పేర్లతో 30వేల కోట్ల దోపిడీ జరుగగా, దీనిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పే ధైర్యం అధికార పార్టీకి లేదని రామకృష్ణ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ముస్లింలు, క్రైస్తవులను చిత్రహింసలకు గురిచేస్తోందని, ప్రాణం తీసేందుకూ వెనకాడటం లేదన్నారు కేంద్ర ప్రభుత్వంలో ఒక్క ముస్లిం మంత్రి కూడా లేరని, దేశం గురించి ఆలోచించే సమయం యువతకు ఆసన్నమైందని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో 428 అసెంబ్లీ స్థానాలున్నా ఒక్క ముస్లిం నేతకూ టికెట్ ఇవ్వలేదన్నారు. రాబోయే రోజులలో రాజ్యాంగానికి మరింత ప్రమాదం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయన్నారు.

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య, చేతిదారులసంఘం రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి, ఏవైఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, పెంచలయ్య, అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి మహేశ్, కార్యవర్గసభ్యులు సాంబ కృష్ణప్ప, మనోహర్ రెడ్డి, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు

సీపీఐ ఆటో ప్రచారజాతా ప్రారంభం

రేపు బహిరంగ సభ జయప్రదానికి హరినాథ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి: సీపీఐ బస్సు యాత్ర ముగింపును పురస్కరించుకొని ఈనెల8న తిరుపతిలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను జయంప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.హరినాథ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన బుధవారం తిరుపతిలోని, బైరాగి పట్టెడ సర్కిల్లో ఆటో ప్రచార జాతాను ప్రారంభించారు. హరినాథ రెడ్డి మాట్లాడుతూ బస్సు యాత్ర తిరుపతి నగరంలో ముగుస్తుందని తెలిపారు. ఈ సంద ర్భంగా బాలాజీ కాలనీ ఎస్వీ హైస్కూల్ మైదానం నుంచి నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ మైదానం వరకు భారీప్రదర్శన జరుగుతుందని తెలిపారు. అనంతరం జరిగే బహిరంగ సభకు సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ, రాష్ట్ర కార్యదర్శులు కె.నారాయణ, కె.రామకృష్ణ హాజరవుతారని చెప్పారు. సభకు నగర ప్రజలు సహకరించాలని, జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, నదియా, కత్తి రవి, బండి చలపతి, ఉదయ్ కుమార్, తిరుపతి నాయకులు రవి, శివ, రాజా, మంజుల, శ్రీరాములు, నవీన్, ప్రవీణ్, వినయ్, బాల, పూర్ణ, సురేశ్, వెంకటేశ్, విజయ, ప్రమీల, అలివేలు, అఖిల పాల్గొన్నారు.

లాల్-నీల్ ఐక్యత అవశ్యం

మార్క్స్-అంబేడ్కర్ మన మార్గదర్శకులు గ్రంథావిష్కరణలో వర్మ

విశాలాంధ్ర-తణుకు: భావాలు తమకు తాముగా విస్తరించవని, వాటి విస్తరణకు ప్రచారకులు కావాలని, అందుకు వేదిక ఉండాలని, అట్లా రూపుదిద్దుకున్నదే లాల్-నీల్ మైత్రి వేదిక అని దారిదీపం పత్రికా సంపాదకులు డీవీవీఎస్ వర్మ అన్నారు. ఈ వేదిక క్రమక్రమంగా విస్తరించి శక్తిగా నిలబడుతోందని ఆశాభావం వెలిబుచ్చారు. దోపిడీ లేని వర్గ రహిత, కుల రహిత సమాజం నిర్మించుకోవడానికి అవసరమైన సిద్ధాంత జ్ఞానాన్ని పెంపొందించుకోడానికి 'మార్క్స్-అంబేడ్కర్ మన మార్గదర్శకులు' గ్రంథం ఉపకరిస్తుందని సూచించారు. సామాజిక న్యాయపోరాట సమితి, తణుకు స్టడీ సర్కిల్, ప్రజాసంఘాల అధ్వర్యంలో లాల్-నీల్ మైత్రి వేదిక (తెలంగాణ-ఆంధ్రప్రదేశ్) ప్రచురించిన 'మార్క్స్-అంబేడ్కర్ మన మార్గదర్శకులు' అనే వ్యాస సంకలన గ్రంథాన్ని తణుకులోని సురాజ్య భవనంలో మార్క్స్-అంబేడ్కర్‌వాదులు బుధవారం ఆవిష్కరించారు. ఆవిష్కరణ సభకు లాల్-నీల్ మైత్రి వేదిక తణుకు కన్వీనర్ నూకపేయి వెంకటేశ్వరావు అధ్యక్షత వహించారు. వ్యాస సంకలన గ్రంథాన్ని సామాజిక వేత్త నీలం మాల్యాద్రి, సామాజిక ఉద్యమ కార్యకర్త సంకు మనోరమ ఆవిష్కరించగా తొలి ప్రతులను తణుకు స్టడీ సర్కిల్‌కు చెందిన డా.రమేష్ చంద్రబాబు, ప్రముఖ నేత్ర వైద్యులు డా.హుస్సేన్ అహ్మద్, సామాజిక న్యాయపోరాట సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి అంబేడ్కర్ స్వీకరించారు.

వర్మ మాట్లాడుతూ లాల్-నీల్ మైత్రికి ప్రతీకలుగా మార్క్స్-అంబేడ్కర్‌ను ఈ వేదిక ఎంచుకుని ఈ గ్రంథాన్ని తీసుకు వచ్చిందని అన్నారు. ఆ మహామూర్తుల మధ్య ఎన్నో సారూప్యతలు ఉన్నప్పటికీ కొన్ని విభేదాలు సహజంగానే ఉంటాయని, వాటిని మిత్ర వైరుధ్యాలుగా పరిగణించి మార్క్స్, అంబేడ్కర్ వాదుల మధ్య ఐక్యత , సమన్వయం సాధించడానికి ప్రముఖులు రాసిన ఈ వ్యాస సంకలనాన్ని విడుదల చేశారని, వీటిని అధ్యయనం చేసి లాల్-నీల్ మైత్రి నినాదాన్ని ప్రజలకు చేరువ చేసి... మనువాదాన్ని మట్టి కరిపించాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయపోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పేరూరి మురళీకుమార్ గ్రంథాన్ని సమీక్ష చేశారు. భారత దేశాన్ని మనువాదుల బారి నుండి కాపాడి సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలు వర్ధిల్లడానికి దేశంలో ఏఏ సామాజిక ఉద్యమ, రాజకీయ శక్తులు కలసి నడవాలో ఈ గ్రంథంలో వ్యాసకర్తలు చర్చించారని మురళీ కుమార్ అన్నారు. కమ్యూనిస్టు, విప్లవ, దళిత, బహుజన శక్తుల మధ్య ఐక్యతను సాధించుకొని సమసమాజాన్ని స్థాపించడానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయపోరాట సమితి జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ రవీంద్ర, సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, చేనేత కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ వావిలాల సరళాదేవి, ఏపీ పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు కౌరు వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా లాయర్ల యూనియన్ నాయకులు కామన మునుస్వామి, బీఎస్పీ జిల్లా నాయకులు వెన్నపు సుధాకర్, దళిత నేతలు మద్రే అబ్రహాం, తిర్రే రవిదేవా, అరిగెల రాజేష్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు టి.స్వామి, న్యాయవాదులు భానుప్రకాశ్, ఇతర సామాజిక ఉద్యమకారులు తమతమ స్పందనలు తెలియచేశారు.

విక్రమ్ ల్యాండర్ ఫొటో తీసిన నాసా ఉపగ్రహం

న్యూఢిల్లీ: అమెరికాకు చెందిన అంతరిక్ష సంస్థ (నాసా)కు చెందిన వ్యోమనౌక 'ది లూనార్ రికగ్నైసెన్స్ ఆర్బిటర్' (ఎల్ఆర్ఓ)... చంద్రుడి దక్షిణధ్రువంపై ఉన్న చంద్రయాన్-3కు చెందిన విక్రమ్ ల్యాండర్‌ను గుర్తించి ఫొటో తీసింది. ఈ చిత్రాన్ని ఆగస్టు 27న ఎల్ఆర్ఓ తీసినట్లు నాసా తెలిపింది. దీనిని ఎక్స్ మాధ్యమంగా పంచుకుంది. భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఇస్రో) ప్రతిష్ఠాత్మకంగా చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైంది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్ విక్రమ్, రోవర్ ప్రజ్ఞాన్ 14 రోజుల పాటు పరిశోధనలు జరిపి ప్రస్తుతం స్లీప్‌మోడ్‌లోకి వెళ్లాయి. సూర్యోదయమైతేగానీ అవి మళ్లీ పనిచేస్తాయా లేదా అన్నది తెలుస్తుంది. ఈ తరుణంలో నాసా ఆకస్తికర ట్వీట్ చేసింది. ఆగస్టు 23న ఇస్రో, చంద్రయాన్-3 చంద్రుడి దక్షిణ ధ్రువానికి 600 కిలోమీటర్ల దూరంలో దిగింది' అని పేర్కొంది. నాసా ఎల్ఆర్ఓ కెమెరా అబ్లిక్ వ్యూలో (42 డిగ్రీల స్లీవ్ యాంగిల్)తో ల్యాండర్ ఫొటో తీసింది. విక్రమ్ చుట్టూ ప్రకాశవంతంగా కనిపిస్తోందని, ఇది రాకెట్ నుంచి వెలువడే ప్రజ్వల నుంచి వస్తున్నట్లు పేర్కొంది. కాగా, మేరీల్యాండ్‌లోని గ్రీన్‌బెల్ట్ నుంచి ఎల్ఆర్ఓను నాసాకు చెందిన గొడ్డార్డ్ స్పేస్ ఫ్లైట్ సెంటర్ నిర్వహిస్తుంది.

బ్యాటరీ విద్యుత్ నిల్వ వ్యవస్థకు రూ.3,760 కోట్లు

కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

న్యూఢిల్లీ: దేశంలో 4 వేల మెగావాట్ల బ్యాటరీ శక్తి నిల్వ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు మొత్తం మూలధన వ్యయంలో 40 శాతం వరకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) కోసం రూ.3,760 కోట్లను ప్రభుత్వం బుధవారం ఆమోదించిందని, ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి తెలిపారు. క్యాబినెట్ నిర్ణయాలను ఆయన మీడియాకు వివరిస్తూ, వీజీఎఫ్ 2030-31 వరకు ఐదు విడతలుగా విడుదలవుతుందని, దేశ వ్యాప్తంగా 4 వేల మెగావాట్ల నిల్వను సృష్టించడంలో సహాయపడుతుందని, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ వల్ల రూ.9,500 కోట్ల పెట్టుబడులు వస్తాయని ఠాకూర్ చెప్పారు. పునరుత్పాదక ఉత్పత్తుల పురోగతి గురించి ఆయన మాట్లాడుతూ 2014లో సౌరశక్తి 2.6 గిగావాట్ల నుంచి ప్రస్తుతం 71 గిగావాట్లకు పెరిగిందని, పవన శక్తి 21 గిగావాట్ల (2014లో) నుంచి 40 గిగావాట్లకు పెరిగిందని తెలిపారు. భారతదేశం తన 25 శాతం ఇంధన డిమాండ్‌ను పునరుత్పాదక ఇంధనం నుంచి సహా పెద్ద హైడ్రో ప్లాంట్ల నుంచి తీరుస్తోందని చెప్పారు. 24 గంటలూ పునరుత్పాదక ఇంధన సరఫరా సాధ్యమయ్యేలా భారతదేశం బీఈఎస్ఎస్ (బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్)ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. బీఈఎస్ఎస్ రద్దీ వేళల్లో నిల్వ చేయ బడిన పునరుత్పాదక శక్తిని ఉపయోగించుకునేలా చేస్తుందని అన్నారు. 2030 నాటికి పునరుత్పాదక ఇంధనం, నాన్-ఫాసిల్ ఎనర్జీ వనరుల ద్వారా 50 శాతం ఇంధన అవసరాలను తీర్చాలనే భారతదేశ ఆశయంతో ఈ పథకం సమకాలీకరించబడిందని, కర్బన ఉద్గారాలను తగ్గించడంలో సహాయ పడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. వీజీఎఫ్ రూపంలో మూలధన వ్యయంలో 40 శాతం వరకు ఆర్థిక మద్దతుతో ఆమోదించబడిన పథకం 2030-31 నాటికి బీఈఎస్ఎస్ ప్రాజెక్టుల ద్వారా 4 వేల మెగావాట్ల అభివృద్ధిని అంచనా వేస్తున్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ చర్య బ్యాటరీ నిల్వ వ్యవస్థల వ్యయాన్ని తగ్గించి వాటి సాధ్యతను పెంచుతుందని భావిస్తున్నారు. సౌర, పవన శక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరుల సామర్థ్యాన్ని ఉపయోగించుకునేందుకు రూపొందిం చబడిన ఈ పథకం పౌరులకు స్వచ్ఛమైన, విశ్వసనీయమైన, సరసమైన విద్యుత్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుందని ప్రకటన వివరించింది.

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No. 1138/57, Postal: Regd. No.VJA: VJ/042/2021-23, Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.